**విషయ సూచిక** (Table of Contents)


57. ధన ప్రియుడు

58. సత్యమును కలిగియుండుము

59. కోపపడుటకు నిదానించుము

60. గృహ నిర్వహకుడు

61. జగడగొండి

62. వివాహ జీవితములో నమ్మకము

63. పరిచారికుడిగా జీవించు

64. ద్విమనస్సు

65. నీతిగల సంపాదన

66. ధారాళము

67. ఆశానిగ్రహము

68. వినయము

69. పట్టుదల

70. విశ్వాసము

# 57. ధన ప్రియుడు
# నయమాను కుష్ఠరోగము
# 11 రాజులు 5 : 1 - 27

**11 రాజులు 5**

1. సిరియా రాజు సైన్యాధిపతియైన నయమాను అనునొకడుండెను. అతని చేత యెహోవాయే సిరియా దేశమునకు జయము కలుగజేసి యుండెను గనుక అతడు తన యజమానుని దృష్టికి ఘనుడై దయపొందినవాడాయెను. అతడు మహా పరాక్రమశాలియై యుండెను. గాని అతడు కుష్ఠరోగి.
2. సిరియనులు గుంపు గుంపులుగా బయలుదేరి ఇశ్రాయేలు దేశముమీదికి పోయియుండిరి. వారచ్చటనుండి యొక చిన్నదాని చెరగొని తేగా, అది నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను.
3. అది-షోమ్రోనులోనున్న ప్రవక్త దగ్గర నా యేలినవాడుండవలెనని నేనెంతో కోరుచున్నాను, అతడు నా యేలినవానికి కలిగిన కుష్ఠరోగమును బాగుచేయునని తన యజమానురాలితో అనెను.
4. నయమాను రాజునొద్దకు పోయి ఇశ్రాయేలు దేశపు చిన్నది చెప్పిన మాటలను అతనికి తెలియజేయగా!
5. సిరియా రాజు - నేను ఇశ్రాయేలు రాజునకు దూతచేత పత్రిక పంపించెదనని ఆజ్ఞ ఇచ్చెను గనుక అతడు ఇరువదిమణుగుల వెండియు లక్ష యిరువుది వేల రూపాయిల బంగారును పది జతల బట్టలను తీసికొని పోయి ఇశ్రాయేలు రాజునకు పత్రికను అప్పగించెను.
6. ఆ పత్రికలో ఉన్న సంగతి యేదనగా - నా సేవకుడైన నయమానునకు కలిగిన కుష్ఠరోగమును నీవు బాగుచేయవలెనని యీ పత్రికను అతని చేత నీకు పంపించియున్నాను.
7. ఇశ్రాయేలు రాజు ఈ పత్రికను చదివి వస్త్రములు చింపుకొని - చంపుటకును బ్రతికించుటకును నేను దేవుడనా? ఒకనికి కలిగిన కుష్ఠరోగమును మాన్పుమని నా యొద్దకు ఇతడు పంపుటయేమి? నాతో కలహమునకు కారణము అతడు ఎట్లు వెదుకుచున్నాడో మీరు ఆలోచించుడనెను.
8. ఇశ్రాయేలు రాజు తన వస్త్రమును చింపుకొనిన సంగతి దైవజనుడైన ఎలీషాకు వినబడినప్పుడు అతడు - నీ వస్త్రములు నీవెందుకు చింపుకొంటివి? ఇశ్రాయేలులో ప్రవక్త యొకడున్నాడని అతనికి తెలియబడునట్లు అతని నా యొద్దకు రానిమ్ము అని రాజునకు వర్తమానము చేసెను.
9. నయమాను గుఱ్ఱములతోను రథముతోను వచ్చి ఎలీషా ఇంటి ద్వారము ముందర నిలిచియుండగా!
10. ఎలీషా - నీవు యొర్దాను నదికి పోయి యేడు మారులు స్నానము చేయుము, నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని అతనితో చెప్పుటకు ఒక దూతను పంపెను.
11. అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగి పోయి ఇట్లనెను - అతడు నా యొద్దకువచ్చి నిలచి, తన దేవుడైన యెహోవా నామమును బట్టి తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్ఠరోగమును మాన్పునని నేననుకొంటిని.

12. దమస్కు నదులైన అబానాయును, ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటె శ్రేష్ఠమైనవి కావా? వాటిలో స్నానము చేసి శుద్ధి నొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్లిపోయెను.

13. అయితే అతని దాసులలో ఒకడు వచ్చి - నాయనా, ఆ ప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయకుందువా? అయితే స్నానము చేసి శుద్ధుడవుకమ్మను మారు దానికంటె మేలుకాదా అని చెప్పినప్పడు!

14. అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడుమారులు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను.

15. అప్పడతడు తన పరివారముతో కూడ దైవజనుని దగ్గరకు తిరిగివచ్చి అతని ముందర నిలచి - చిత్తగించుము; ఇశ్రాయేలులో నున్న దేవుడు తప్ప లోకమంతటియందును మరియొక దేవుడు లేడని నేను ఎరుగుదును; ఇప్పడు నీవు నీ దాసుడనైన నా యొద్ద బహుమానము తీసికొనవలసినదని అతనితో చెప్పగా

16. ఎలీషా - ఎవని సన్నిధిని నిలుపబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నేనేమియు తీసికొనను అని చెప్పెను. నయమాను అతనిని ఎంతో బతిమాలినను అతడు ఒప్పక పోయెను.

17. అప్పడు యెహోవాకు తప్ప దహనబలినైనను మరి యే బలినైనను ఇతరమైన దేవతలకు నేనికను అర్పింపను; రెండు కంచరగాడిదలు మోయుపాటి మన్ను నీ దాసుడనైన నాకు ఇప్పించకూడదా?

18. నా యజమానుడు మ్రొక్కుటకు రిమ్మోను గుడిలో చొచ్చి నా చేతిమీద ఆనుకొనున్నడు, నేను రిమ్మోను గుడిలో నమస్కారముచేసిన సంగతిని గూర్చి యెహోవా నీ దాసుడనైన నన్ను క్షమించునుగాకని నయమాను చెప్పగా

19 ఎలీషా - నెమ్మది - గలిగి పొమ్మని అతనికి సెలవిచ్చెను. అతడు ఎలీషాయొద్ద నుండి కొంత దూరము సాగిపోయెను.

20. అంతట దైవజనుడైన ఎలీషాకు సేవకుడగు గేహజీ - సిరియనుడైన ఈ నయమాను తీసికొని వచ్చిన వాటిని అంగీకరించుటను నా యజమానునికి మనస్సు లేకపోయెను. గాని, యెహోవా జీవములతోడు నేను పరుగెత్తికొని పోయి అతని కలిసికొని అతని యొద్ద ఏదైనను తీసికొందుననుకొని

21. నయమాను కలిసికొనుటకై పోవుచుండగా, నయమాను తన వెనుకనుండి పరుగున వచ్చుచున్న వానిని చూచి తన రథముమీద నుండి దిగి వానిని ఎదుర్కొని - క్షేమమా అని అడిగెను. అతడు క్షేమమే అని చెప్పి

22. నా యజమానుడు నా చేత వర్తమానము పంపి - ప్రవక్తల శిష్యులలో ఇద్దరు యౌవనులు ఎఫ్రాయిము మన్యము నుండి నా యొద్దకు ఇప్పడే వచ్చిరి గనుక నీవు వారికొరకు రెండు మణుగుల వెండియు రెండు దుస్తుల బట్టలును దయచేయుమని సెలవిచ్చుచున్నాడనెను.

23. అందుకు నయమాను - నీకు అనుకూలమైతే రెట్టింపు వెండి తీసికొనమని బతిమాలి, రెండు సంచులతో నాలుగు మణుగుల వెండి కట్టి రెండు దుస్తుల బట్టలనిచ్చి, తన పనివారిలో ఇద్దరి మీద వాటిని వేయగా వారు గేహజీ ముందర వాటిని మోసికొని పోయిరి.

24. మెట్ల దగ్గరకు వారు రాగానే వారి యొద్దనుండి గేహజీ వాటిని తీసికొని ఇంటిలో దాచి వారికి సెలవియ్యగా వారు వెళ్లిపోయిరి.

25. అతడు లోపలికి పోయి తన యజమానుని ముందరనిలువగా ఎలీషా వానిని చూచి గేహజీ, నీవెచ్చటనుండి వచ్చితివని అడిగినందుకు వాడు నీ దాసుడనైన ఎచ్చటికిని పోలేదనెను.

26. అంతట ఎలీషా వానితో - ఆ మనుష్యుడు తన రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పడు నా మనసు నీతోకూడ రాలేదా ? ద్రవ్యమును వస్త్రములను ఒలీవచెట్ల తోటలను గొర్రెలను ఎడ్లను దాసదాసీలను సంపాదించుకొనుటకు ఇది సమయమా?

27. కాబట్టి నయమానునకు కలిగిన కుష్ఠు నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియుండును అని చెప్పగా వాడు మంచువలె తెల్లనైన కుష్ఠము కలిగి ఎలీషా ఎదుట నుండి బయటికి వెళ్లెను.

## 57.ధన ప్రియుడు
## 2 రాజులు 5 : 1 -27

**పరిచయం**: (INTRODUCTION) :- ధనము అనేది దెయ్యమా లేక పాపమో కాదు గాని ఇది మూల వస్తువులలో ఒక భాగమై ఉన్నది. దీనిని మనము పరీక్షించుటకు దేవుడు లోకములో ధనమును ఇచ్చెను. ఏది ఏమైప్పటికి ధన ప్రేమ మరియు దానిపై దృష్టి మనలను ఏలుచున్నది. దీని ద్వారా వక్రమార్గము పట్టుట మరియు చెడు కార్యలకు దగ్గరగుటయే కాకుండ ఒక విశాలమైన మార్గములో మనలను క్రిందకు నడిపించుచున్నది. అదియో కాకుండా ఇది ఒక దేవుని వలే ఉన్నది. ఈ కథలో నయమానుకు దేవుడు తన కృపద్వారా స్వస్థతను ఇచ్చుట చూస్తున్నాము. ఎలీషా తన సేవకునికి తనకు మధ్య వ్యత్యాసమును చూపుటకు దేవుడు చేసిన దానికి ప్రతిగా ధనమును తీసుకొనుటకు అంగీకరించలేదు. విశ్వాసముతో దేవుని చేత నయమాను స్వస్థతనొందెను. స్వప్రయోజనముతో గెహజి శపింపబడెను. మనము పాపము యొక్క రోగము మరియు రుణమును కలిగియున్నాను. దాని కొరకు మనము వెల చెల్లించలేము కాని ఆ రుణము కొరకు యేసు ప్రభువు తన రక్తమును చెల్లించెను. మన పాపములకు బదులుగా యేసు ప్రభువు తన జీవితమును ఇష్టముతో సమర్పించెను.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

ఉన్నత స్థితికి చేరుటకు స్వప్రయోజనమును, లోభమును, నాశనము చేయు త్రోవను గ్రహించుట. సర్వశక్తుడైన దేవుని కంటే అశాశ్విత భూసంబంధమైన వాటిని మనము నమ్ముచున్నాము. ఎప్పడైన దేవుని స్థానములో దేవునికి బదులుగా దేనినైన ఉంచినామేమో అని గ్రహించి తెలుసుకోవాలి. దేవుడు మనకు అప్పగించిన జీవితకాలము పరిమితమైయున్నది. అని గ్రహించుట.

**క్రియలు:-**

దేవుడు మన అవసరతలు ఎరిగియున్నాడు కావున ఆయన తగిన సమయములో వాటితో తృప్తిపరచును అని నమ్ముట.

దేవుడు మనకు ఇచ్చిన వాటితో సంతుష్టిగా యుండుట.

**చర్యలు:-**

దేవుడు మనకు ఉచితముగా ఇచ్చిన వాటితో సంతృప్తియై ఉండుట.

మనము దేవుని విషయాలపై ఆశ కలిగియుండుట, మనము ఇహలోక ఆశలపై నుండి మన దృష్టిని మళ్ళించుట.

**కంఠత వాఖ్యములు:-**

**లూకా సువార్త 16 : 13 :-** ఏ సేవకుడును ఇద్దరు యజమానులను సేవింపలేడు వాడు ఒకని ద్వేషించి ఒకని ప్రేమించును, లేక ఒకని అనుసరించి ఒకని తృణీకరించును; మీరు దేవునిని సిరిని సేవింపలేరు అని చెప్పెను.

**మొదటి తిమోతి :- 6 : 10 :-** ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి నానా బాధలతో తమ్మును తామే పొడుచుకునిరి.

**హెబ్రియులకు:-13 :1:-** ధనాపేక్ష లేనివారై మీకు కలిగిన వాటిలో తృప్తిపొంది యుండుడి.

**మరికొన్ని వాఖ్యభాగములు:-** ప్రసంగి 5 : 10; మత్తయి 6 : 19 - 21; 24 : 34; లూకా 16 : 13; అపో 5 : 1 - 11; పిలిప్పీ 4 : 10 - 19; హెబ్రి 13 : 5; మొదటి తిమోతి 3 : 1 - 7, 6 : 3 - 10,

**కథలోని ప్రశ్నలు :-**

1. నయమాను గురించి మనము ఏమి గ్రహించు చున్నాము ? ( 2 రాజులు 5 : 1 ) నయమాను ఒక సైన్యాధిపతియై ఉన్నాడు. ఘనుడై యున్నాడు. ఒక శూరుడైన సైన్యాధిపతి వలె సేవ చేయుచున్నాడు. అతడు ఒక కుష్టురోగి అయినప్పటికి దేవుడు అతనిని ఉపయోగించుకొనుచున్నాడు.
2. పరిచర్య చేయు చిన్నది ఏమి కలిగియున్నది మరియు ఉచితముగా ఏమి ఇచ్చినది ? ( రెండవ రాజులు 5 : 3 పరిచర్య చేయు చిన్నది దేవుని యెడల విశ్వాసం కలిగి యుండి, ఆ విశ్వాసమును షోమ్రోనులో ఉన్న ప్రవక్త గురించి చెప్పటలో చూపించినది. చెరలో వున్న చిన్నది చెడు ఆత్మను లేదా చెడు మనస్సును కలిగియుండవచ్చు, మరియు నయమానునకు చెడు జరగాలని కోరుకొనవచ్చు గాని అలా చెయ్యలేదు.)
3. నయమాను స్వస్థత పొందుటకు ఏమి చెయ్యాలి అని అనుకొనెను?
(స్వస్థత పొందుటకు అధికారంలో ఉన్న వ్యక్తి యొద్దకు వెళ్లి ఆజ్ఞాపత్రికను ఆశించెను. మరియు అధిక ధనమును ఇవ్వాలి అని అనుకొనెను.)
4. నయమాను యొక్క సిఫారసు పత్రము ఎవరిని కలవరపెట్టెను ?
( ఇద్దరు రాజులు 5 : 7, 9, 16. కుష్టురోగి స్వస్థత పొందలేడు అని ఇశ్రాయులు రాజు ఎరిగి యున్నాడు, ఆ ఉత్తరము యొక్క సిఫారసు రాజును తికమకపెట్టెను.)
5. ఎలీషా ఈ కుష్టురోగము యొక్క ఉద్దేశ్యమును ఏమని గ్రహించెను?
(ఇద్దరు రాజులు 5 : 8 దేవుని మహిమ కొరకు బయలు పడెను అని గ్రహించెను. నయమాను ఇశ్రాయేలులో దేవుడు ఉన్నాడు అని గ్రహించుటకు వచ్చెను అని తెలుసుకున్నాడు.)
6. నయమానునకు ఎలీషాకు మధ్య వ్యత్యాసం ఏమిటి మరియు నయమానునకు ఎలీషా జవాబు ఏమిటి? ( ఇద్దరు రాజులు 5 : 9 - 10 నయమాను గౌరవమును ఆసించుచూ గొప్పగా వచ్చెను. ఎలీషా వ్యక్తిగతముగా స్వాగతించలేదు గాని ఒక దూత ద్వారా ఆజ్ఞతో కూడిన ఉపదేశము పంపెను. దేవుడు స్థితిని, బిరుదును, గొప్పతనమును చూడడు.)
7. ఎలీషా ప్రత్యుత్తరమునకు నయమాను ఎందుకు కోపపడెను?
( 2 రాజులు 5 : 10 - 12 అతను ఆశించిన దానికి వ్యతిరేకముగాయున్నది. ఇంకా నీచమైనదిగాయున్నది, చూచుటకు తన స్థాయికి వ్యతిరేకముగా వున్నది. మరియు ఎలీషా బయటకు రాలేదు, ఏమీ చెయ్యను లేదు. అందుకు కోపబడెను.)
8. నయమాను విధేయత ద్వారా ఏమి గ్రహించవచ్చు?( 2 రాజులు 5 : 13,14 అతని హృదయంలో దేవుడు పనిచేయుచున్నాడు తనంతట తానే విదేయత కలిగి వుండెను. అతడు దేవుడు విశ్వసించిన దానిని బట్టి అతని విదేయత బయటపడెను.)
9. నయమాను స్వస్థత పొందిన తరువాత అతని ప్రత్యుత్తరము ఏమిటి? ( 2 రాజులు 5 : 15 దేవుడు అద్భుతం చేసెను అని గ్రహించెను. ఎలీషాకు దన్యవాదములు తెలుపుటకు నమ్రతతో వెళ్లెను. బహుమానము అంగీకరించుము అని బ్రతిమాలెను. మరియు యెహోవా దేవునికి తప్ప మరియొక దేవునికి బలులు అర్పించును మ్రొక్కును అని చెప్పెను.)
10. ఎందుకు ఎలీషా బహుమానం అంగీకరించలేదు? ( 2 రాజులు 5 : 16 ఎలీషా దేవుని సేవకడై యున్నాడు మరియు స్వస్థత జీవముగల దేవునిదైయున్నది, అందుకే అంగీకరించలేదు.)

11. ఎలీషా నయమానునకు ఏమి ఇచ్చి పంపెను? ( 2 రాజులు 5 : 17 - 19. ఎలీషా రెండు కంచర గాడిదలను సమాధానమును, ఆశీర్వాదమును ఇచ్చి పంపెను.)

12. తన యజమానుడు నయమాను యొక్క బహుమానమును అంగీకరించకపోవుట చూచి గెహజి మనసున ఏమని ఆలోచన చేసెను?
( ఇద్దరు రాజులు 5 : 20 నయమాను బహుమానము అంగీకరించుటకు ఎలీషాకు మనస్సు లేకపోయెను అని గెహెజి మనస్సున అనుకొనెను ఆ ఆలోచనల వలన ఎలీషాయందలి గల అగౌరవము బయలుపడెను అతని స్వప్రయోజనం వలన లోభము అబద్ధములు కుష్టిరోగము తెచ్చుకొనెను.)

13. ఎలీషా ఏదో ఒకటి పొందుటకు మ్రొక్కలేదు, గెహజి ఏదైనా ఒకటి పొందుటకు మ్రొక్కును దీనిని ఎట్లు పోల్చవచ్చును? ( ఇద్దరు రాజులు 5 : 16, 19 యెహోవ జీవము తోడు నేను నయమాను వెనుకకు పరుగెత్తుకొని పోయి ఏదైనను తీసుకొని వత్తును అని గెహజి మొక్కుకునెను, యెహోవ జీవముతోడు నేను ఏమి తీసుకొనను అని ఎలీషా మ్రొక్కును.)

14. గెహజీ ధనమును వెంబడించుటలో మనము ఏమి గ్రహించవచ్చు? ( ఇద్దరు రాజులు 5 : 21 - 25 మొదట తన గురించి ఆలోచించుచున్నాడు, అతడు ధనముకొరకు సత్యమును బలి ఇచ్చుటకు ఇష్టపడెను. ఈ విషయం దేవుని ఎదుట ఎలీషా ఎదుట దాయవచ్చును అని తలంచెను. ఇది నాకు ఆశీర్వాదము అని అనుకొనెను దేవుడు ఆశీర్వదించును అని మర్చిపోయెను.)

15. గెహజి యొక్క లోభము, అబద్ధమునకు ఫలితము ఏమిటి? ( ఇద్దరు రాజులు 5 : 26 - 27 నయమానునకు కలిగిన కుష్టురోగము గెహజీకును అతని వారసత్వమునకు తరతరములు ఉండును అని ఎలీషా చెప్పెను. ఈ ఫలితం వలన గెహజి ఎలీషా సముఖమునుండి వెళ్ళిపోయెను. అంటే దైవజనుని యెదుట నుండి వెళ్ళిపోయెను. యాకోబు 5 : 1 -6).

**<u>చర్చించు ప్రశ్నలు:-</u>**

1. ప్రస్తుత పరిస్థితులను బట్టి నయమానులాంటి కుష్టురోగులను మనము ఎలా ఇష్టపడతాము, ఇటువంటి వారిని ఎవరినైన మనము ఎరిగి యున్నామా? లేక కలిగియున్నామా? (ఇద్దరు రాజులు 5 : 1 )
2. తక్కువ స్థితిలో లేక బానిసత్వములో ఉన్నప్పడు మన విశ్వాసమును ఇతరులతో ఏ విదంగా పంచుకొనచ్చును?( ఇద్దరు రాజులు 5 : 3 పరిచర్య చేయు చిన్నదాని వలె ఏదైనను చేయుటకు సామర్థ్యము గలవాడని మరియు శక్తివంతమైనవాడని విశ్వాసంతో తెలియజేయవచ్చును. దేవుని మహిమార్ధమై ఒక దూతగా ఉండుటకు మన స్థితి గతులను చూడనవసరంలేదు.)
3. మన జీవితములో ఏమి చేయుటకు తోచని స్థితిలో, అనేక సమస్యలతో ఉన్న సమయంలో మనము ఎలా ప్రత్యుత్తరము ఇచ్చెదము ? ( ఇద్దరు రాజులు 5 : 3 ఒక క్రైస్తవుని వలె సర్వశక్తుడైన దేవుని వైపు నిదానించి చూచుచు నిరంతరము వేచియుండవలెను మరియు ఆయన ఒక్కడే మన సమస్యలనుండి రక్షించువాడని గ్రహించవలెను.)
4. దేవుని వైపు చూడకముందు నయమాను వలె మన పరిస్థితులను, అధికారుల వైపు, భందుల వైపు చూచుచున్నాము ఎందుకు?( ఇద్దరు రాజులు 5 : 6 దేవునికి బదులుగా మనకు మనమే వేరొకరి మీద ఆధారపడుతున్నాము ప్రార్ధన అనేది చివరిది అని అనుకుంటున్నాము. దేవుని కంటే మనుష్యలను నమ్ముచున్నాము, దేవుని గురించి కంటే మన గురించే ఆలోచించుకొనుచున్నాము.)
5. సమస్యలు వచ్చినప్పడు ఇశ్రాయేలు రాజువలె నిరుత్సాహపడుట, వస్త్రములు చింపుకొనుట అనే ఆలోచనలో ఉందువా? ( ఇద్దరు రాజులు 5 : 7 మనము ఇతరుల భాద్యతలు అంగీకరించకూడదు. మనకు సరిపడని వాటిని గురించి చింతించకూడదు).
6. దేవుని మహిమార్ధమై ఉద్దేశించబడిన పరిస్థితులన్నియు ఏమైయున్నవి?(ఇద్దరు రాజులు 5 : 8 మన జీవితములో పరిస్థితులన్నియు దేవునివైపు చూచుటకు మరియు ఆయన జవాబును పొందుటకు తగిన లేక సరియైన సమయములై యున్నవి.)
7. అవిశ్వాసులు సహాయం కొరకు వచ్చినప్పడు దేవుని బిడ్డలముగా ఎట్లు సమాధానం ఇవ్వాలి? ( ఇద్దరు రాజులు 5 : 9 - 10, మనము తప్పకుండా సహాయం చేయవలెను. వారికి మన సంపాదన లేక మన కంటే దేవుని వైపు గురి చూపవలెను, మనుషుని శక్తి కంటే దేవుని శక్తి గొప్పదని వారు రుచిచూచుచున్నట్లు చేయవలెను.)
8. నయమానును స్వస్థపరుచటలో దేవుని పనిని గూర్చి మనం ఏమి నేర్చుకొనవచ్చు ( ఇద్దరు రాజులు 5 : 10 - 14 దేవుడు సులభమైన మార్గములలో రక్షించును. మనము గొప్పపనులు చేయనవసరం లేదుగాని సులభముగా స్నానము చేసెను స్వస్థత పొందెను ఇదే విధముగా పశ్చాత్తాపము మరియు బాప్తిస్మము అనునవి మన కొరకు యదార్ధముగా ఉన్నవి.
9. నయమాను స్వస్థత పొందుట చూచినప్పడు దేవుని ఓర్పు మరియు ప్రేమను గురించి ఏమి నేర్చుకొనుచున్నాము?( 2 రాజులు 5 : 10 - 14) దేవుని యందు విశ్వాసములేని వారిని శత్రువులను అందరిని ప్రేమించుచున్నాడు. నయమాను కోపపడినపుడు దేవుని ఓర్పును గమనించుచున్నాము.
10. నీ జీవితములో ఎప్పడైన దేవుని ఓర్పును గమనించావా?
11. నయమాను సంపదను మరియు బహుమానములను ఎలీషా నీ రాకరించుటలో మనము ఏమి నేర్చుకొనుచున్నాము? (ఇద్దరు రాజులు 5 : 15 - 16 మనము ధనము కంటే దేవుని మహత్యమును శక్తిని ఎరిగిన వారమై దేవుని విషయాలపై దృష్టి ఉంచాలి.

12. ధన ప్రియునిగా అర్దం ఏమిటి ?
13. మనము భౌతికమైన సంపద యొక్క ప్రేరణతో ఉన్నప్పడు వాటి వాంఛను తెలుపుటలో కొన్ని మార్గములు తెలుపుము?
14. మన జీవితములో స్వప్రయోజనము మరియు లోభము యొక్క ప్రేరణను మనకు మనమే ఎలా రక్షించుకొందుము?
15. తన యజమానుడైన ఎలీషా యొద్ద వున్న గెహజీ తీరు మరియు ప్రత్యుత్తరమును బట్టి మనము ఏమి నేర్చుకొందుము?( ఇద్దరు రాజులు 5 : 20 మనము అధికారుల యెడల గౌరవమును చూపవలెనని తిరుగుబాటు చేయకుండా తప్పనిసరిగా లోబడవలెను.
16. గెహజి జీవితములో వలే మన జీవితం పాపం ఎలా విస్తరించును? ( ఇద్దరు రాజులు 5 : 19 - 25 మనము అధికారుల యెదుట అమర్యాదగా ఉన్న సమయంలో స్వ ప్రయోజనం చూచుకున్నప్పడు, దేవుని విడిచిపెట్టినప్పడు, సత్యము దాచి ఉంచుటకు ప్రయత్నించినప్పడు. పాపము విస్తరించును).
17. మన జీవితములో పాపమునకు అధికారము ఇచ్చిన యెడల ఏమి జరుగును?
(ఇద్దరు రాజులు 5 : 26 - 27 పాపమునకు కలుగు ఫలితము నాశనము అని గమనించాలి గెహజి ఎలీషా యొద్ద నుండి వెళ్లిపోయి కుష్టరోగము తెచ్చుకునెను. మన పాపము వలన పరసంబంధమైనవి కోల్పోయి భూసంభందమైనవి కలిగియుందుము. పాపము మరణమై యున్ననాశనము పాపము దేవుని సన్నిధి నుండి మనలను దూరపరచును.)
18. ఆర్థికమైన విషయాలను గూర్చి మనము ఎందుకు చింతపడవలెను?
( మనము సంపాదించుటకు ఆర్థికమైన విషయాలు గురించి చింతపడకూడదు. ఎందుకంటే మన అవసరతలు దేవుడు ఎరిగియున్నాడు ఆయన వైపు చూచిన ఎడల మన అవసరతలు తీర్చుటకు సమర్థుడై యున్నాడు).
19. ఈ కథలో యేసును ఎలా గమనించ వచ్చును?
( యేసు మన పాపము యొక్క రోగమును శుద్ధీకరించువాడై యున్నాడు ఆయనే కుష్టరోగిని స్వస్థపరచెను అదే విధముగా సిలువ ద్వారా మనలను స్వస్థపరచును, యోర్దానులో స్నానము చేయుము అనునది పేతురు వర్తమానము వలే యున్నది." మీరు మారుమనసుపొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెను").
(అపోస్తుల కార్యాలు 2 : 38 ).

# 58.సత్యమును కలిగియుండుము

## అననీయ మరియు సప్పీరా

## అపోస్తలుల 4 : 32 - 5 : 10

**అపొస్తులుల 4**

32. విశ్వసించినవారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకోలేదు;వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను.
33. ఇదియుగాక అపోస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరి యందు అధికముగా ఉండెను.
34. భూములైనను ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపొస్తులుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి.
35. వారు ప్రతి వానికి వాని వాని అక్కరకొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువ లేక పోయెను.
36. క్రుపలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపొస్తులులు, హెచ్చరిక పుత్రుడు అని అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి.
37. ఇతడు భూమి గలవాడై ఉండి దానిని అమ్మి దాని వెల తెచ్చి అపొస్తులుల పాదముల యొద్ద పెట్టెను.

**అపొస్తులుల 5**

1. అననీయ అను ఒక మనుష్యుడు తన భార్యయైన సప్పీరాతో ఏకమై పొలమమ్మెను.
2. భార్య యెరకనే వాడు దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపొస్తులుల పాదముల యొద్ద పెట్టెను.
3. అప్పడు పేతురు అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను?
4. అది నీ యొద్ద నున్నప్పడు నీదే గదా? అమ్మిన పిమ్మట అది నీ వశమై ఉండలేదా? ఎందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు? నీవు మనుష్యులతో కాదు దేవుని తోనే అబద్ధమాడితిని వానితో చెప్పెను.
5. అననీయ ఈ మాటలు వినుచునే పడి ప్రాణము విడువగా వినిన వారి కందరికిని మిగులు భయము కలిగెను.
6. అప్పడు పడుచువారు లేచి వానిని బట్టలో చుట్టి మోసికొని పోయి పాతిపెట్టిరి.
7. ఇంచుమించు మూడు గంటల సేపటికి వాని భార్య జరిగినది యెరుగక లోపలికి వచ్చెను.
8. అప్పడు పేతురు - మీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా నాతో చెప్పమని ఆమెను అడిగెను. అందుకామె - అవును ఇంతకే అని చెప్పెను.
9. అందుకు పేతురు - ప్రభువు యొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టిన వారి పాదములు వాకిటనే ఉన్నవి; వారు నిన్నును మోసకొని పోవుదురని ఆమెతో చెప్పెను.
10. వెంటనే ఆమె అతని పాదముల యొద్ద పడి ప్రాణము విడిచెను. ఆ పడుచువారు లోపలికి వచ్చి, ఆమె చనిపోయినది చూచి, ఆమెను మోసుకొని పోయి, ఆమె పెనిమిటి యొద్ద పాతిపెట్టిరి.

## 58.సత్యమును కలిగియుండుము

## అపోస్తలుల 4 : 32 - 5-10

**పరిచయం**: (INTRODUCTION) :- ఒక దేవుని బిడ్డగా సత్యము కలిగి యుండుట మనకు ప్రాముఖ్యమై యున్నది. ఎందుకంటే ఆయన మాటల యొక్క అర్థము ఇదే గనుక. యేసు క్రీస్తు తన శిష్యులతో నేనె సత్యము (యోహాను14 : 6 ) "నీ వాక్యమే సత్యము" (యోహాను 17 : 17) "అబద్ధమాడువాడు సాతాను యొక్క పిల్లలు" (యోహాను 8 : 44) మరియు సాతాను " అబద్ధమునకు జనకుడు" అని చెప్పెను మన జీవిత విధానము అబద్ధముల చేత క్షీణింపబడెను. సాతాను మరియు మన శరీరము ఈ లోకము గుణములలో ఏకమై యున్నది. సత్యమును కలిగి యుండుట అనేది వాక్యమై యున్న యేసుని కలిగి యుండుటయే.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

దేవుని స్వభావము, గుణము మరియు ఆయన మాట సత్యమునై యున్నదని ఎరుగుట

మనము అబద్ధమాడినప్పడు, తప్ప దారిలో నడుచుట, చెడు ఆలోచనలు కలిగివుండుట, అనునవి పాపములై యున్నవి, ఎందుకనగా ఇవి దేవుని గుణమునకు విరుద్ధమై యున్నది అని గ్రహించాలి.

మన జీవితములో సత్యము లేనప్పడు ప్రతీవిషయములోను క్షీణించుదుము, మనకు దృఢమైన పునాది లేదని గ్రహించవలెను.

**క్రియలు:-**

సత్యము మనకు సంపూర్ణముగా అర్థం కానట్లైతే నిశ్చయముగా దేవునిమాట వినయముతో నమ్ముట.

మన జీవితములో అబద్ధములను మాట్లాడినప్పడు పశ్చాత్తాపపడుట.

**చర్యలు:-**

జాగ్రత్తగా మాటలను వినాలి.

చేయుటలో చెప్పటలో సత్యము కనుపరుచవలెను.

మన జీవితములో ఇతరుల యెదుట అబద్ధములు పలుకకూడదు.

**కంఠత వాఖ్యములు:-**

**యోహాను17 : 17 :-** సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము, నీ వాక్యకు సత్యము.

**ఎఫెసి 6 : 13 - 14 :-** ఏలయనగా మీ నడుమునకు సత్యమును దట్టి కట్టుకుని నీతియను మైమరుపు తొడుగుకొనుడి.

**మరికొన్ని వాఖ్యభాగములు:-** మత్తయి 6 : 24; లూకా 16 : 13; యోహాను 8 : 42 - 47; 14 : 6; 17 : 17; 18 : 37; మొదటి కొరింది 4 : 7; ఎఫెసి 6 : 10 - 18; యాకోబు 3 : 1 - 10.

**కథలోని ప్రశ్నలు :-**

1. ఆదిమ సంఘము విశ్వసములోను, సమావాసములోను ప్రజలకు తన అనుభవములను ఎలా తెలియజేసినది? (అపోస్తులుల 4 : 32 వారు ఏకమనస్సు కలిగి ఏక హృదయము కలిగి యున్నారు. తమకు కలిగినది తనదని ఎవరూవాదించలేదు. కాని కలిగివున్నదానిని ఒకరినొకరు పాలుపంచుకున్నారు.)
2. విశ్వాసుల యొక్క సహవాసమునకు సత్యము ఏర్పరచు వ్యత్యాసము ఏమిటి? (అపోస్తులుల 4 : 32 ఇది సమూహము యొక్క ఐక్యతను వృద్ధి చేయును, వారి అవసరతలు తెలుసుకొనును, ఒకరినొకరు ప్రోత్సహించుకొందురు మరియు వారి మధ్య గొప్ప శక్తి పని చేయుచున్నది.)
3. ఆదిమ సంఘవిశ్వాసులు పంచుకొను విషయంలో ఎలాంటి దృక్పదం కలిగివున్నారు?(అపోస్తులుల 4 : 32 - 35 కలిగియున్నది వారు ప్రతి ఒక్కరు పంచుకున్నారు. మరియు సమర్పణ చేయుట అనునది ఒక వరంగా భావించారు).
4. అననీయా, సప్పిరా, మరియు యోసేపు (బర్నబా) పంచుకొనుటలో వారి మధ్య వ్యత్యాసము ఏమిటి? (అపో 4 : 36 - 5 : 2 )
   బర్నబా తన హృదయ పూర్వకముగా ఇచ్చెను. ఇది ఒక ప్రోత్సాహమై వున్నది. అననియా, సప్పీరా, తన కొరకు కొంతధనము దాచుకొని యున్నారు. వారు పొలము అమ్మిన వెల విషయమై అబద్దమాడెను. వారు దాచియుంచుట అనునది ఐక్యతను నాశనము చేయును).
5. అననీయా సప్పీరాలు ఎవరి పొలమును అమ్మెను?(అపోస్తు 5 : 1 వారు పొలము యొక్క యజమాను లైనప్పటికి ఇశ్రాయేలీయులకు దేవుడు ఇచ్చెను. దేవుడు సృష్టించిన పొలము (భూమిని) జాగ్రత్త వహించ వలసిన వారై యున్నారు).
6. ఎందుకు అననియా సప్పీరాలు చిన్న అబద్దంవలన పెద్ద శిక్ష అనుభవించారు? (అపోస్తులు 5 : 3 ఇది వారి హృదయము యొక్క యదార్థతను చూపుతుంది. ఇది వారి జీవితములో సాతాను యొక్క పనియైయున్నది. వారు మానవునితో అబద్దమాడుట లేదు, దేవునితో అబద్దమాడుచున్నారు).
7. సాతానుతో నింపబడుచున్న హృదయము ఎలా ఉండును? (అపోస్తులుల 5 : 3 లోభము, గర్వము, భవిష్యత్తు ఎరుగక పోవుట, స్వప్రయోజనము చూచుకొనుట, మరియు దేవుని విశ్వసించక పోవుట).
8. అననియా పరిశుద్ధాత్మను ఎట్లు మోసగించెను(అపోస్తులుల 5 : 3 - 4 అతను దేవుని ఎదుట అబద్దమాడి యున్నాడు. దేవుడు సమస్థమును ఎరుగును. ఇంకా చూస్తూఉన్నాడు. వీరు లోకసంభంధమైన వాటి గూర్చిన శ్రద్ధ కలిగియున్నారు. మరియూ ధారాళముగా ఇచ్చు వారిలా నటించుచున్నారు అని దేవుడు ఎరిగియున్నాడు).
9. అననియా, సప్పీరా అబద్దమును పేతురు బయలుపరచినప్పడు దాని ఫలితము ఏమిటి?(అపోస్తులుల 5 : 5 - 10, అననియా మరియు సప్పీరా సత్యమును విన్నప్పడు క్రిందపడి చనిపోయెను. వారి పాపము ద్వారా వచ్చిన మరణము శారీరకమైనదై యున్నది. పాపము చిన్నదని ఆలోచించుచున్నాము కాని ఈ పాపము మనలను దేవుని నుండి వేరు చేయును).
10. చుట్టుప్రక్కల వినిన వారు బయపడి యున్నారు. వారి భయమునకు భావము ఏమైయున్నది? (అపో 5 : 5 ప్రతీ ఒక్కరు దేవుని ఎదుట ఎట్లు జీవించాలని తెలియజేయుచున్నది).
11. సప్పీర మరణించుటలో ఉద్దేశం ఏమిటి?
    ( అపో 5 : 9 -10 ఆమె తన భర్త యొక్క పాపం కొరకు మరణించలేదుగాని తన స్వంత దురాలోచనలో పాలుపొందెను కావున మరణించెను).

**చర్చించు ప్రశ్నలు :-**

1. మన ప్రక్క ఉన్న వారి అవసరతలను చూచినప్పుడు మన బాధ్యత ఏమైయున్నది?
(అపో 4 : 32 - 35)
2. అవసరతలో ఉన్న ప్రజలకు మనము కలిగియున్నదానిలో నుండి ఇచ్చుచున్నామా?
(అవును లేక కాదు) (అపో 4 : 32 - 35)
3. ఆదిమ సంఘము వలే ధారాళంగా ఇచ్చుటా ! ఇతరుల వలే మంచి అభిప్రాయం కలిగి ఉండుట ! సులభము).
4. మనం కలిగియున్నవి మనవి అని ఆలోచించినప్పుడు, మనం ఏమి చేయుచున్నాము? (మనము దేవుని కంటే లోకములో ఉన్నవాటిని ఆరాధించుచున్నాము మనకు మనమే సొంత అభిప్రాయం ఆలోచనలు కలిగియున్నాము. దేవుని బహుమానములను నిరాకరించుచున్నాము).
5. సంఘములో అవసరతో ఉన్నవారికి అననీయా సప్పీరల వలే అర్ధహృదయం గలిగి ఇచ్చుచున్నామా (అపో 5 : 2 ) అధికారం ఆశించి ఇచ్చుచున్నావా? స్నేహభావంతో ఇచ్చుచున్నావా?
6. సత్యమును చెప్పట ఎందుకు కష్టమై యున్నది?
( సత్యము మన పాపములను చూపించుచున్నది కనుక, చిన్న చిన్న అబద్దాల వలన కొన్ని లాభములను చూస్తున్నాము అందుకు సత్యం చెప్పట కష్టమైయున్నది. అయితే దేవుని యెదుట నిలబడినప్పడు ప్రతీ అబద్దమును బయలుపడును అను సత్యమును మరచిపోవుచున్నారు).
7. మనము అబద్ధమాడినప్పడు ఎవరితో సహవాసము చేయుచున్నాము? (అపో 5 : 3 మనము అబద్దమాడినప్పడు సాతాను యొక్క గుణముతో సహవాసము చేయుచున్నాము. “సాతాను అబద్దమునకు జనకుడు”) (అది 3 : 4; మత్తయి 4 : 1 )
8. ఎందుకు దేవుని దృష్టిలో అబద్ధము కఠినమైనది? (అపోస్తు 5 : 3 - 9 ఇది దేవుని స్వభావమునకు విరుద్ధమైనది మరియు దేవుని ఎదురించుచున్నది).
9. ప్రతి పాపమునకు ప్రతిఫలం వున్నది?(అపోస్తు 5 : 5 - 9, ప్రతి పాపమునకు ఫలితం ఉన్నది, ఇప్పడు అనగా ఈ లోకమునందు అనుభవించెదరు).
10. సాతాను యొక్క అబద్దములను ఏవిధంగా ఎదుర్కొనగలము? (అపోస్తులుల 4 : 33, దేవుని వాక్యము ద్వారా, క్రీస్తు పునరుత్థానము ద్వారా, దైవకృపా మరియు రక్షణ ద్వారా నడుమునకు సత్యమును దట్టీ కట్టుకొనుట ద్వారా ఎదుర్కొనగలము).

## 59.కోపపడుటకు నిదానించుము

## నాబాలు మరియు అబీగయీలు.

## మొదటి సమూయేలు 25 : 2 - 39.

**మొదటి సమూయేలు 25**

2. కర్మెలులోని మాయెనునందు ఆస్తిగల వాడొకడు కాపురముండెను. అతడు బహుభాగ్యవంతుడు, అతనికి మూడువేల గొర్రెలును, వెయ్యి మేకలును ఉండెను. అతడు - కర్మెలులో తన గొర్రెల బొచ్చు కత్తిరించుటకై పోయి యుండెను.
3. అతని పేరు నాబాలు. అతని భార్యపేరు అబీగయీలు. ఈ స్త్రీ సుబుద్ధిగలదై రూపసియై యుండెను. అయితే చర్యలను బట్టి చూడగా నాబాలు మోటువాడును దుర్మార్గుడునై ఉండెను. అతడు తాబేలు సంతతి వాడు.
4. నాబాలు గొర్రెల బొచ్చు కత్తెర వేయించుకున్నాడని అరణ్య మందున్న దావీదు విని
5. తన పని వారిలో పదిమందిని పిలిచి వారితో ఇట్లనెను - మీరు కర్మెలునకు నాబాలు నొద్దకు పోయి, నా పేరు చెప్పి కుశల ప్రశ్నలడిగి
6. ఆ భాగ్యవంతునితో - నీ కును నీ యింటికిని నీకు కలిగిన అంతటికిని క్షేమమవుగాక అని పలికి యీ వర్తమానము తెలియజెప్పవలెను.
7. నీ యొద్ద గొర్రెల బొచ్చు కత్తిరించు వారున్నారను సంగతి నాకు వినబడెను; నీ గొర్రెకాపరులు మా దగ్గరనుండగా మేము వారికి ఏ కీడును చేసి ఉండలేదు; వారు కర్మెలులో నున్నంత కాలము వారేదియు పోగొట్టుకొనలేదు;
8. నీపని వారిని నీవు అడిగినయెడల వారాలాగు చెప్పదురు.కాబట్టి నా పని వారికి దయ చూపుము. శుభదినమున మేము వచ్చితిమి గదా; నీ కిష్టము వచ్చినట్టు నీ దాసులకును నీ కుమారుడైన దావీదునకును ఇమ్ము.
9. దావీదు పని వారు వచ్చి అతని పేరు చెప్పి ఆ మాటలన్నిటిని నా బాలుకు తెలియజేసి కూర్చుండగా
10. నాబాలు - దావీదు ఎవడు ? యెష్షయి కుమారుడెవడు? తమ యజమానులను విడిచి పారిపోయిన దాసులు ఇప్పుడు అనేకులున్నారు.
11. నేను సంపాదించుకొనిన అన్న పాపములను, నా గొర్రెల బొచ్చు కత్తిరించు వారి కొరకు నేను వధించిన పశుమాంసంను, తీసి, నేను బొత్తిగా ఎరుగని వారి కిత్తునా? అని దావీదు దాసులతో చెప్పగా
12. దావీదు పనివారు వెనుకకు తిరిగి దోవపట్టుకుని పోయి అతనికి ఈ మాటలన్నియు తెలియజేసిరి.
13. అంతట దావీదు వారితో - మీరందరు మీ కత్తులను ధరించుకొనుడనగా వారు కత్తులు ధరించుకొనిరి, దావీదు కుండను కత్తి ఒకటి ధరించెను. దావీదు వెనుక దాదాపు నాలుగు వందల మంది బయలుదేరగా రెండువందల మంది సామాను దగ్గర నిలిచిరి.
14. పనివాడు ఒకడు నాబాలు భార్యయైన అయాగయీలుతో ఇట్లనెను - అమ్మా దావీదు అరణ్యములో నుండి మన యజమానుని కుశల ప్రశ్నలడుగుటకై దూతలను పంపించగా అతడు వారితో కఠినముగా మాట్లాడెను.
15. అయితే ఆ మనుష్యులు మాకెంతో ఉపకారం చేసియున్నారు. మేయు పొలములో వారి మధ్యను సంచరించుచున్నంత సేపు అపాయము గాని నష్టము గానీ మాకు సంభవింపనేలేదు.
16. మేము గొర్రెలను కాయుచున్నంత సేపు వారు రాత్రింబగళ్లు మా చుట్టూ ప్రాకారముగా ఉండిరి.

17. అయితే మా యజమానునికిని అతని ఇంటి వారందరికిని వారు కీడు చేయ నిశ్చయించి ఉన్నారు గనుక ఇప్పుడు నీవు చేయవలసినదానిని బహు జాగ్రత్తగా ఆలోచించుము. మన యజమానుడు బహు పనికిమాలిన వాడు. ఎవనిని తనతో మాటలాడనీయడు అనెను.

18. అందుకు అబీగయీలు నాబాలుతో ఏమియు చెప్పక త్వరపడి రెండు వందల రొట్టెలను, రెండు ద్రాక్షారసపుతిత్తులను, వండిన గొర్రెల మాంసంను, అయిదు మానికల వేచిన ధాన్యమును, నూరు ద్రాక్షగెలలను, రెండువందల అంజూరపు అడలను గార్ధభముల మీద వేయించి

19. మీరు నాకంటే ముందుగా పోవుడి, నేను మీ వెనుక నుండి వచ్చెదనని తన పని వారికి ఆజ్ఞనిచ్చి

20. గార్ధభము మీద ఎక్కి పర్వతపు లోయలోనికి వచ్చుచుండగా, దావీదును అతని జనులును ఆమెకు ఎదురు పడిరి, ఆమె వారిని కలుసుకొనెను.

21. అంతకుమునుపు దావీదు - నాబాలునకు కలిగిన దాని అంతటితో ఏదియూ పోకుండా ఈ అరణ్యములో అతని ఆస్తి అంతయు నేను వ్యర్ధముగా కాయుచు వచ్చితిని ఉపకారంనకు నాకు అపకారం చేసియున్నాడే.

22. అని అనుకొని అతని కున్న వారిలో ఒక మగపిల్లవానినైనను తెల్లవారునప్పటికి కలుగజేయునుగాక అని ప్రమాణము చేసియుండెను.

23. అబీగయీలు దావీదును కనుగొని, గార్దభము మీద నుండి త్వరగా దిగి దావీదునకు సాష్టాంగ నమస్కారము చేసి అతని పాదములు పట్టుకొని ఇట్లనెను.

24. నా యేలినవాడా, యీ దోషము నాదని యెంచుము; నీ దాసురాలనైన నన్ను మాటలాడ నిమ్ము, నీ దాసురాలనైన నేను చెప్పమాటలను ఆలకించుము.

25. నా యేలిన వాడా, దుష్టుడైన యీ నా బాలును లక్ష్యపెట్టవద్దు, అతని పేరు అతని గుణములను సూచించుచున్నది, అతని పేరు నాబాలు, మోటుతనము అతని గుణము; నా యేలిన వాడు పంపించిన పని వారు నాకు కనబడలేదు.

26. నా యేలినవాడా, యెహోవా జీవముతోడు నీ జీవముతోడు ప్రాణహాని చేయకుండా యెహోవా నిన్ను ఆపియున్నాడు. నీ చెయ్యి నిన్ను సంరక్షించెనన్న మాట నిజమని యెహోవా జీవముతోడు నీ జీవముతోడు అని ప్రమాణము చేయుచున్నాను. నీ శత్రువులును నా యేలిన వాడవైన నీకు కీడు చేయనుద్దేశించు వారును నాబాలు వలె ఉందురు గాక.

27. అయితే నేను యేలిన వాడవగు నీ యొద్దకు తెచ్చిన యీ కానుకను నా యేలిన వాడవగు నిన్ను వెంబడించు పనివారికి ఇప్పించి

28. నీ దాసురాలైన నా తప్ప క్షమించుము. నా యేలిన వాడవగు నీవు యెహోవా యుద్ధములను చేయుచున్నావు గనుక నా యేలిన వాడవగు నీకు ఆయన శాశ్వతమైన సంతతినిచ్చును. నీవు బ్రతుకు దినములన్నిటను నీకు అపాయము కలుగకుండును.

29. నిన్ను హింసించుటకైనను నీ ప్రాణము తీయుటకైనను ఎవడైన ఉద్దేశించిన యెడల, నా యేలిన వాడవగు నీ ప్రాణము నీ దేవుడైన యెహోవా యొద్ద నున్న జీవపుమూటలో కట్టబడును. ఒకడు వడిసెలతో రాయి విసిరినట్లు ఆయన నీ శత్రువుల ప్రాణములను విసరి వేయును.

30. యెహోవా నా యేలిన వాడవగు నిన్ను గూర్చి సెలవిచ్చిన మేలంతటిని నీకు చేసి నిన్ను ఇశ్రాయేలీయుల మీద అధిపతినిగా నిర్ణయించిన తరువాత

31. నా యేలినవాడవగు నీవు రక్తమును నిష్కారణముగా చిందించినందుకేగాని, నా యేలిన వాడవగు నీవు పగతీర్చుకొనినందుకేగాని, మనోవిచారమైనను దు:ఖమైనను నా యేలిన వాడవగు నీకు ఎంతమాత్రంను కలుగక పోవును గాక, యెహోవా నా యేలిన వాడవగు నీకు మేలు చేసిన తరువాత నీవు నీ దాసురాలనగు నన్ను జ్ఞాపకము చేసికొనుము అనెను.

32. అందుకు దావీదు - నాకు ఎదురు పడుటకై నిన్ను పంపిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రముకలుగును గాక.

33. నేను పగ తీర్చుకొనకుండను ఈ దినము ప్రాణము తీయకుండను నన్ను ఆపినందుకై నీవు ఆశీర్వాదము నొందుదువు గాక నీవు చూపిన బుద్ధి విషయమై నీకు ఆశీర్వాదము కలుగును గాక.

34. నీవు త్వరపడి నన్ను ఎదుర్కొనక పోయిన యెడల, నీకు హానిచేయకుండ నన్ను ఆటంకపరిచిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా జీవము తోడు తెల్లవారులోగా నాబాలు మగవాడొకడును విడువబడడన్న మాట నిశ్చయము అని చెప్పి

35. తన యొద్దకు ఆమె తెచ్చిన వాటిని ఆమె చేత తీసికొని - నీ మాటలు నేను ఆలకించి నీ మనవి నంగీకరించితిని, సమాధానముగా నీ యింటికి పొమ్మని ఆమెతో చెప్పెను.

36. అబీగయీలు తిరిగి నాబాలు నొద్దకు రాగా, రాజులు విందు చేసినట్లు అతడు ఇంటిలో విందు చేసి, త్రాగుచు బహు సంతోషించుచు మత్తుగా నుండెను గనుక తెల్లవారు వరకు ఆమె అతనితో కొద్ది గొప్ప మరేమియు చెప్పక ఊరకుండెను.

37. ఉదయమున నాబాలునకు మత్తు తగ్గియున్నప్పడు అతని భార్య అతనితో ఆ సంగతులను తెలియజెప్పగా భయము చేత అతని గుండెపగిలెను. అతడు రాతివలె బిగిసిపోయెను.

38. పది దినములైన తరువాత యెహోవా నాబాలును మొత్తగా అతను చనిపోయెను.

39. నాబాలు చనిపోయెనని దావీదు విని - యెహోవా నాబాలు చేసిన కీడును అతని తలమీదికి రప్పించెను. గనుక తన దాసుడైనను నేను కీడు చేయకుండా నన్ను కాపాడి నాబాలు వలన పొందిన అవమానమును తీర్చిన యెహోవాకు స్తోత్రము కలుగును గాక అనెను. తరువాత దావీదు అబీగయీలును పెండ్లి చేసికొనవలెనని ఆమెతో మాటలాడి తగిన వారిని పంపెను.

# 59.కోపపడుటకు నిదానించుము

## మొదటి సముయేలు 4 : 32 - 5-10

**పరిచయం**: (INTRODUCTION) :- త్వరితముగా వచ్చు ఉద్రేకము కోపమై యున్నది. ఒక వ్యక్తిని వ్యతిరేకమైన మార్గములలో నడిపించుటకు మంచి దాని వలె ప్రయత్నించును. ఈ కోపము మన జీవితంలో సమాధానము లేకుండా మరియు దేవుని ప్రేమ లేకుండా పాపము చేయు వానిగా, తెలివి లేనివారిగా చేయును. నీతి గల కోపము కలిగియుండుట సాధ్యమైయున్నది. (యోహాను 2 : 12 - 17) ఏమైనప్పటికి మనము ఆయన వాక్యము యొద్ద ఆయన పాదముల యొద్ద సమయము హెచ్చించవలయును, దీనిని కనుగొనుట అనేక పర్యాయములు అసాధ్యమై యున్నది. మనము త్వరితముగా కోపపడకూడదు. మన జీవితములో నెమ్మదిగా మరియు మృదువుగా మాట్లాడిన యెడల ప్రేమ కిరణము వలే వ్యాపించును.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

మన చుట్టు ప్రక్కల నివశించు వారిని కోపము ఎలా నాశనము చేయుచున్నదో గ్రహించుట.

మన యొక్క ఆశలు దేవుని యెదుట ఆధీనము చేయుట.

తీవ్రమైన పరిస్థితులలో నమ్రతతో ఉండుట మరియు తన దని వాదించు వారి యొక్క ప్రయోజనము గ్రహించుట.

**క్రియలు:-**

మనము వారితో ఏకీభవించినట్లైతే గర్వము మరియు కోపము పుట్టించును.

మన మధ్య నివసించు వారికి మర్యాదతో విధేయుడై యుండుట.

**చర్యలు:-**

మనపై నేరములు మోపకుండా, మనము నిశ్శబ్దముగా నిదానించి వాదించవలయును.

మన క్రియల విషయమై ఆయనకు తప్పనిసరిగా లెక్క చెప్పవలెను అని గ్రహించి, దేవుని యెడల విధేయతతో మరియు భయముతో జీవించవలెను.

**కంఠత వాఖ్యములు:-**

**కీర్తన 4 : 4 :-** "భయము నొంది పాపము చేయకుడి మీరు పడకల మీద ఉండగా మీ హృదయములో ధ్యానము చేసుకొని ఊరకుండుడి".

**యాకోబు 1 : 19 - 20 :-** " ప్రతీ మనుష్యుడు వినుటకు వేగుర పడువాడును, మాటలాడుటకు నిదానించు వాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను".

**మరికొన్ని వాఖ్యభాగములు:-** ప్రసంగి 7 : 9; రోమా 12 : 17 - 21,
ఎఫెసీ 4 : 26,31, యాకోబు 1 : 19 - 21.

**కథలోని ప్రశ్నలు :-**

1. నాబాలు ఎలాంటివాడు ? ( మొదటి సము 25 : 3,14,17,25 నాబాలు నిశ్చయముగా నీచుడు, తిరస్కరించువాడు, దుర్మార్గుడు, మరియు అవివేకియై ఉన్నాడు.
2. అబీగయీలు ఎలా వర్ణించబడినది ( మొదటి సమూ 25 : 3,18,23. ఆమె సుందరమైనది, త్వరగా గ్రహించగలది, మంచి విధేయురాలైన సేవకురాలు).
3. దావీదు నాబాలుతో వ్యవహరించిన తీరు ఏమిటి? ( మొదటి సమూ 25 : 6 - 8 దావీదు నాబాలు యొక్క పనివారు పొలములో ఉన్నప్పడు మంచి మర్యాద చూపియున్నాడు. దావీదు నీతితో ఆశీర్వాదముతో స్వాగతించెను. నాబాలునునకు అవసరమైనది ఏదైనా ఇవ్వమని చెప్పెను).
4. దావీదు నాబాలునపై కోపముతో ప్రత్యుత్తర మిచ్చుటకు కారణం ఏమిటి? (మొదటి సము 25 : 10 - 11, 14) నాబాలు నిర్లక్షస్వభావమును, గర్వము మరియు అమర్యాద మరియు దావీదును అవమానపరచుటకు, మోసము చేయుటకు ప్రేరణ కలిగియుండెను).
5. దావీదు దేవుని తీర్పుతో ప్రత్యుత్తరమిచ్చినా లేకా కోపముతోనా? (మొదటి సము 25 : 22, 26 : 32) దావీదు దేవుని యొక్క మనస్సుతో ఆలోచన ఇచ్చినప్పటికి దావీదు చంపుట సొంత ఆలోచనను కలిగి ఉన్నాడు).
6. అబీగయీలు చేసిన క్రియకు కలిగి ప్రయోజనం ఏమిటి? ( మొదటి సము 25 : 18 - 19 అమె దయ దాతృత్వము, ప్రేమ, విధేయత, మాటకు తగిన ప్రత్యుత్తరము దావీదును అతని పనివారిని మార్గమధ్యంలోనే నిలిపివేసెను. ఆ సమాధానమే దావీదు కోపము నుండి నాబాలును తప్పించెను).
7. దావీదు కోపమునకు అబీగయీలు ఎలా మాట్లాడినది? ( మొదటి సమూ 25 : 24 - 30, దేవుడు మార్చగల వాడని ఎరిగి నాబాలు కొరకు క్షమాపణ వేడుకొనుటకు సిద్దపడినది. నిందను అంగీకరించుటకు ఇష్టపడనది దావీదు యొక్క మంచి పనులను తెలియజేస్తూ యజమానుడు అని విదేయత చూపినది. జరగబోవుదాని విషయమై ఆమె దావీదును క్షమాపణ వేడుకొనెను).
8. అబీగయీలు యెడల దావీదు స్పందన ఏమిటి? ( మొదటి సమూ 25 : 32 - 36 దావీదు కోపమును తగ్గించేందుకు అభియోగాలును దేవుడు పంపియున్నాడని గ్రహించి ఆయనను స్తుతించెను. ఆమె మాటలు విని బహుమానమును అంగీకరించి సమాధానముతో పంపెను).
9. నాబాలు విషయమై అబీగయీలు ప్రత్యుత్తరము ఏమిటి?(ముందురోజు జరిగిన సంఘటనలను అతనికి చెప్పట వలన నాబాలునకు గౌరవము చూచినది. రక్షకుడు మరియు తీర్పు తీర్చువాడునని నమ్మినది)
10. నాబాలు మరణమును దావీదు వినినప్పడు దేవుని ఎందుకు స్తుతించెను? (మొదటి సముయేలు 25 : 39) నాబాలు చేసిన క్రియలకు ప్రతిఫలము తన తలమీదకి రప్పించెను. దావీదును కీడుచేయకుండా తప్పించెను అందుకే దేవుని స్తుతించెను).

**చర్చించు ప్రశ్నలు :-**

1. మన చుట్టూ ఉన్నవారు మనలను గురించి ఏమని ఆలోచిస్తున్నారు? (మొదటి సము 25 : 2-3 మన ప్రవర్తన గూర్చి ప్రజలు ఎరుగుదురు, కావున మనము లోపల ఎలా ఉన్నామో చెప్పాడని ఇదే సాక్ష్యం).
2. మన గురించి ఇతరులు మాట్లాడినప్పుడు మన ప్రత్యుత్తరము ఏమిటి?( మొదటి సమూ 25: 4 - 11 మన హృదయంలో ఏదైతే ఉంటుందో బాహ్యముగా మనము ప్రజలయెదుట కనపరుస్తాము. ఈ క్రమంలో మన ఉద్రేకాలు మన సమాధానాలు మనము చూస్తున్నాము. చివరిలో దేవుడు దావీదు మరియు అబీగయాలు యొక్క హృదయంలో పనిచేస్తూ వారిలో ఉండి మాట్లాడినాడు). (ప్రసంగి 7 : 9)
3. ఇతరులకు ప్రత్యుత్తరమిచ్చుటలో నాబాలువలె మనమూ ఉన్నామా?
( మొదటి సము 25 : 10 - 11)
4. దావీదు వలే కోపములో మనము ఎలా ప్రత్యుత్తరమిచ్చెదము?(మొదటి సము 25 : 13 ) మన ఎదుట ఇతరులు తప్పచేసినప్పడు కోపము కలిగి ఉండవచ్చు ఈ కోపము సమాదానముతో కూడినదై ఉండవలెను, దేవుడుకూడా నీతిగల కోపమునకు గల కారణాలు బయలుపరచెను). (యాకోబు 1 : 19 - 20; ఎఫెసీ 4 : 26, 31)
5. అబీగయీలు వలే ప్రత్యుత్తరమిచ్చిన యెడల మన జీవితము ఎలా ఉండును? ( మొదటి సమూ 25 : 18 - 31 మన మధ్య జరుగుతున్న వాటిని జాగ్రత్తగా ఆలోచించి చేసిన యెడల పనికి తగిన ఫలము పొందతాము. మనము విధేయత,దాతృత్వము, కలిగియుండి ఇతరులతో మంచి సంబంధం కలిగి ఉంటే నీతి మరియు గౌరవము కలిగి వుంటాము).
6. మనము కోపములో ప్రత్యుత్తర మిచ్చునప్పడు అది ఎవరిమీద ప్రభావము చూపును?( మొదటి సము 25 : 17 - 31 ) పాపము యొక్క ఫలము ప్రత్యేకంగా కోపము మన మధ్యనున్న వారికి మాత్రమే కాకుండా మన మీద కూడా ప్రభావము చూపును).
7. దావీదు మరియు నాబాలు ఒకరిపై ఒకరు కోపపడుటకు కారణం ఏమిటి? ( మొదటి సమూ 25 : 10 - 13) దావీదు మరియు నాబాలు ఒకరిపై వస్తువులపై ఒకరు ఆశకలిగియున్నారు. దావీదు నాబాలు పసివారికి ఇచ్చిన రక్షణ విషయమై కొంత బహుమానం ఆశించెను. కాని నాబాలు తనకు ఉన్నవన్నీయు తనవే అని భావించి ఎవరితోను వాటిని పంచుకొనుటకు ఇష్టపడలేదు).
8. క్రీస్తును ప్రకటించుటకు దేవుడు మన యొద్దనుండి, ఆశించుచున్న జీవితము ఏమిటి? ( మొదటి సమూ 25 : 17 - 18 కోపపడుటకు నిదానం కలిగి ఉండవలెను. మనము కోపములో ఉండుట దేవునికి ఇష్టంలేదు, ఆయన కుమారుని యొక్క ప్రతిరూపంలో మారుటకు ప్రేమ మరియు సమాధానముతో నింపబడి ఉండవలెను. దీనిని ప్రజలు చూచినప్పడు అర్థం చేసుకొని అతిశయించుదురు).
9. మన మధ్య కోపమును రేపుచున్న వారిని చూచినప్పడు మనము ఎలా ఉండవలెను? ( మొదటి సముయేలు 25 : 17 - 18 అబీగయీలు వలె సమాధానము ప్రేమతో ప్రత్యుత్తర మిచ్చుటలో సమయమును వృథా చేయకూడదు. కోపమునకు కారణమైనటువంటి విరోధమైన చర్యలకు ప్రత్యక్షముగా బాధ్యత వహించిన యెడల సవరించవచ్చును).

10. శాంతి కలుగజేయు వాని గుణములు ఏమిటి? ( మొదటి సము 25 : 18 - 31. శాంతి కలుగజేయువారు జ్ఞానవంతులు విధేయులు, మధ్యవర్తులు, బహుమానములు ఇచ్చువారు మరియు ప్రోత్సహించువారు).

11. మన చుట్టూ ఉన్న వారితో శాంతి కలుగజేయువాని వలే జీవించుట ఎట్లు ? ( మొదటి సము 25 : 18 - 31 దేవుని యొక్క ఆత్మలో నడుచుట).

12. ఆయన చూపించిన ప్రేమకు ప్రతిగా చెడు ఎదురైనప్పడు యేసు ఎలా జీవించెను? (ఆయన ప్రక్క వున్నవారితో ప్రేమకొనసాగించెను మరియు కోపమును చూపుటలో పెదవులు విప్పలేదు. ఆయన న్యాయమైన తీర్పును అంగీకరించెను).

13. ఈ భాగమునుండి పాపమునకు తీర్పు గురించి ఏమి నేర్చుకొనవచ్చును? ( మొదటి సముయేలు 25 : 38 ) మనము జీవించిన జీవితమును బట్టి తీర్పు కలిగి యున్నాము ఆ తీర్పు నుండి యేసు మాత్రమే రక్షించగల సమర్థుడు యేసు అబీగయీలు వలె మన అవివేకము వలన నిందను భరించెను. మన నేరముల యొక్క ప్రాణనష్టములను ఆపి వేయువాడు ఆయనే దేవునితో సమాధానము ఏర్పరచువాడు ఆయనే).

## 60.గృహనిర్వహకుడు.

## లూకా 2 : 39 - 52, 1 సమూయేలు 2 : 12 - 26.

**లూకా 2 : 39 - 52**

39. అంతట వారు ప్రభువు ధర్మశాస్త్రము చొప్పన సమస్తము తీరిన పిమ్మట గలిలయలోని నజరేతు అను తమ ఊరికి తిరిగి వెళ్లిరి.

40. బాలుడు జ్ఞానముతో నిండుకొనుచు ఎదిగి బలము పొందుచుండెను. దేవుని దయ ఆయన మీద నుండెను.

41. పస్కా పండుగప్పడు ఆయన తల్లిదండ్రులు ఏటేట యెరూషలేమునకు వెళ్లు చుండువారు.

42. ఆయన పండ్రెండేండ్ల వాడై యున్నప్పడు ఆ పండుగ నాచరించుటకై వాడుక చొప్పన వారు యెరూషలేమునకు వెళ్లిరి.

43. ఆ దినములు తీరిన తరువాత వారు తిరిగి వెళ్లుచుండగా బాలుడైన యేసు యెరూషలేములో నిలిచెను.

44. ఆయన తల్లిదండ్రులు ఆ సంగతి ఎరుగక ఆయన సమూహములో ఉన్నాడని తలంచి, యొక దినప్రయాణము సాగిపోయి, తమ బంధువులతోను నెళవైనవారిలోను ఆయనను వెదకు చుండిరి.

45. ఆయన కపబడనందున ఆయనను వెదకుచు యెరూషలేమునకు తిరిగి వచ్చిరి.

46. మూడుదినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకుల మధ్య కూర్చుండి, వారి మాటలను ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచు ఉండగా చూచిరి.

47. ఆయన మాటలు వినినవారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయమొందిరి.

48. ఆయన తల్లిదండ్రులు ఆయనను చూచి మిక్కిలి ఆశ్చర్యపడిరి. ఆయన తల్లి ---కుమారుడా, మమ్మును ఎందుకీలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దు:ఖపడుచు నిన్ను వెదకు చుంటిమని ఆయనతో చెప్పగా

49. ఆయన -- మీరేల నన్ను వెదకు చుంటిరి? నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను.

50. అయితే ఆయన తమతో చెప్పిన మాట వారు గ్రహింపలేదు.

51. అంతట ఆయన వారితో కూడ బయలుదేరి నజరేతునకు వచ్చి వారికి లోబడి యుండెను. ఆయన తల్లి ఈ సంగతులన్నిటిని తన హృదయములో భద్రము చేసికొనెను.

52. యేసు జ్ఞాన మందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యల దయయందును వర్ధిల్లుచుండెను.

**1 సమూయేలు 2 : 12 - 26.**

12. ఏలీ కుమారులు యెహోవాను ఎరుగని వారై మిక్కిలి దుర్మార్గులైయుండిరి.

13. జనుల విషయమై యాజకులు చేయుచు వచ్చిన పని యేమనగా, ఎవడైన బలి పశువును వధించిన మీదట మాంసము ఉడుకు చుండగా యాజకుని వారు మూడు ముండ్లుగల కొంకిని తీసికొని వచ్చి

14. బొరుసులో గాని తపేలలోగాని గూనలోగాని కుండలోగాని అది గుచ్చినప్పడు ఆ కొంకి చేత బయటకు వచ్చిన దంతయు యాజకుడు తన కొరకు తీసికొనును. షిలోహుకు వచ్చు ఇశ్రాయేలీయులందరికిని వీరు ఈలాగున చేయుచువచ్చిరి.

15. ఇదియు గాక వారు క్రొవ్వును దహింపక మునుపు యాజకుని పనివాడు వచ్చి బలిపశువును వధించు వానితో - యాజకునికి వండించుటకై మాంసమిమ్ము, ఉడకబెట్టిన మాంసము అతడు నీ యొద్ద తీసికొనడు, పచ్చిమాంసమే కావలెను అని చెప్పచువచ్చెను వాడు - అలాగు వద్దు ఇప్పుడే యియ్యవలెను. లేనియెడల బలవంతము చేత తీసికొందుననును.

16. ఈ క్షణమందే వారు క్రొవ్వును దహింతురు, తరువాత నీ మనస్సు వచ్చినంత మట్టుకు తీసికొనవచ్చునని వానితో ఆ మనిషి చెప్పిన యెడల వాడు - అలాగు వద్దు ఇప్పుడే యియ్యవలెను. లేని యెడల బలవంతము చేత తీసికొందుననును.

17. అందువలన జనులు యెహోవాకు నైవేద్యము చేయుటయందు అసహ్యపడుటకు ఆ యౌవనులు కారణమైరి. గనుక వారి పాపము యెహోవా సన్నిధిని బహు గొప్పదాయెను.

18. బాలుడైన సమూయేలు నారతో నేయబడిన ఏఫోదు ధరించుకొని యెహోవాకు పరిచర్య చేయుచుండెను.

19. వాని తల్లి వానికి చిన్న అంగీ ఒకటి కుట్టి యేటేట బలి అర్పించుటకు తన పెనిమిటితో కూడ వచ్చినప్పడు దాని తెచ్చి వానికిచ్చుచు వచ్చెను.

20. యెహోవా సన్నిధిని మనవి చేసికొనగా నీకు దొరికిన యీ సంతానమునకు ప్రతిగా యెహోవా నీకు సంతానము నిచ్చునుగాక అని ఏలీ ఎల్కానాను అతని భార్యను దీవించిన తరువాత వారు ఇంటికి వెళ్లిరి.

21. యెహోవా హన్నాను దర్శింపగా ఆమె గర్భవతియై ముగ్గురు కుమాళ్లను ఇద్దరు కుమార్తెలను కనెను. అయితే ఆ బాలుడగు సమూయేలు యెహోవా సన్నిధిని ఉండి యెదుగు చుండెను.

22. ఏలీ బహు వృద్ధుడాయెను. ఇశ్రాయేలీయులకు తన కుమారులు చేసిన కార్యములన్నియు, వారు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము దగ్గరకు సేవ చేయుటకు వచ్చిన స్త్రీలతో శయనించుటయను మాట చెవిని పడగా వారిని పిలిచి యిట్లనెను.

23. ఈ జనుల ముందర మీరు చేసిన చెడ్డకార్యములు నాకు వినబడినవి. ఈ లాంటి కార్యములు మీరెందుకు చేయుచున్నారు?

24. నా కుమారులారా, యీలాగు చేయవద్దు, నాకు వినబడినది మంచిది కాదు, యెహోవా జనులను మీరు అతిక్రమింపచేయుచున్నారు.

25. నరునికి నరుడు తప్పు చేసిన యెడల దేవుడు విమర్శ చేయును గాని యెవరైన యెహోవా విషయములో పాపము చేసిన యెడల వాని కొరకు ఎవడు విజ్ఞాపనము చేయును? అనెను. అయితే యెహోవా వారిని చంపదలచి యుండెను. గనుక వారు తమ తండ్రి యొక్క మొఱ్ఱను వినకపోయిరి.

26. బాలుడగు సమూయేలు ఇంకను ఎదుగుచు యెహోవా దయందును మనుష్యుల దయందును వర్ధిల్లుచుండెను.

## 60.గృహనిర్వహకుడు.

## లూకా 2 : 39 - 52, 1 సమూయేలు 2 : 12 - 26.

**పరిచయం**: (INTRODUCTION) :- సంసారమును నిర్వహించుటలో తల్లి, తండ్రి యున్నారు. వీరు కుటుంబము (భార్య,భర్త, లేక పిల్లలు) కలిగి యున్న వ్యక్తుల హృదయాలను ఒకే మార్గములో నడిపించవలెను. ఏదైనప్పటికి గృహములోను మరియు పనులలోను దేవుడు తోడైయుండును గృహములో దేవుని వాక్యమును ధ్యానింపవలెను, ఇది ఒక భాగమైయున్నది. దీనిని అనుసరించుట వలన గృహములో అపరిమితమైన వ్యత్యాసము చూపును. కావున గృహమును మంచిగా నడుపుటకు దేవుని వాక్యమునకు మరియు ప్రార్ధనకు ప్రధమ స్థానము కలిగియుండవలెను, మన కుటుంబమును దేవుని నాయకత్వమునకు అప్పగింపవలెను. గృహ నాయకుడు యేసును అంగీకరించని యెడల కుటుంబములో ఉన్న ప్రతి ఒక్కరూ స్వంత ఆలోచనలు కలిగియుందురు. గృహమును నిర్వహించుటకు దేవుని వాక్యము వినవలెను. దేవుని వాక్యమును అనుసరించుచున్న గృహమునకు యేసు క్రీస్తు అధిపతియైయున్నాడు.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

కుటుంబములో కలిగియున్న వ్యక్తులకు ఆయన వాక్యముతో శిక్షణ ఇవ్వవలెను మరియు నీ కుటుంబములో దేవుని మాట ప్రకారము జరుగు వాటి యొక్క ప్రాముఖ్యతను గ్రహించుట.
జీవితములను మార్చగలిగిన దేవుడు ఆయనే మన గృహమునకు శిరస్సు అని గ్రహించుట.

**క్రియలు:-**

నీ స్వంత ఆలోచనలపై ఆధారపడకుండా నీ పూర్ణహృదయముతో దేవునిని విశ్వసించుట.

**చర్యలు:-**

కుటుంబములో క్రమశిక్షణ మరియు ప్రేమ సమతాస్థితి కలిగి యుండవలెను.
మొదట నీవు వ్యక్తిగతముగా దేవుని ఎరుగవలెను. తరువాత కుటుంబమునకు త్రోవచూపవలెను.

**కంఠత వాఖ్యములు:-**

**కీర్తన 127:1** :- “యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. యెహోవా పట్టణమును కాపాడని యెడల దాని కావలికాయువారు మేలుకొని యుండును వ్యర్థమే”.
**మరికొన్ని వాఖ్యభాగములు:-** ద్వితీ 6 : 1 - 9, కీర్తనలు 127 : 1, సామెతలు 13 : 34, 22 : 6, ఎఫెసీ 6 : 1 - 4, కొలస్స 3 : 17 - 21, 1 తిమోతి 3 : 4 - 5, హెబ్రీ 12 : 6 - 11.

**కథలోని ప్రశ్నలు :-**

1. యోసేపు, మరియు ధర్మశాస్త్రము చొప్పన సమస్తమును తీర్చిరి అని ఎందుకు చెప్పెను? (లూకా 2 : 39, ధర్మశాస్త్రము చొప్పన చేయుట ద్వారా దేవుడు వారి హృదయములలో పనిచేయుచున్నాడు తెలుపుచున్నది, వారి హృదయములతో దేవుడు ఆకాంక్షను కలిగించెను. ఎందుకనగా ఇది దేవుని ఆశయైయున్నది. కావున ధర్మశాస్త్రము అనుసరించిరి. లూకా 1 : 38 లో "నేను ప్రభువు దాసురాలను" అని మరియు చెప్పెను.)
2. యోసేపు, మరియలు తల్లి, తండ్రి వలె కలిగియున్న సంబంధము విషయమై ఏమి గ్రహింపవలెను? (లూకా 2 : 39 - 48 యేసు క్రీస్తు ఈ లోకములో జన్మించుటకు యోసేపు, మరియలు కలసిపనిచేసియున్నారు. వారిద్దరికి ఈ విషయము పలుమారులు వివరింపబడెను.)
3. ఈ పాఠములో యేసును గురించి ఏమి వర్ణించిరి? (లూకా 2 : 40 ఆయన పెరిగి బలము పొందియుండెను, జ్ఞానముతో నింపబడియుండెను, దేవుని కృప ఆయన మీదనుండెనని వర్ణింపబడెను. జ్ఞానము దేవుని నుండి కలిగినది.)
4. యోసేపు, మరియ పస్కాపండుటకు యెరూషలేము వెళ్ళుటకు ప్రాముఖ్యత ఏమైయున్నది? ( లూకా 2 : 41 - 42 కుటుంబము కొరకు వారి జీవితములలో దేవుని ఆరాధించుట ప్రధమము మరణము నుండి రక్షించుట మరియు బానిసత్వము నుండి ఆయన ప్రజలను బయటకు నడిపించిన విధమును జ్ఞాపకము చేసికొనుటయే పస్కా పండుగ)
5. ఆయన యెరూషలేము మందిరములో నిలిచియుండు యొక్క అర్ధము ఏమైయున్నది? (లూకా 2 : 43 - 49 యేసు మందిరములో నిలిచియుండుటకు ఆశకలిగియున్నాడు తన తండ్రి మందిరమైయున్నదని ఆయన ఎరిగియున్నాడు, కావున ఆయన ఉపదేశము విని, నేర్చుకొనెను.
6. ఆయన ప్రత్యుత్తరములకును, అర్ధములకును ఎందుకు ప్రజలు ఆశ్చర్యపడిరి? (లూకా 2 : 47 ఇది జ్ఞానమైయున్నది. ఆయన జీవితములనుండి దేవుని కృప బయలుపడెను.
7. ఆయన యోసేపు, మరియలతో నజరేతునకు తిరిగి వెళ్ళుటలో అర్ధము ఏమిటి? (లూకా 2 : 51 ఆయన తల్లి తండ్రి నాయకత్వము క్రింద అప్పగించుకొని విధేయుడైయుండును. ఆయన జ్ఞానమందును, వయస్సయందును, దేవుని దయందును, మనుష్యుల దయందును వర్ధిల్లుచుండెను.)
8. ఏలీ కుమారులు ఎటువంటి వారు? ( 1 సమూయేలు 2 : 12 ఏలీ కుమారులు దేవుని ఎరగని వారై మానవులతో దుర్మార్గులైయుండిరి. ఏలీ దేవుని యాజకుడై యున్నప్పటికి, ఏలీ కుమారులు అలక్ష్యముతో దేవునిబలులను విందుచేసియున్నారు. దేవునికి సేవచేయు స్త్రీలతోపాపము చేసిరి.
9. దేవుని దృష్టిలో వారి హృదయముల యొక్క విందు ఏమైయున్నది? ( 1 సమూయేలు 2 : 13 - 17 ఇది వారి హృదయముల యొక్క అవిశ్వాసమును మరియు కఠినత్వమును బయలుపడెను. దేవుని యెడల అమర్యాద కలిగియున్నారు.)
10. సేవ చేయు స్త్రీలతో పాపము చేయుట ద్వారా ఏమి గ్రహింపవచ్చును? ( 1 సమూయేలు 2 : 22 వారి పాపము ద్వారా ఇతరులను చెడుమార్గములలో నడిపించుచు దేవుని యెడల నిర్లక్ష్యము కలిగి యుండిరి.)

11. ఎందుకు ఏలీ కుమారులు చెడుగా ప్రవర్తించిరి మరియు ఏమి కోల్పోయిరి? (1సమూయేలు 2 : 22, ఏలీ వారిని తిరస్కరించెను, అయినప్పటికి వారికి క్రమ శిక్షణ అవసరమైయున్నది. మరియు వారి పాప క్రియలను విడిచి పెట్టవలెను. వారి పాపము కొరకు శిక్షపొందియున్నారు. వారి జీవితములలో దేవుని యొక్క క్రియలను కోల్పోయిరి.)
12. వారు, తండ్రి మాటలను తిరస్కరించెను కావున ఫలితము ఏమిటి ? ( 1 సమూయేలు 2 : 25 వారు తండ్రి మాటలను వినలేదు కావున దేవుడు వారిని చంపదలచియున్నాడు.)
13. ఏలీ కుమారులకును, బాలుడైన సమూయేలు మధ్య వ్యత్యాసము ఏమిటి? ( 1 సమూయేలు 2 : 18 - 21, 26. సమూయేలు దేవుని సన్నిధిలో ఎదుగుచు మరియు వాక్కులను వినుచు పరిచర్య చేయుచున్నాడు, అతని జీవితములో దేవునిని కలిగియున్నాడు. కావున అన్నింటిలో వ్యత్యాసము బయలుపడెను.)
14. సమూయేలును మరియు యేసు క్రీస్తును వర్ణించుటకు ఏమి గ్రహించితివి? ( సమూయేలు మరియు యేసుక్రీస్తు దేవునితో వర్ధిల్లుచుండెను.)

**చర్చించు ప్రశ్నలు :-**

1. మన గృహమును మంచిగా నిర్వహించుట ఎట్లు ? (లూకా 2 : 39 - 40 యోసేపు, మరియ వలె దేవుని వాక్యమును అనుసరించుటకు ఆశ కలిగియుండవలెను, ఆరాధించుటకు దేవుని మందిరమునకు వెళ్ళుట ప్రాముఖ్యము. ఇవన్నియు చేయుట ద్వారా గృహములో దేవుని యొక్క కృపతో నింపబడియుండును)
2. గృహమును మంచిగా నిర్వహించుటకు ఎందుకు ప్రాముఖ్యమైయున్నది? (1 తిమోతి 3 : 4 - 5)
3. గృహమును నిర్వహించుటలో ( భార్య, భర్త) ఇద్దరూ ఎట్లు పని చేయవలెను? (లూకా 1 : 39 - 42 ఐక్యత కలిగి యుండి, ఒకరినొకరుపై ఆధారపడవలెను ఇద్దరు కలసి ప్రార్థన చేయవలెను)
4. తల్లి, తండ్రి గృహమును మంచిగా నిర్వహించుటకు చర్యలు ఏమైయున్నవి? (లూకా 1 : 39 - 42 మనము ఆరాధనలోను, దేవుని వాక్యములోను సమయము గడుపవలెను. పిల్లలను ప్రార్ధనలో నడిపించుటకు శ్రద్ధ వహించవలెను. వారిని మంచి క్రమశిక్షణలోను మరియు ప్రేమలోను కొనసాగింపవలెను. ప్రేమ లేని క్రమ శిక్షణ లేని పిల్లలను తిరుగుబాటుకును, వారి ఇష్టప్రకారము జీవించుటకు నడిపించును)
5. మన పిల్లలు ఎదుగుటలో దేవుని క్రియ ఏమైయున్నది? ( లూకా 2 : 40 మనము లేక మన పిల్లలు దేవునిని వెంబడించుట అనునది దేవుని కృప మరియు బహుమానమైయున్నది. ఆయనలో వర్ధిల్లుట లేక దేవుని యందు ఆశ కలిగియున్నప్పడు, ఆ వ్యక్తుల హృదయములలో దేవుని పని ఒక సాక్ష్యమైయున్నది. గాని మన స్వంత దుష్ట స్వభావమును దేవునికి విరుద్ధమైన తిరుగుబాటు, ఇది ఆయన యెడల నిర్లక్ష్యము చూపును)
6. మన జీవితములలో ఆయన కృప వలన మనలను పోషించుటకు, ఆయన ఒక్కడే సమకూర్చువాడు, ఇది తల్లితండ్రుల దృష్టిలో ప్రభావితం ఎట్లు ఉండును?(లూకా 2 : 40 మన పిల్లల కొరకు దైవభక్తి మాదిరిలో నడుచుటకు ప్రయత్నింపవలెను. వారిని పరలోకమందున్న సత్యతండ్రి వైపునకు త్రిప్పవలెను. సర్వశక్తుడైయున్న యెహోవా దేవుడు సమృద్ధిగా సమకూర్చుటకు సమర్ధుడు)
7. దేవుని వాక్యము నీ గృహములో ప్రాముఖ్యమైయున్నదా?
8. యేసు యొక్క జీవితము వలె, మనము పిల్లలుకొరకు ఎటువంటి లక్ష్యము కలిగియుండవలెను? (లూకా 2 : 51,52 మనము పిల్లల కొరకు విధేయత కలిగి జీవించుటకు లక్ష్యము కలిగియుండవలెను. అప్పడు వారు దేవుని దయందును, మనుష్యుల దయందును, జ్ఞానమందును వర్ధిల్లును)
9. పిల్లల యొక్క జీవితములను మార్చుటకు దేవుని వాక్యమును బోధించుటలో తృప్తి ఉన్నదా? (పిల్లలను మందిరమునకు నడిపించుట మరియు వాక్యమును బోధించిన యెడల సరిపోదు, పిల్ల జీవితములో దేవుడు పనిచేయుటకు నిశ్చలమైన ప్రార్ధన చేయవలెను దేవునితో వారి నడవడిక ఎలా ఉన్నదో పరిశీలన చేయుటకు తల్లితండ్రులు పాత్ర వహించవలెను) (ఎఫెసీ 6 : 1 - 4, సామెతలు 13 : 24)

10. ఏలీ కుమారుల యొక్క పాపమును ఇతరుల ద్వారా వినినప్పుడు, వారి జీవితముతో ఏలీ పాత్ర ఏమైయున్నది? ( 1 సమూయేలు 2 : 22 - 25 ఏలీ వారి పాపమును విసర్జించెను, దీని ద్వారా ఏలీ కుమారుల యొక్క జీవితములో పాత్ర వహించలేదని గ్రహింపగలము. ఒక యాజకుడు వారి స్థితికి జవాబుదారియై యున్నాడు)
11. మన పిల్లలు పాపముతో నడుచుచున్నారని వినిన యెడల మనము ఏమి చేయవలెను?(1 సమూయేలు 2 : 22 - 25 మన కుటుంబములో పాపములో నడుచుచున్న వారిని గద్దింపవలెను. వారికి ప్రేమలో క్రమశిక్షణ నేర్పవలెను, వారి జీవితములను మార్చుటకు వాక్యము మరియు ప్రార్ధన బలము అవసరము)
12. నీ కుటుంబమును పరిశీలన చేయుటకు ఎంత సమయమును కలిగియున్నావు? నీ భార్య, పిల్లలయందు ప్రేమ కలిగియున్నావని వారికి తెలియునా?

## 61.జగడగోండి.

## రెహబాము.

## 1 రాజులు 12 : 1 - 16

**1 రాజులు 12 : 1 - 16**

1. రెహబామునకు పట్టాభిషేకము చేయుటకు ఇశ్రాయేలీయులందరును షెకెమునకు రాగా షెకెమునకు పోయెను.
2. నెబాతు కుమారుడైన యరొబాము రాజైన సొలొమోను నొద్దనుండి పారిపోయి ఐగుప్తులో నివాసము చేయుచుండెను;యరొబాము ఇంక ఐగుప్తులోనే యుండి ఆ సమాచారం వినెను.
3. జనులు అతని పిలువనంపగా యరొబామును ఇశ్రాయేలీయుల సమాజ మంతయును వచ్చి రెహబాముతో నీలాగు మనవి చేసిరి.
4. నీ తండ్రి బరువైన కాడిని మా మీద ఉంచెను. నీ తండ్రి నియమించిన కఠినమైన దాస్యమును మా మీద అతడు ఉంచిన బరువైన కాడిని నీవు చులకన చేసిన యెడల మేము నీకు సేవ చేయుదుము.
5. అందుకు రాజు - మీరు వెళ్లి మూడు దినములైన తరువాత నా యొద్దకు తిరిగి రండని సెలవియ్యగా జనులు వెళ్లిపోయిరి.
6. అప్పుడు రాజైన రెహబాము తన తండ్రియైన సొలొమోను బ్రతికియున్నప్పుడు అతని సముఖమందు సేవచేసిన పెద్దలతో ఆలోచన చేసి ఈ జనులకు ఏమి ప్రత్యుత్తరమిచ్చెదనని వారి నడుగగా
7. వారు - ఈ దినముననే నీవు ఈ జనులకు దాసుడవై వారికి సేవ చేసి మృదువైన మాటలతో వారికి ప్రత్యుత్తరమిచ్చిన యెడల వారు సదాకాలము నీకు దాసులగుదురనిరి.
8. అయితే అతడు పెద్దలు తనతో చెప్పిన ఆలోచనను నిర్లక్ష్యపెట్టి, తనతో కూడా పెరిగిన యౌవనులను పిలిచి ఆలోచన నడిగి, వారికీలాగు ప్రశ్నవేసెను.
9. మా మీద నీ తండ్రి యుంచిన కాడిని చులకన చేయుడని నాతో చెప్పకొనిన యీ జనులకు ప్రత్యుత్తరమిచ్చుటకు ఏ ఆలోచన మీరు చెప్పదురు?
10. అప్పుడు అతనితో కూడ ఎదిగిన ఆ యౌవనస్థులు ఈ ఆలోచన చెప్పిరి. నీ తండ్రి మా కాడిని బరువైనదిగా చేసెను గాని నీవు దానిని చులకనగా చేయవలెనని నీతో చెప్పకొనిన ఈ జనులకు ఈలాగు ఆజ్ఞ ఇమ్ము నా తండ్రి నడుముకంటె నా చిటెకన వ్రేలు పెద్దదిగా ఉండును.
11. నా తండ్రి మీ మీద బరువైన కాడిని పెట్టెను సరే, నేను ఆ కాడిని ఇంక బరువుగా చేయుదును; నా తండ్రి చబుకులతో మిమ్మును శిక్షించెను. సరే నేను కొరడాలతో మిమ్మును శిక్షించుదును.
12. మూడవ దినమందు నా యొద్దకు రండని రాజు నిర్ణయము చేసియున్నట్లు యరొబామును జనులందరును మూడవ దినమున రెహబాము నొద్దకు వచ్చిరి.
13. అప్పుడు రాజు పెద్దలు చెప్పిన ఆలోచనను నిర్లక్ష్యపెట్టి యౌవనులు చెప్పిన ఆలోచన చొప్పన వారికి కఠినముగా ప్రత్యుత్తరమిచ్చినట్లు ఆజ్ఞాపించెను.
14. నా తండ్రి మీ కాడిని బరువుగా చేసెను గాని నేను మీ కాడిని మరి బరువుగా చేయుదును, నా తండ్రి చబుకులతో మిమ్మును శిక్షించెను గాని నేను కొరడాలతో మిమ్మును శిక్షించుదును.

15. జనులు చేసిన మనవిని రాజు ఈ ప్రకారము అంగీకరింపక పోయెను. షిలోనీయుడైన అహీయాద్వారా నెబాతు కుమారుడైన యరొబాముతో తాను పలికించిన మాట నెరవేర్చవలెనని యెహోవా ఈలాగున జరిగించెను.

16. కాబట్టి ఇశ్రాయేలువారందరును రాజుతమ విన్నపమును వినలేదని తెలిసికొని రాజుకీలాగు ప్రత్యుత్తరమిచ్చిరి - దావీదులో మాకు భాగమేది? యెష్షయి కుమారుని యందు మాకు స్వాస్థ్యము లేదు; ఇశ్రాయేలు వారలారా, మీ మీ గుడారములకు పోవుడి; దావీదు సంతతి వారలారా, మీ వారిని మీరే చూచుకొనుడి అని చెప్పి ఇశ్రాయేలు వారు తమ గుడారములకు వెళ్లిపోయిరి.

**<u>జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :</u>**

రోమా 7 : 7 - 8 " కాబట్టి యేమందుము ? ధర్మశాస్త్రము పాపమాయెను ? అట్లనరాదు. ధర్మశాస్త్రము వలననే గాని పాపమనగా ఎట్టిది నాకు తెలియక పోవును. ఆశింప వద్దని ధర్మశాస్త్రముచెప్పిన యెడల దురాశయను ఎట్టిదో నాకు తెలియక పోవును. అయితే పాపము ఆజ్ఞను హేతువు చేసుకొని సకల విధములైన దురాశలను నా యందు పుట్టించెను. ధర్మశాస్త్రము లేనపుడు పాపము మృతము " యాకోబు 2 : 10 - 11. " ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాదియగును. వ్యభిచరింపవద్దని చెప్పిన వాడు నరహత్య చేయవద్ధనియు చెప్పెను గనుక నీవు వ్యభిచరింపక పోయినను నరమత్య చేసిన యెడల ధర్మశాస్త్ర విషయములో అపరాధివైతివి".

## 61.జగడగొండి.

## రెహబాము.

## 1 రాజులు 12 : 1 - 16

**పరిచయం**: (INTRODUCTION) :- మన జీవితములలో అనేక పర్యాయములు సుఖము కొరకు ఏదైనను చేయుటకు ఇష్టపడుదుము. ఎట్లనగా దురాప్రణ, జగడమాడుట మరియు స్వప్రయోజనము కలిగినయున్న ప్రవర్తన పాపమైయున్నది.రెహబాము ఇశ్రాయేలీయులకు రాజుగా అడుగు పెట్టినప్పడు,తన జీవితములో ఒకే ప్రవర్తనను గమనించుచున్నాము.అదేమనగా ప్రజల శ్రమలను,బాధలను విను బదులుగా వారికి విరోధముగా అతని ముఖమును త్రిపెను మరియు వారితో కఠినముగా పని చేయించెను.ప్రజలకును అతనికి మధ్య నెమ్మది బదులు వివాదము పుట్టెను ఈ రెహబాము సొలొమోను కుమారుడు.

యెసుక్రీస్తు కూడా దావీదు వంశాను క్రమములో రాజైయున్నాడు.ఆయనను శోదించుచున్నప్పడు పెదవి విప్పలేదు,ఆయన పరిచారికుడుగా లోకమునకు వచ్చి మరణము నొంది,మూడవ రోజు సమాదానము యొక్క నిత్యరాజుగా తిరిగి లేచెను. ఆయన మన జీవితములను శాసించుటకు వేచియున్నాడు.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

పాప స్వభావము యొక్క లోతును అర్ధము చేసికొనుట.

ఇతరులను మితములో ఉంచిన యెడల వారి గౌరమును నీవు పోగొట్టుకుందువు,

ఇతరులకు సేవ చేయుట ద్వార మనకు విజయము కలుగుట.

**క్రియలు:-**

మనము సహాయము చేయుటకు వారి యెడల కరుణ, సానుభూతి మరియు ప్రేమ కలిగి యుండవలెను. ఇవన్నియు శరీరములో ఒక అవయమము వలె ప్రాముఖ్యమైయున్నవి. మనము ఒక శరీరముగా మారుటకు ఒకరినొకరు ఐక్యత కలిగి యుండవలెనని గ్రహించుట.

**చర్యలు:-**

వారికి విరోధముగా ఉండును కంటె ప్రజలతో పని చేయవలెను.

మన క్రింద ఉన్నవారికి మరియు పై అధికారులకు సేవ చేయవలెను.

మనము ఇతరుల యెడల గౌరవమును కలిగి యున్న యెడల వారి నుండి మనము గౌరవమును పొందుదుము.

**కంఠత వాఖ్యములు:-**

**2 తిమోతి 2 : 24**:- "ప్రభువు యొక్క దాసుడు అట్టి వారిని సాత్వికముతో శిక్షించుట జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్ధుడు గాను, కీడును సహించువాడుగాను ఉండవలెను".

**మరికొన్ని వాఖ్యభాగములు:-**

మత్తయి 7 : 12, లూకా 10 : 127, గలతీ 5 :14, 2 తిమోతి 2 : 23,24, యాకోబు 1 : 19

జగడమాడు వారి గురించి - (సామెతలు 15 : 18, 17 : 14, 20 : 23, 26 : 20 - 21)

జగడగొండియైన భార్య కొరకు, ( సామెతలు 21 : 9,19,27 : 15 -16)

**కథలోని ప్రశ్నలు:**

1. సమస్యలకు కారణమైన ఈ రాజు కలిగియున్న ఆకాంక్షలు ఏమిటి? (1 రాజులు 12 : 1, ఒక వ్యక్తి ఇతరులపై అధికారము కలిగియుండవలెను, రాజు రాజ్యమును కలిగియుండి వారిని పరిపాలన చేయవలెను. సమస్యలు పొందుటకు కారణము దురాక్రమణ మరియు గర్వము.)
2. ఇశ్రాయేలీయులు రెహబామును రాజుగా నియమించిరి, దీని ద్వారా ఏమి గ్రహించితివి?(1 రాజులు 12 : 1 రాజును ఎన్నుకోవటములో వారి స్వంత ఆలోచనలు కలిగియుండిరి.
3. ఈ పరిస్థితి వివాదమును ఎట్లు రేపును? ( 1 రాజులు 12 : 1 - 5, ఒకరినొకరు ప్రజలను సేవచేయుట కంటె ప్రజలను ఏలుటకు ప్రయత్నించుచున్నారు.)
4. ప్రజల యొక్క కోరికలు ఎందుకు తప్ప లేక ఒప్పయైయున్నవి? (1 రాజులు 12 : 4 ప్రజలు పని భారమును తగ్గించుటకు ఆలోచించుదురు, ఇది వారి జ్ఞానమైయున్నది. ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చినప్పుడు దానిని కాపాడుట బదులు దుర్వినియోగము చేయుదురు ఇది సత్యమైయున్నది.)
5. రెహబాము సలహాలు అడుగుటలో ఏమి గ్రహింపవలెను? ( 1 రాజులు 12 : 6 - 10 రాజుకు ఇతరులు సలహాలు అవసరము గాని రాజు యౌవనుల ఆలోచనలను వినెను, కావున అతని అపరిపకత్వమును బయలుపడెను. ప్రజలను ఏలుటకు కలిగియున్న అతని ఆశ స్వప్రయోజనము ద్వారా బయలుపడెను.)
6. రెహబాము పెద్దల యొక్క సలహాలను ఎందుకు నిరాకరించెను? ( 1 రాజులు 12 : 7 - 8, ప్రజలు సేవచేయవలెను గాని సలహాలు ఇవ్వకూడదు. అతను స్వప్రయోజనము గురించి ఆలోచించెను. “జ్ఞానము యొక్క ఆలోచనల మార్గము గర్వము పొందును.”)
7. యౌవనుల నుండి జవాబు ఏమైయున్నది? ( 1 రాజులు 12 : 8 - 19, ఇశ్రాయేలీయులను అతనిని అనుసరించుటకు బలవంతము చేయుచుండెను. ఇశ్రాయేలీయులకు వచ్చిన ఆలోచన లేదు, ఆలోచనకు ఫలితము లేదు.)
8. రెహబాము నాయకత్వము ఎట్లు వివాదములు పుట్టెను? (అతడు పెద్దల సలహా కొరకు సంప్రతించెను గాని వారు చెప్పిన వాటిని సంపూర్ణముగా నిరాకరించెను. అతడు స్వంత ఆశలతో తృప్తిపొందుటకు నిర్ణయించుకొనెను కావున ప్రజల సమస్యలను వినుటకు ఆశకలిగియుండలేదు, ప్రజలు అతని యొద్ద మనవి చేసినప్పుడు, వారితో కఠినముగా మాటలాడెను.)
9. రెహబాము వివాదమునకు బదులు సమాధానము ఎట్లు కలిగియుండ వచ్చును? ( అతడు పెద్దల సలహాలను వినియుండవలెను, వారి యెడల ఆజ్ఞలను జారీచేయుట కంటె ఎట్లు సహాయము చేయవలెనో ఇశ్రయేలీయులను అడిగియుండవలెను. రెహబాము దయతో, శాంతముగా మాటలాడవలెను.)
10. రెహబాము కఠినమైన జవాబునకు ఫలితము ఏమిటి? ( 1 రాజులు 12 : 16 ప్రజలు స్వంత గుడారమునకు తిరిగి వెళ్లిరి. ఇశ్రాయేలీయుల ప్రజల యొక్క బలము విభాగింపబడెను.)

**చర్చించు ప్రశ్నలు:**

1. మనము ఇతరులను శాసించుటకు ఏమి చేయుదుము ? ( 1 రాజులు 12 :1 మనకు మనమే గొప్పలు చెప్పటకు అనేకమైన బిరుదులను ఉపయోగించుదుము. ఇతరుల యెడల దురాక్రమము కలిగియుందుము,. ప్రజలు మనతో స్నేహము కలిగియుండుట లేక దూరముగా ఉండుట అనునది మనలోనే ఉన్నది.)
2. మనము పరిస్థితులకు జగడగొండియై ఉండుట కంటె సమాధానముగా ఉండుట ఎట్లు? ( 1 రాజులు 12 : 7 మన స్వంత ఆశల కొరకు జగడగొండియై ఉండుట కంటె ప్రజలకు సేవచేయువారిగా ఉండవలెను. మన కోరికలను విడిచిపెట్టి శాంతముగా మాటలాడుట మరియు దేవునిని వెతుకుచు, ఆయన సలహాలను వినవలెను.)
3. మన ప్రక్కనున్న వారికి మర్యాద కలిగి యుందుము? ఎట్లు సేవ చేయుదుము?
4. ఒక నాయకుడు వలె, ఇతరులను లక్ష్యము వైపునకు నడుపుటకు ఎట్లు పురికొల్పుదువు?
5. ఒక దేవుని బిడ్డగా చెప్ప సలహాలు ఏమిటి?
   (1 రాజులు 12 : 7 - 11. మొదటిది - దేవుని వాక్యము ద్వారా క్రమములో సలహాలను గ్రహింపవలెను. రెండొవది - దేవుడు అనుగ్రహించిన బహుమానములను గ్రహింపవలెను.(2 తిమోతి 2 : 23,24)
6. నీవు కోపముగా మాటలాడినప్పడు వారు నీ మాట వినరు, కావున నీవు ఏమి చేయుదువు?
7. తుదకు జగడగొండియైన నాయకత్వము మరియు కఠినమైన మాటలకు ఫలితము ఏమిటి?
   (1 రాజులు 12 : 16, రాజ్యము విభాగింపబడెను. ఇది ఫలితమైయున్నది.)
8. జగడగొండియైన వారిని మనము ఎట్లు జయించగలము? (దేవుని యందు విశ్వాసులు, ప్రార్ధన చేయుట, క్షమాపణ అడుగుట మరియు ఆత్మ ఫలములు కలిగి యుండుట ద్వారా జయించుదుము.) (గలతీ 5 : 22,23)
9. మనము దేవుని యొద్ద నుండి విడిపోతిమి కావున ఆయన సిలువ మరణము ఎట్లు మనలను సమాధానపరచెను? (మనము పాపము వలన దేవుని నుండి విడిపోతిమి కావున ఆయన సిలువ రక్తముతో మన పాపములను శుద్ధీకరించి సమాధానమును ఏర్పరచెను. ఆయనతో సమాధానము కలుగజేయుటకు క్రీస్తు సమర్థుడు.)

## 62. వివాహ జీవితములో నమ్మకము.

## దావీదు మరియు బత్షెబ.

## 11 సమూయేలు 11 : 1 - 17, 26 - 27, 12 : 1 - 14

**11 సమూయేలు 11 : 1 - 17, 26 - 27,**

1. వసంత కాలమున రాజులు యుద్ధమునకు బయలు దేరు సమయమున దావీదు యోవాబును అతని వారిని ఇశ్రాయేలీయులనందరిని పంపగా వారు అమ్మోనీయులను సంహరించి రబ్బా పట్టణమును ముట్టడి వేసిరి; అయితే దావీదు యెరూషలేమునందు నిలిచెను.
2. ఒకానొక దినమున ప్రొద్దు గ్రుంకువేళ దావీదు పడక మీద నుండి లేచి రాజనగరి మిద్దె మీద నడు చుచు పైనుండి చూచుచుండగా స్నానము చేయు ఒక స్త్రీ కనబడెను.
3. ఆమె బహు సౌందర్యవతియై యుండుట చూచి దావీదు చూచి దాని సమాచారం తెలిసికొనుటకై యొక దూతను పంపెను, అతడు వచ్చి - ఆమె ఏలీయాము కుమార్తెయు హిత్తీయుడగు ఊరియాకు భార్యయునైన బత్షెబ అని తెలియజేయగా
4. దావీదు దూతల చేత ఆమెను పిలువనంపెను. ఆమె అతని యొద్దకు రాగా అతడు ఆమెతో శయనించెను; కలిగిన అపవిత్రత పోగొట్టుకొని ఆమె తన యింటికి మరల వచ్చెను.
5. ఆ స్త్రీ గర్భవతియై - నేను గర్భవతినైతినని దావీదునకు వర్తమానము పంపగా
6. దావీదు హిత్తీయుడగు ఊరియాను నా యొద్దకు పంపుమని దూతద్వారా యోవాబునకు ఆజ్ఞ ఇచ్చెను.
7. ఊరియా దావీదు నొద్దకు రాగా దావీదు యోవాబు యోగక్షేమమును జనుల యోగక్షేమమును యుద్ధసమాచారమును అడిగెను.
8. తరువాత దావీదు - ఇంటికి పోయి శ్రమ తీర్చుకొనుమని ఊరియాకు సెలవియ్యగా, ఊరియా రాజు నగరిలో నుండి బయలు వెళ్లెను.
9. అతని వెనుక రాజు ఫలహారము అతని యొద్దకు పంపించెను గాని ఊరియా తన యింటికి వెళ్లక తన యేలిన వాని సేవకులతో కూడ రాజ నగరి ద్వారమున పండుకొనెను.
10. ఊరియా తన యింటికి పోలేదను మాట దావీదునకు వినబడినప్పడు దావీదు ఊరియాను పిలిచి - నీవు ప్రయాణము చేసి వచ్చితివి గదా; యింటికి వెళ్లక పోతివేమని యడుగగా
11. ఊరియా - మందసమును ఇశ్రాయేలు వారును యూదా వారును గుడారములలో నివసించుచుండగను, నా యధిపతియగు యోవాబును నా యేలినవాడవగు నీ సేవకులను బయట దండులోనుండగను, భోజన పానములు చేయుటకును నా భార్య యొద్ద పరుండుటకును నేను ఇంటికి పోవుదునా ? నీ తోడు, నీ ప్రాణముతోడు నేనాలాగు చేయువాడను కానని దావీదుతో అనెను.
12. దావీదు - నేడును నీ విక్కడనుండుము, రేపు నీకు సెలవిత్తునని ఊరియాతో అనగా ఊరియా నాడును మరునాడును యెరూషలేములో నిలిచెను.
13. అంతలో దావీదు అతనిని భోజనమునకు పిలిపించెను; అతడు బాగుగా తిని త్రాగిన తరువాత దావీదు అతని మత్తుగా చేసెను; సాయంత్రమున అతడు బయలు వెళ్లి తన యింటికి పోక తన యేలినవాని సేవకుల మధ్య పడక మీద పండుకొనెను.

14. ఉదయమున దావీదు - యుద్ధము మోపుగా జరుగుచున్న చోట ఊరియాను ముందు పెట్టి అతడు కొట్టబడి హతమగునట్లు నీవు అతని యొద్దనుండి వెళ్లిపొమ్మని
15. యోవాబునకు ఉత్తరము వ్రాయించి ఊరియా చేత పంపించెను.
16. యోవాబు పట్టణమును ముట్టడి వేయుచుండగా, ధైర్యవంతులుండు స్థలమును గుర్తించి ఆ స్థలమునకు ఊరియాను పంపెను.
17. ఆ పట్టణపు వారు బయలు దేరి యోవాబుతో యుద్ధమునకు రాగా దావీదు సేవకులలో కొందరు కూలిరి, హిత్తీయుడగు ఊరియాయును హతమాయెను.
26. ఊరియా భార్య తన భర్తయగు ఊరియా హతమైన సంగతి విని తన భర్త కొరకు అంగలార్చెను.
27. అంగలార్పుకాలము తీరిన తరువాత దావీదు దూతలను పంపి ఆమెను తన నగరికి తెప్పించుకొనగా ఆమె అతనికి భార్యయయి అతనికొక కుమారుని కనెను. అయితే దావీదు చేసినది యెహోవా దృష్టికి దుష్కార్యముగా ఉండెను.

**<u>11 సమూయేలు 12 : 1 - 14</u>**

1. కావున యెహోవా నాతానును దావీదు నొద్దకు పంపెను; అతడు వచ్చి దావీదుతో ఇట్లనెను - ఒకానొక పట్టణమందు ఇద్దరు మనుష్యులు ఉండిరి.
2. ఒకడు ఐశ్వర్యవంతుడు ఒకడు దరిద్రుడు. ఐశ్వర్యవంతునికి విస్తారమైన గొఱ్ఱెలను గొడ్లును కలిగియుండెను.
3. అయితే ఆ దరిద్రునికి తాను కొనుక్కొనిన యొక్క చిన్న ఆడు గొఱ్ఱె పిల్ల తప్ప ఏమియు లేకపోయెను.వాడు దానిని పెంచు కొనుచుండగా అది వాని యొద్దను వాని బిడ్డల యొద్దను ఉండి పెరిగి వాని చేతిముద్దలు తినుచు వాని గిన్నెలోనిది త్రాగుచు వాని కౌగిట పండుకొనుచు వానికి వాని కుమార్తె వలె ఉండెను.
4. అట్లుండగా మార్గస్థుడు ఒకడు ఐశ్వర్యవంతుని యొద్దకు వచ్చెను. అతడు తన యొద్దకు వచ్చిన మార్గస్థునికి ఆయత్తము చేయుటకు తన గొఱ్ఱెలలోగాని గొడ్లలో గాని దేనిని ముట్టనొల్లక, ఆ దరిద్రుని గొఱ్ఱెపిల్లను పట్టుకొని, తన యొద్దకు వచ్చిన వానికి ఆయత్తము చేసెను.
5. దావీదు ఈ మాట విని ఆ మనుష్యుని మీద బహుగా కోపించికొని - యెహోవా జీవము తోడు నిశ్చయముగా ఈ కార్యము చేసినవాడు మరణపాత్రుడు.
6. వాడు కనికరము లేక యీ కార్యము చేసెను గనుక ఆ గొర్రెపిల్లకు ప్రతిగా నాలుగు గొఱ్ఱెపిల్లల నియ్యవలెనని నాతానుతో అనెను.
7. నాతాను దావీదును చూచి - ఆ మనుష్యుడవు నీవే ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా - ఇశ్రాయేలీయుల మీద నేను నిన్ను రాజుగా పట్టాభిషేకము చేసి సౌలు చేతిలో నుండి నిన్ను విడిపించి నీ యజమానుని నగరిని నీ కనుగ్రహించి
8. నీ యజమానుని స్త్రీలను నీ కౌగిట చేర్చి ఇశ్రాయేలు వారిని యూదా వారిని నీకప్పగించితిని. ఇది చాలదని నీవనుకొనిన యెడల నేను మరి ఎక్కువగా నీకిచ్చియుందును.

9. నీవు యెహోవా మాటను తృణీకరించి ఆయన దృష్టికి చెడుతనము చేసితివేమి ? హిత్తీయుడగు ఊరియాను కత్తి చేత చంపించి అతని భార్యను నీకు భార్య యగునట్లుగా నీవు పట్టుకొని యున్నావు; అమ్మో నీయుల చేత నీవతని చంపితివి గదా?

10. నీవు నన్ను లక్ష్యము చేయక హిత్తీయుడగు ఊరియా భార్యను నీకు భార్య యగునట్లు తీసికొనినందున నీ యింటి వారికి సదాకాలము యుద్ధము కలుగును.

11. నా మాట ఆలకించుము; యెహోవానగు నేను సెలవిచ్చునదేమనగా - నీ యింటి వారి మూలముగానే నేను నీకు అపాయము పుట్టింతును; నీవు చూచుచుండగా నేను నీ భార్యలను తీసి నీ చెరువ వాని కప్పగించెదను.

12. పగటి యందు వాడు వారితో శయనించును. నీవు ఈ కార్యం రహస్యంగా చేసితివి గాని ఇశ్రాయేలీయులందరు చూచుచుండగా పగటి యందే నేను చెప్పిన దానిని చేయింతును అనెను.

13. నేను పాపము చేసితినని దావీదు నాతానుతో అనగా నాతాను - నీవు చావకుండనట్లు యెహోవా నీ పాపమును పరిహరించెను.

14. అయితే ఈ కార్యము వలన యెహోవాను దూషించుటకు ఆయన శత్రువులకు నీవు గొప్ప హేతువు కలుగజేసితివి గనుక పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చునని దావీదుతో చెప్పి తన యింటికి వెళ్లెను.

## 62. వివాహ జీవితములో నమ్మకము.

## దావీదు మరియు బత్షెబ .

## 11 సమూయేలు 11 : 1 - 17, 26 - 27, 12 : 1 - 14

**పరిచయం**: (INTRODUCTION) :- వివాహము అనునది ఒక శరీరము వలె ఐక్యత కలిగి యుండుట మరియు ఒకరినొకరు కలసి జీవించుటకు పురుషుడు మరియు స్త్రీ దేవుని చేత నియమింపబడెను, ఈ నిబంధన పవిత్రమై యున్నది. వివాహము ద్వారా యేసుతో మరియు విశ్వాసులకు మధ్య కలిగియున్న సంబంధమును ఒక ఉదాహరణగా మనకు తెలియజేసెను. మన వివాహ జీవితమును నాశనము చేయుటకు మన శరీరాశ మరియు సాతానుడు మనలను విరోధముగా నడుపును, వాటిని అనుమతించిన యెడల మన జీవితములోనికి కోపము మెల్లగా ప్రవేశించుట, అసత్య వాగ్ధానము లేదా దుష్టపనికి పురికొల్పుట ద్వారా మనకు మనమే శత్రువులమైయున్నాము. మన వివాహ జీవితములను క్రీస్తు కేంద్రమైయుండి, మనము జవాబు దారీయై యుండుట ద్వారా రక్షించుకొందుము.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

దేవుడు జతచేసినది మానవుడు వేరుపరచకూడదు,దేవుడు విడాకులను ద్వేషించునని గ్రహించుట.
మనలను జతచేసిన దేవునికి విరోధముగా, మరియు భార్య, భర్తలకు విరోధముగా నాశనము చేయు నిబంధన వివాహ జీవితములను వేరుచేయునని అర్ధము చేసికొనుట.

**క్రియలు:-**

క్రీస్తు మరణము వరకు సంఘమును ప్రేమించినట్లే, నీ భార్యను ప్రేమించుట,
దేవుని గౌరవించిన విధముగానే నీ భర్తను గౌరవించుట.

**చర్యలు:-**

భార్య లేక భర్తతో మంచి ఉత్తర ప్రత్యుత్తరములు కలిగి యుండవలెను, మరియు ఒకరినొకరు బాధ్యతగలవారై నమ్మకము కలిగియుండవలెను.
దేవుని నామము మహిమ కొరకు ఒకరినొకరు భయముతో తగ్గించుకొనవలెను.
వివాహ జీవితములో నిజాయితి కలిగి యుండవలెను. మరియు మరణము వరకు నమ్మకత్వమును జ్ఞాపకముచేసికోవలెను.

**కంఠత వాక్యములు:-**

**ఎఫెసీ 5 : 33**:- "మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తనను వలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చూచుకొనవలెను".

**మరికొన్ని వాక్యభాగములు:-**

ఆది 2 : 18 - 25, ప్రసంగి 4 : 9 - 12, మత్తయి 5 : 27 - 32, రోమీయులకు 5 : 8, 1 కొరింథీ 7 : 13 : 4 - 8, ఎఫెసీ 5 : 22 - 23, 1 తిమోతి 3 : 2, హెబ్రీ 12 : 1 - 2, 1 యోహాను 1 : 9.

**కథలోని ప్రశ్నలు:-**

1. దావీదు తప్పిదములు ఏమిటి?(2 సామూయేలు 11 : 1 - 4. దావీదు సైన్యమంతటిని యోవాబును యుద్ధమునకు పంపెను. ఒకరోజు ప్రొద్దు గ్రుంకువేళ ఒక స్త్రీ స్నానము చేయుచున్నప్పడు దావీదు చూచి ఆమె అందము గురించి మాటలాడెను. ఆమె గురించి సమాచారము తెలిసికొని, పిలిచి మరియు ఆమెతో శయనించెను.
2. దావీదు పాపము ద్వారా ఏమి గ్రహింపగలము ? (2 సమూయేలు 11 : 1 - 4. దావీదు తన నమ్మకమైన సైనికుడు, యుద్దము గురించి కంటె తన స్వంత విషయమే ఆలోచించుచున్నాడు.)
3. బత్షెబ గర్భవతి అని ఎరిగిన తరువాత దావీదు ప్రత్యుత్తరము ఏమిటి ? ( 2 సమూయేలు 11 : 5 దావీదు తన పాపమును దాచిపెట్టుటకు ప్రయత్నించుచున్నాడు మరియు నమ్మరాని మార్గములో కొనసాగెను.)
4. దావీదు తన పాపమును దాచిపెట్టుటకు ఎట్లు ప్రయత్నించెను? ( 2 సమూయేలు 11 : 6 - 15. దావీదు ఊరియాను యుద్ధము నుండి పిలిచి, తన భార్యతో పరుండమని ప్రయత్నించెను, అతనిని త్రాగించి ఇంటికి పంపుటకు ప్రయత్నించెను. తుదకు ఊరియా మరణ శాసనమును యోవాబుకు వ్రాసి చంపించెను.)
5. ఊరియా తన నిజాయితి ఎట్లు చూపెను? (2 సమూయేలు 11 : 6 - 16. అతడు రాజు యొక్క ఆజ్ఞలన్నింటికి విధేయత చూపెను. మందసము, ఇశ్రాయేలు వారును, యూదవారును గుడారములో ఉండినప్పడు, యుద్ధములో ఉండినప్పడు, తన ఇంటి సుఖమును ఆలోచింపలేదు.)
6. దావీదు దిక్కరించిన ఆజ్ఞలు ఏమిటి? ( నీ పొరుగువాని భార్యనైనను ఆశింపకూడదు, వ్యభిచరింపకూడదు, నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు, నరహత్య చేయకూడదు, వేరొక దేవుడు నీకు ఉండకూడదు.)
7. ఊరియా మరణించిన తరువాత బత్షెబ పరిస్థితి ఏమైయున్నది? (1సమూయేలు 11 : 17 - 27. తన భర్త మరణము గురించి వినినప్పడు అంగలార్చెను. కన్నీటి దినములు తీరిన తరువాత, దావీదు ఆమెను తన నగరికి తెప్పించుకొనెను.)
8. దావీదు యెడల దేవుని యొక్క ప్రవర్తన ఏమైయున్నది? దావీదు పాపమునకు దేవునికి కోపము పుట్టెను.)
9. దావీదు యొద్దకు దేవుడు ఎందుకు నాతానును పంపెను?(2 సమూయేలు 12 : 1. అతడు చేసిన పాపమునకు దోషి అని తీర్పు చేయుటకు నాతానుని పంపెను.)
10. దావీదు ఆ కథను వినినప్పడు ఎందుకు కోపముగా ప్రత్యుత్తరమిచ్చెను?(2 సమూయేలు 12 : 5 ,6 దావీదు గొర్రెల కాపరి, ఒక గొర్రె కొరకు ఎటువంటి జాగ్రత్త కలిగియుండవలెనో దావీదు ఎరుగును. అందుకు దావీదు కోపముతో గొర్రె విషయమై అతడు మరణమునకు పాత్రుడని తన స్వంత తీర్పును చెప్పెను.)
11. దావీదు పాపమునకు ఫలితము ఏమైయున్నది? (2 సమూయేలు 12 : 10 - 14. అతని ఇంటి వారికి సదాకాలము యుద్ధము కలుగును, అతనిపై ఆపదలు వచ్చును, అతని భార్యతో వేరొకడు పరుండును, అతనికి పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చును.)
12. దేవుని యొద్ద నుండి వచ్చిన దావీదు జవాబు ఏమిటి? (2 సమూయేలు 12 : 13. దావీదు దేవునికి విరోధముగా పాపము చేసియున్నానని గుర్తించి ఒప్పకొనెను మరియు దేవుడు నీ పాపమును పరిహరించెను అని నాతాను చెప్పెను.)

**చర్చించు ప్రశ్నలు:-**

1. దావీదు వలె, మనము ఎప్పుడు పాపములో పడుదుము? (2 సమూయేలు 11 : 1. ఉద్దేశింపబడియున్న స్థలములో లేకుండా వేరొక స్థలములో ఉండుట ద్వారా పాపములో పడుదుము. యేసుక్రీస్తు లో సహవాసము లేనప్పడు పాపము కలిగియుందుము.)
2. మన జీవితములలో పాపము ఎట్లు విస్తరించును?(దావీదు వలె, ఇది ఆలోచనలు లేక చూపుతో ప్రారంభమగును. పాపము చర్యలు మరియు ప్రవర్తన త్వరితముగా ఆశను కలుగజేయును. దేవుని వాక్యముతో పోరాడకుండా ఆశలను అనుమతించుచున్నాము.) (మత్తయి 5 : 27 - 30)
3. మనము పాపమును విడిచిపెట్టు బదులుగా ఎంత కాలము పాపమును వెంబడించెదవు? (2 సమూయేలు 11 : 2 - 4. మనము దావీదు వలె, మన జీవితములను దేవుని అధికారము క్రింద అప్పగింపకుండా, మనలను నాశనము చేయు చెడు ప్రవర్తన మరియు స్వంత ఆలోచనలను అనుమతించుచున్నాము.)
4. మన జీవితములలో వ్యభిచారము మరియు శరీరాశల పాపము నుండి మనకు మనమే రక్షించుకొను మార్గములు ఏమైయున్నవి?(1 థెస్సలొనీక 4 : 3 - 8 )
5. మనము పాపము చేసినప్పడు, దేవుని బిడ్డలముగా మన ప్రత్యుత్తరము ఏమిటి?(చెడు ప్రేరణ నుండి పారిపోవలెను. మంచి మార్గమునకు త్రిప్పకొనవలెను)
6. మన జీవితములలో ప్రతి సమయమున పాపము యొక్క ఫలితము ఏమిటి?(పాపము ఎక్కువగా పాపములోనికి ఈడ్చుకొనిపోవును. భూమి మీద నాశనము మరియు మరణము ప్రతిసమయములలో శరీరకమైన ఫలితమును చూపదు గాని ఇది నిజమైన ఆత్మీయ ఫలితమును చూపును.)
7. విశ్వాసఘాతకుడైన వివాహబంధము గురించి మనము ఏమి నేర్చుకొందుము? మోసము కలిగియున్న వివాహ సంబంధము పాపము రహస్యముగా చేయునది దేవుడు ఎరిగియున్నాడు కావున ఆయనకు జవాబు చెప్పవలెను.)(1 కొరింథీ 6 : 15 - 20)
8. మన పాపములను ఎవరు ఎరిగియున్నారు? మన జీవితమునకు ఎట్లు ప్రభావితం చేయును?(మన పాపములన్నియు దేవుడు ఎరిగియున్నాడు. ఆయన యెదుట తెరచియుంచిన పుస్తకమువలె మన జీవితములు అగుపడును. మనము పరిశుద్ధముగా జీవింపవలెను కావున ఆయన మన జీవితములను ఎరిగియున్నాడని తలంచుకొనుచు భయభక్తితో జీవింపవలెను మరియు మన క్రియలకు జవాబుదారియై ఉన్నాము.)
9. జవాబుదారియై ప్రజలతో సంబంధము కలిగి యుండుట ఎట్లు?
10. దేవుడు దావీదు యొద్దకు ప్రవక్తయైన నాతానుని పంపుటలో ఏమి గ్రహింపగలము?(2 సమూయేలు 12 : 1. దేవుడు మన యెడల కృపగలవాడు మరియు కనికరము గలవాడు దావీదు పాపము చేసినప్పడు ఆయన మార్గములోనికి దావీదును నడిపించుటకు నాతాను ప్రవక్తను పంపెను.)

11. ఆయన మాట యొక్క శక్తిని ఎట్లు చూచియున్నాము? (2 సమూయేలు 12 : 1 - 6, 13. నాతాను అతని పాపము గురించి నమ్మకమైన కథను చెప్పిన తరువాత దావీదు కోపగించుకొని ఆ మనుష్యుడు తనే అని గ్రహించినప్పడు, తన పాపమును ఒప్పకొనెను.)
12. పాపములను క్షమించుటకు దేవుని యొక్క దయ గురించి ఏమి గ్రహింపగలము? (2 సమూయేలు 12 : 13. దావీదును క్షమించుటకు దేవుడు ఇష్టపడియున్నాడు. అదేవిధముగా ఆయన యెదుట మన పాపములను ఒప్పకొనినప్పడు క్షమించుటకు సమర్థుడు మరియు అపారమైన ప్రేమను కలిగియున్నాడు.)
13. దేవుని నుండి క్షమాపణ కలిగియున్న తరువాత పాపము యొక్క ఫలితము ఏమిటి? (2 సమూయేలు 12 : 13 - 14. దేవుడు మన పాపములను క్షమించి అవినీతి క్రియలను శుద్ధీకరించినప్పటికి, మన జీవితములలో పాపము యొక్క ఫలితమును పొందవలెను.)(సామెతలు 6 : 23 - 29).
14. దాంపత్య జీవితమును ఎట్లు కలిగి యుండవలెను? (భార్య భర్తలు ప్రేమను ఒకరినొకరు తెలుపుకొనుటకు సమయమును కలిగియుండవలెను. ప్రతిరోజు ఇద్దరు కలసి ప్రార్థింపవలెను.)
15. వివాహము అనునది క్రీస్తునకు మనకు ఎట్లు ఉద్ధేశింపబడినది? (మనము పెండ్లి కుమారునికి (యేసు)అపనమ్మకము కలిగియున్నాము. ఆయనతో మనము కలిగియున్న నిబంధన సంబంధమును జ్ఞాపకము చేసికొనవలెను. ఆయన వరుడు, సంఘము (విశ్వాసులు వధువు, కావున పెండ్లికుమారునకు నమ్మకముగా ఉండవలెను.)

## 63. పరిచారికుడిగా జీవించు

## యేసు శిష్యుల పాదములను కడుగుట.

## యోహాను 13 : 1 - 17

**యోహాను 13 : 1 - 17**

1. తాను ఈ లోకము నుండి తండ్రియొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు పస్కా పండుగకు ముందే యెరిగిన వాడై లోకములో నున్న తనవారిని ప్రేమించి వారిని అంతము వరకు ప్రేమించెను.
2. వారు భోజనము చేయుచుండగా ఆయన అప్పగింపవలెనని సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఇంతకు ముందు ఆలోచన పుట్టించియుండెను గనుక
3. తండ్రి తన చేతికి సమస్తము అప్పగించెననియు, తాను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్లవలసియున్నదనియు యేసు ఎరిగి
4. భోజన పంక్తిలో నుండి లేచి తనపై వస్త్రము అవతల పెట్టి వేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను.
5. అంతట పళ్లెములో నీళ్లు పోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొని యున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను.
6. ఇట్లు చేయుచు ఆయన సీమోను పేతురునొద్దకు వచ్చినప్పుడు అతడు ప్రభువా, నీవు నా పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను.
7. అందుకు యేసు - నేను చేయుచున్నది ఇప్పడు నీకు తెలియదు గాని ఇక మీదట తెలిసికొందువని అతనితో చెప్పగా
8. పేతురు - నీవెన్నడును నా పాదములు కడుగరాదని ఆయనతో అనెను. అందుకు యేసు - నేను నిన్ను కడుగనియెడల నాతో నీకు పాలు లేదనెను.
9. సీమోను పేతురు - ప్రభువా, నాపాదములు మాత్రమే గాక నా చేతులు నా తల కూడ కడుగుమని ఆయనతో చెప్పెను.
10. యేసు అతని చూచి స్నానము చేసినవాడు పాదము తప్ప మరేమియు కడుగుకొననక్కరలేదు, అతడు కేవలం పవిత్రుడయ్యెను. మీరును పవిత్రులు కాని మీలో అందరు పవిత్రులు కారనెను.
11. తన్ను అప్పగించువానిని ఎరిగెను గనుక మీలో అందరు పవిత్రులు కారని ఆయన చెప్పెను.
12. వారి పాదములు కడిగి తన పై వస్త్రము వేసికొనిన తరువాత ఆయన మరల కూర్చుండి - నేను మీకు చేసిన పని మీకు తెలిసినదా?
13. బోధకుడనియు, ప్రభువు అనియు మీరు నన్ను పిలుచుచున్నారు; నేను బోధకుడను, ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే.
14. కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే.
15. నేను మీకు చేసిన ప్రకారం మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈ లాగు చేసితిని.
16. దాసుడు తన యజమాని కంటె గొప్పవాడు కాడని పంపబడినవాడు తన్ను పంపిన వాని కంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పచున్నాను.
17. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు.

## 63. పరిచారికుడిగా జీవించు

## యోహాను 13 : 1 - 17

**పరిచయం**: (INTRODUCTION) :- మన జీవితములలో పరిచారకుడు కలిగియున్న ఆత్మను అవలంబించుటకు మనకు కష్టతరమైయున్నది, ఎందుకనగా మన పాపకరమైన శరీరములను స్వప్రయోజనములను మరియు గర్వముతో నిండియున్నది. ఏదైనప్పటికి దేవుడు మన యెడల ప్రత్యేకమైన పిలుపును కలిగియున్నాడు, ఎవరైనను గొప్పవాడైయుండాలని కోరినయెడల అతడు అన్నింటిలో పరిచర్యచేయువానిగా మార్పు నొందవలెనని యేసు చెప్పెను. మన వలె మన పొరుగువారిని ప్రేమించుటకు దేవుడు మనలను పిలుచుచున్నాడు ఇలా చేయుట ద్వారా క్రీస్తు మాదిరిని చూపించుచున్నాము. ఆయన దాసుని స్వరూపము ధరించుకొని, మనలను పాపము నుండి విడుపించుటకు సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై మనకు పరిచర్య చేసెను, ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో చెప్పబడెను. కావున ఇప్పటి నుండి దేవుని కృప ద్వారా నిరీక్షణ మరియు క్షమాపణ కలిగి ఇతరులకు పరిచర్య చేయుదుము.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

ఇతరుల పట్ల ఆయన ప్రేమ మనకు అనుగ్రహించునట్లు ప్రార్థింపవలెను, మరియు ప్రజలు కలిగియున్న ముఖ్య అవసరతలను గ్రహించుట.

**క్రియలు:-**

మన కనుల యెదుట వారి అభివృద్ధిని చూడవలెను మరియు మన కంటె ఇతరుల గురించి ఆలోచించుట.

నీ వలె నీ పొరుగు వారిని ప్రేమించుట.

**చర్యలు:-**

ఇతరులకు పరిచర్య చేయవలెను ఎందుకనగా మొదట యేసుక్రీస్తు పరిచర్య చేసెను.

ప్రేమ మాటల ద్వారా కాదు గాని క్రియల ద్వారా చూపవలెను.

**కంఠత వాక్యములు:-**

**మత్తయి 23 : 12**:- "తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును, తన్ను తాను తగ్గించు కొనువాడు హెచ్చింపబడును".

**ఫిలిప్పీ 2 : 3 - 4 :-** "మీరు ఏకమనస్కులగునట్లుగా ఏక ప్రేమకలిగి,ఏక భావముగలవారుగా ఉండి, ఒక్క దానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి, కక్షచేతనైనను వృధాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుకొనుడి".

**మరికొన్ని వాక్యభాగములు:-**

మత్తయి 18 : 1 - 4, 23 : 1 - 12, మార్కు 10 : 45, లూకా 22 : 26 - 27, ఎఫెసీ 4 : 2, ఫిలిప్పీ 2 : 3 - 11, కొలస్స 3 ఎ 23 - 24, 1 పేతురు 5 : 5 - 6.

**కథలోని ప్రశ్నలు:-**

1. శిష్యుల పాదములను కడుగుటలో యేసు యొక్క ముఖ్యఉద్దేశము ఏమిటి ? (యోహాను 13 : 1 , ఆయన శిష్యులకు అపారమైన ప్రేమను చూపుటకు తృష్ణగొనియున్నాడు. మరియు పరిచర్యలో తగ్గింపు జీవితమును తెలియచేయుచున్నాడు.)
2. ఆయన యొక్క అపారమైన ప్రేమ ఏమైయున్నది?(యోహాను 13 : 1 . తువాలు మరియు నీరు కంటె , యేసు శిష్యుల పాదమును కడుగుటకు తెలుపుచున్నది. వారి హృదయమునకు మురికియైయున్న పాపము కలిగియున్నది.)
3. ప్రభు రాత్రి భోజనమునకు మరియు పస్కా పండుగ యొక్క భావము ఏమైయున్నది?(యోహాను 13 : 1 ఇశ్రాయేలీయులు పశువును వధించి పశువు యొక్క రక్తమును ఇంటి ద్వారమునకు పూయవలెను ఎందుకనగా ఇశ్రాయేలీయుల ఇంటి మీదకు మరణము యొక్క దూత వచ్చినప్పడు ద్వారమునకు పూయబడిన రక్తమును చూచినప్పడు దాటిపోవును. అదేవిధముగా యేసుక్రీస్తు పస్కా పండుగకు వధింపబడిన గొర్రెపిల్లగా మారెను. ఏదైతే మరణము నుండి మనలను రక్షించునో ఆ రక్తము మన జీవితముల యొక్క ద్వారము మీద చిందింపబడెను. ఇది ఆయన యొక్క అపారమైన ప్రేమయైయున్నది.
4. యేసు క్రీస్తు శిష్యులకు తన తండ్రి గురించి ఏమి చెప్పెను?(యోహాను 13 : 3 తండ్రి తన చేతికి సమస్తమును అప్పగించెననియు, నేను దేవుని యొద్ద నుండి వచ్చియున్నాను, దేవుని యొద్దకు వెళ్లవలసియున్నదని చెప్పెను.)
5. యేసు సర్వాధికారము కలిగి యున్నప్పటికి, ఆయన శిష్యులకు అపారమైన ప్రేమను చూపుటకు కలిగియున్న ఉద్దేశ్యము ఏమిటి?(యోహాను13 : 4 - 5 యేసు శిష్యుల పాదములను కడుగుటకు పళ్లెము మరియు తువాలు తీసికొనెను. ఇది ఒక పరిచారికుని యొక్క పాత్రను ఉద్దేశించును.)
6. యేసు పేతురు పాదములను కడుగుటను చూచి ఎందుకు ఆశ్చర్యముగా ప్రత్యుత్తరము ఇచ్చెను?(యోహాను 13 : 6 ఎందుకనగా పేతురు యేసుక్రీస్తు పాదములను కడుగవలెను కావున ఆశ్చర్యపోయెను.)
7. ఎందుకు యేసు నాతో పాలులేదనెను?(యోహాను 13 : 8 మనము నిశ్చయముగా సేవకుని యొక్క పాత్రవలె జీవించుచు నేర్చుకొనెవలెను, ఇది పరిచారికుని మార్గమైయున్నది. ఇది మనలను యేసుతో ఐక్యపరచును.)
8. ఇస్కరియోతు యూదా ఆయనను అప్పగించునని ఎరిగియున్నను ఎందుకు యూదా పాదములను కడిగెను?(యోహాను 13 : 10 - 11, తన్ను అప్పగించువారి పాదములను కడుగుట ద్వారా అపారమైన ప్రేమ బయలుపడెను.)
9. యేసు క్రీస్తు శిష్యులకు ఈ ఉదాహరణను ఎందుకు కనుపరచెను? (యోహాను 13 : 13 వేరొకని కంటె అధికమైన వారుఎవ్వరూ లేరు గాని ప్రతి ఒక్కరు పరిచారికులైయున్నారు.)
10. యేసు వారి పాదములను కడిగిన తరువాత శిష్యులకు ఏమి ఆజ్ఞాపించెను?(యోహాను 13 : 14 మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలెను.)
11. యేసుక్రీస్తు శిష్యులకు కనుపరచినది ఏమిటి?(యోహాను 13 : 15 ఆయన చేసియున్నది మనము చేయవలెనని మనకు ఒక మాదిరిని చూపెను.)
12. ఆయన ఆజ్ఞలకు విధేయత కలిగియున్న యెడల ఫలితము ఏమిటి?(యోహాను 13 : 17 నీవు విధేయత కలిగి పరిచర్య చేసిన యెడల దీవింపబడుదువు.)

**చర్చించు ప్రశ్నలు:-**

1. మనము ప్రజల పాదములను కడుగుట ఎట్లు? (యోహాను 13 : 1 వారి జీవితములలో అవసరతలను ఎరిగి సహాయము చేయుట ద్వారా కడుగవచ్చును.)
2. యేసు యొక్క అపారమైన ప్రేమను మనము ప్రజలకు ఎట్లు చూపగలము? ( యోహాను 13 : 1 ప్రజలకు సేవచేయు మార్గములు అనేకములు, మనము ప్రజల అవసరతలను ఎరిగి సహాయము చేయవలెను. దీని వెనుక యేసు యొక్క అపారమైన ప్రేమ దాగియున్నది. మన శత్రువులను ప్రేమించుటే, ఆయనను ప్రేమించుట, మనము త్యాగము చేయుట ద్వారా వారికి యేసు యొక్క అపారమైన ప్రేమను చూపగలము.)
3. పస్కా గొఱ్ఱె పిల్లగా కలిగియున్న యేసుక్రీస్తు యొక్క భావము ఏమిటి? (యోహాను 13 : 1 మనము మరణ భయము కలిగియుండలేదు. ఎందుకనగా యేసుక్రీస్తు సిలువలో రక్తము చిందించి మనలను పాపము నుండి రక్షించెను.)
4. మనము అధికారములో ఉన్న యెడల ఈ పాఠము ద్వారా మనము ఏమి గ్రహింపగలము? (యోహాను 13 : 3 - 5, 13 - 14. మన పరిచారికుడు యేసుక్రీస్తు, అదేమనగా మనము ప్రతిఒక్కరికి పరిచారికులము.)(మార్కు 10 : 45)
5. పరిచర్య చేయు సమయములో ఎటువంటి అనుభూతి కలుగును? పేతురు వలె ప్రత్యుత్తరమిచ్చెదవా?(యోహాను 13 : 6 - 9 పరిచర్య చేయు సమయములో మనలను ప్రత్యేకముగా చూచునప్పుడు పరిచర్య చేయుటకు భయము లేక చిన్నతనముగా ఉండవచ్చును. కావున మనము కలిగియున్న చిన్నతనము లేక గర్వమును విడిచిపెట్టుట సాధ్యమగును. మనము పరిచర్య చేయుటకు ఆశ కలిగియుండవలెను.
6. పరిచర్య ఎవరు చేయవలెను? (ప్రతిఒక్కరూ చేయవలెను, నీవు దీనస్థితి కలిగియుండవచ్చునేమో గాని ఏ స్థితి అయినను ఎవరైతే ఆయన శిష్యులుగా జీవించుచు పరిచారికుని యొక్క పాత్రను కలిగియుందురో వారందరిని యేసు పిలుచుచున్నాడు.)
7. మనము సేవ చేయువారికి ఏదైనీ అర్హతలు కలిగియుండవలెనా? ఎటువంటి సమస్యలు ఎదుర్కొనెదము?(యోహాను 13 : 6 - 11. మనలను ద్వేషించువారు లేక సేవను నిరాకరించుటకు అనేకమైన ప్రజలు ప్రయత్నించుదురు అయినను మనము పరిచర్యను కలిగియుండవలెను. మన ద్వార పరిచర్యను పొందువారికి ఎటువంటి అర్హతలు అవసరములేదు.)
8. ఎవరి కొరకు మాదిరిగా మనము జీవించుచున్నాము?
9. పరిచర్య చేయుటకు నీ ప్రవర్తన ఎలా ఉన్నది?(మత్తయి 23 : 1 - 12)
10. నీవు పరిచర్య చేయుటకు ఆశ కలిగియున్నప్పుడు, నీ జీవితములో తెలుపబడిన మంచి గుణము ఏమైయున్నది?
11. పరిచర్య చేయువారికి ఫలితము ఏమిటి? (యోహాను 13 : 17. మనము పరిచర్య చేసిన యెడల దీవింపబడుదుము అని దేవుడు వాగ్దానము చేసెను. ఆశీర్వాదము అనగా పరలోకమందున్న తండ్రి యొక్క పరిచర్య చేయుచు క్రీస్తు పోలికిగా జీవించుటయే ఆశీర్వాదము.)
12. దేవుడు మనలను నియమించిన ప్రాంతములో ఎట్లు పరిచర్య చేయుదుము.

## 64. ద్విమనస్సు

## అహజ్యా రాజు.

## 11 రాజులు 1 : 1 - 17

**11 రాజులు 1 : 1 - 17**

1. అహాబు మరణమైన తరువాత మోయాబీయులు ఇశ్రాయేలు వారి మీద తిరగబడిరి.
2. అహజ్యా షోమ్రోనులో నున్న తన మేడగది కిటికీలోనుండి క్రిందపడి రోగియై - మీరు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్దకు పోయి ఈ వ్యాధి పోగొట్టుకొని నేను స్వస్థ పడుదునో లేదో విచారించుడని దూతలను పంపగా
3. యెహోవా దూత తిష్బీయుడైన ఏలీయాతో ఈలాగు సెలవిచ్చెను. నీవు లేచి షోమ్రోనురాజు పంపిన దూతలను ఎదుర్కొనబోయి యిట్లనుము- ఇశ్రాయేలువారిలో దేవుడన్న వాడు లేడనుకొని ఎక్రోను దేవతయైన బయల్జెబూబునొద్ద మీరు విచారించబోవుచున్నారా?
4. కాగా యెహోవా సెలవిచ్చునదేమనగా - నీ వెక్కిన మంచము మీదనుండి దిగి రాకుండా నీవు నిశ్చయముగా మరణమవుదువు అని ఏలియా వారితో చెప్పి వెళ్లిపోయెను.
5. తరువాత ఆ దూతలు రాజునొద్దకు వచ్చిరి- మీ రెందుకు తిరిగి వచ్చితిరని అతడు వారిని అడగగా
6. వారు - ఒక మనుష్యుడు మాకు ఎదురుపడి - మిమ్మును పంపిన రాజునొద్దకు తిరిగిపోయి అతనికి ఈ సంగతి తెలియజేయుడి - యెహోవా సెలవిచ్చినదేమనగా - ఇశ్రాయేలులో దేవుడన్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్ద విచారణ చేయుటకు నీవు దూతలను పంపుచున్నావే, నీవెక్కిన మంచము మీద నుండి దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని అతడు పలికెనని వారు చెప్పగా
7. మిమ్మును ఎదుర్కొన వచ్చి యీ మాట చెప్పిన వాడు ఎలాంటివాడని రాజు అడిగెను.
8. అందుకు వారు - అతడు గొంగళి ధరించుకొని నడుమునకు తోలు దట్టి కట్టుకొనినవాడని ప్రత్యుత్తరముగా చెప్పగా - ఆ మనుష్యుడు తిష్బీయుడైన ఏలీయా అని అతడు చెప్పెను.
9. వెంటనే రాజు ఏబదిమందికి అధిపతియైన యొకనిని వాని యేబదిమందితో కూడ ఏలియా యొద్దకు పంపెను. అతడు కొండమీద కూర్చుని యుండగా అధిపతి యొక్క అతని సమీపమునకు పోయి - దైవజనుడా, నీవు దిగిరావలెనని రాజు ఆజ్ఞాపించుచున్నాడనెను.
10. అందుకు ఏలియా - నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశము నుండి దిగివచ్చి నిన్ను యేబదిమందిని దహించుచును గాక అని యేబదిమందికి అధిపతియైన వానితో చెప్పగా, అగ్ని ఆకాశము నుండి దిగి వానిని వాని యేబదిమందిని దహించెను.
11. మరల రాజు ఏబదిమంది మీద అధిపతియైన మరియొకనిని వాని యేబదిమందితో కూడ పంపగా వీడు వచ్చి - దైవజనుడా త్వరగా దిగి రమ్మని రాజు ఆజ్ఞాపించుచున్నాడనెను.
12. అందుకు ఏలియా - నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశము నుండి దిగి నిన్ను నీ యేబదిమందిని దహించునుగాక అని చెప్పగా, ఆకాశం నుండి దేవుని అగ్ని దిగి వానిని వాని యేబది మందిని దహించెను.

13. ఇంకను రాజు యేబదిమందికి అధిపతియైన యొకరిని వాని ఏబదిమందితో కూడా పంపగా ఏబదిమంది మీద అధిపతి యైన ఆ మూడవవాడు వచ్చి ఏలియా యెదుట మోకాళ్లూని - దైవజనుడా, దయ చేసి నాప్రాణమును నీవాసులైన ఈ యేబది మంది ప్రాణమును నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్ము.

14. చిత్తగించుము; ఆకాశము నుండి అగ్ని దిగి వెనుకటి పంచదశాధిపతులను ఇద్దరిని వాని వాని యేబది మందితో కూడా దహించెను. అయితే నా ప్రాణము నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్మని మనవి చేయగా

15. యెహోవా దూత - వానికి భయపడక వానితో కూడ దిగిపొమ్మని ఏలియాకు సెలవిచ్చెను. గనుక అతడు లేచి వానితో కూడ రాజునొద్దకు వచ్చెను.

16. అతడు వచ్చి రాజును చూచి - విచారణ చేయుటకు ఇశ్రాయేలు వారి మధ్య దేవుడన్న వాడు లేడనుకొని నీవు ఎక్రోను దేవతయగు బయల్జెబూబునొద్ద విచారణ చేయుటకై దూతలను పంపితివే నీ వెక్కిన మంచము మీద నుండి దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని చెప్పెను.

17. ఏలియా ద్వారా యెహోవా సెలవిచ్చిన మాటప్రకారం అతడు చనిపోయెను. అతనికి కుమారుడు లేనందున యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యెహోరాము అతనికి మారుగా రాజాయెను.

# 64. ద్వి మనస్సు
## 2 రాజులు 1 : 1 - 17

**పరిచయం**: (INTRODUCTION) :- మనకు అవసరము అయినప్పుడు దేవుని వైపు చూచుదుము గాని తరువాత సమయములలో ఇతరుల దేవతల వైపు తిరుగుదుము. మన జీవితములలో సేవ చేయుటకు ఒక యజమానుని ఎన్నుకోవాలి గాని ఇద్దరు యజమానుల మధ్య ఇటు అటు ఊగకూడదు."ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును" అని యేసు చెప్పెను.(మత్తయి 6 : 24) అహజ్యా తండ్రి అహాబు, తల్లి యెజెబెలు. అహజ్యా వారి తల్లి తండ్రుల వలె ఇతరుల దేవతల వైపు తిరిగెను. ఏలీయా కర్మెలు పర్వతమునకు వచ్చి ద్విమనస్సు కలిగిన ఇశ్రాయేలు జనులందరితో "మీరు ఎంత కాలము రెండు ఆలోచనలు మధ్య ఇటు అటు ఉండెదరు? యెహోవా దేవుడు అయితే అనుసరించుము, బయలు దేవుడు అయితే అనేసరింపుము" అని ఏలీయా చెప్పెను.(1 రాజులు 18 : 21) గాని ఇశ్రాయేలు ప్రజలు ఒక మాటైనను పలుకక పోయిరి. ఇశ్రాయేలీయులు దేవునిని ఎరిగియున్నారు మరియు అహజ్యా ఏలీయాను ఎరిగియున్నాడు. అయినప్పటికి అహజ్యా ప్రత్యుత్తరము కొరకు ఇతర దేవతల వైపు చూచెను.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

మన విశ్వాసము నుండి త్రిప్ప ఇతరుల వైపు లేక దేవుళ్ల వైపు చూడకూడదు. మనము సత్యదేవుని కలిగి యున్నామని తెలిసికొనుట.

ఆయన వాక్యము ద్వారా దేవుని చిత్తమును ఎరుగుట.

**క్రియలు:-**

హృదయమును మరియు ఆత్మను సమర్పించి ఆయనను అనుసరించుచు అన్ని విషయములలో దేవుని విశ్వసించుట.

**చర్యలు:-**

కష్టములలోను సుఖములలోను దేవునిని వెతుకవలెను.

తప్ప దారిలో నడిపించు వారిగా ఉండకూడదు మరియు దేవునిని వెంబడించుటకు నిందలను భరించుటకైనను ధైర్యముగా నిలువవలెను.

**కంఠత వాక్యములు:-**

**1 రాజులు 18 : 21:-** "ఏలియా జనులందరి దగ్గరకు వచ్చి - యెన్నాళ్ల మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరింపుము, బయలు దేవుడైతే వాని ననుసరించుడని ప్రకటన చేయగా, జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక మాటైనను పలుకక పోయిరి".

**మరికొన్ని వాక్యభాగములు:-**

యెహోషువ 24 : 14 - 1, 1 రాజులు 18, సామెతలు 3 : 5 - 6, లూకా 16 : 13

**కథలోని ప్రశ్నలు:-**

1. 2 వ రాజుల గ్రంథము సమస్యల జాబితాలో ఉన్నది. మన జీవితములలో ఏమి సంభవించును? (2 రాజులు 1 : 1 - 2. జీవితములలో ఆహాబు మరణము, మోయాబీయుల తిరుగుబాటు మరియు అహజ్యా రోగము సమస్యలు వంటివి సంభవించును. సమస్యలు కలిగియున్నప్పడు వారు దేవుని సహాయమును ఆశించలేదు.)
2. అహజ్యా రాజు ఏవిధముగా ద్విమనస్సు కలిగియున్నాడు? ( 2 రాజులు 1 : 1 - 2, 9. అహజ్యా రాజు దేవుని ప్రజలను ఏలుచున్నాడు. అహజ్యా సమస్యలతో పోరాడుచున్నప్పడు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు యొద్దకు వెళ్లుటకు నిర్ణయించుకొనెను, ఏలీయా ద్వారా దేవుని నుండి వర్తమానము వినిన తరువాత కూడ ఏలీయాను తీసికొని రమ్మని ఆజ్ఞాపించెను.)
3. ఏలీయా యెహోవా దూతతో కలిగియున్న సంభాషణ ఏమిటి? ( 2 రాజులు 1 : 3 - 4. యెహోవా దూత ఏలీయాతో రాజు సైనికులు నీ యొద్దకు వచ్చెదరు వారి ప్రయాణం యొక్క ముఖ్య ఉద్దేశము రాజు రాగము కలిగి మంచము మీద ఉన్నాడు కలిగియ్ను రోగము నుండి విడుదల పొందలేదు.)
4. అహజ్యా స్వస్థతనొందు విషయమై అడుగక పోయినప్పటికి దేవుడు ఎందుకు జవాబు ఇచ్చెను? ( 2 రాజులు 1 : 4. వర్తమానము ఇచ్చుట దేవుని కృపయైయున్నది, ఇది అహజ్యాకు దేవుని కరుణ పొందుట కొరకు మరియు పశ్చాత్తాపము కలిగి యుండుటకు అవకాశమైయున్నది.)
5. ఏలీయా రాజుతో మరియు వర్తమానికులతో చెప్పిన దేవుని వర్తమానము గురించి గమనించదగినది ఏమిటి ? ( 2 రాజులు 1 : 4, 6,16. ఇది ప్రస్తుత కాలమైయున్నదని ఎలీయా అదే వర్తమానమును పలుమారులు చెప్పెను.)
6. దేవుని కరుణ కొరకు మరియు పశ్చాత్తాపము కలిగి యుండు బదులుగా రాజు ప్రత్యుత్తరము ఏమిటి? ( 2 రాజులు 1 : 7, 8 తన తండ్రి కాలముతో ఏలీయా 450 బయలు ప్రవక్తలను జయించి చంపెననియు, దేవని నుండి కాక ఏలీయా నుండి వచ్చెనని రాజు గ్రహించి, ఏలీయా సహాయము కొరకు లేక పశ్చాత్తాపమునొందు బదులుగా అతనిని బంధించుటకు సైనికులను పంపెను.
7. సైనికులకు ఎదురుపడి చెప్పిన ఏలీయా గురించి రాజు ఎలా ఎరిగియున్నాడని మనము గమనించవచ్చును? ( 2 రాజులు 1 o 8. ఏలీయా ధరించిన గొంగళి వస్త్రము మరియు నడుమునకు తోలుదట్టి బయటకు కనబడు వర్ణన ద్వారా సులభముగా గుర్తింపవచ్చును.)
8. ఎందుకు రాజు ఏలీయాను పట్టుకొనుటకు మూడు పర్యాయములు బృందములను పంపెను? (2 రాజులు 1 : 9 - 15 ఇశ్రాయేలీయుల దేవుడు జీవముగల దేవుడు మరియు సత్యవంతుడు అని గ్రహించక కఠిన హృదయమును కలిగియున్నాడు. కావున కరేలు పర్వతము మీద జరిగిన కార్యమును ఇశ్రాయేలు ప్రజలు మరచిపోయిరని చూపుచున్నది. అక్కడ దేవుని శక్తిని కనుపరచెను.
9. ఏలీయా దేవుని యొక్క మనుష్యుడని మూడవ సేనాధిపతి గ్రహించినట్లు. ఎందుకు ఇద్దరు సేనాధిపతులు గ్రహింపలేదు? ( 2 రాజులు 1 : 9 - 12. రాజు మరియు సేనాధిపతులు ఏలీయాను వారి మాట విను పరిచారికుడు వలె చూచెను. ఏలీయా రాజులకు రాజైయున్న దేవుని పరిచారికుడు మరియు ఆయనను అనుసరించువాడు.)

10. సేనాధిపతులను, సైనికులను చంపుటకు పైనుండి అగ్ని దిగుటకు ముఖ్య ఉద్దేశము ఏమిటి? ( 2 రాజులు 1 : 9 - 12. కర్మెలు పర్వతము మీద దిగిన అగ్ని రాజుకు తిరిగి తెలియజేయుచున్నది. బయలు ప్రవక్తలకు మరియు ఏలీయాకు మధ్య జరిగిన యుద్ధములో దేవుని శక్తిని చూచియున్నారు. సైనికులు ఎరిగియున్నప్పటికి వారు మాటలను గ్రహించనులేదు.)

11. మూడవ సేనాధిపతి ఏలీయా యొద్దకు వచ్చి మాటలాడుటలో వ్యత్యాసము ఏమిటి? (2 రాజులు 1 : 13 - 14. మూడవ సేనాధిపతి విధేయత కలిగియుండి ఏలీయా యెదుట పరిచారికుని వలె మోకాళ్లు వంచెను. ఏలీకు గౌరవమును చూపెను మరియు రాజుకు బదులుగా దేవునికి భయపడవలెనని గ్రహించెను.)

12. తుదకు ఏలీయా రాజు యొద్దకు వెళ్ళుటకు అనుసరించినది ఏమిటి? ( 2 రాజులు 1 : 15. యెహోవా దూత ఏలీయా యొద్దకు వచ్చి రాజు సైనికులతో దిగిపొమ్మని సెలవిచ్చెను. దేవుని మాట చొప్పన నడిచెను.)

13. ఏలీయా రాజు యొద్దకు వచ్చి చెప్పినది ఏమిటి? ( 2 రాజులు 1 : 16. ఏలీయా యెహోవా మాటను నమ్మెను. " నీవు నిశ్చయముగా మరణించెదవు" అని రాజుకు సెలవిచ్చెను.)

14. ఎవరి మాట ప్రకారము అహజ్యా రాజు మరణించెను? ( 2 రాజులు 1 : 17 ఏలీయా ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట ప్రకారము చనిపోయెను.)

**చర్చించు ప్రశ్నలు:-**

1. నీ జీవితములలో అనేక విధములైన సమస్యలు కలిగియున్నప్పుడు నీవు త్వరితముగా ఎవరి వైపు లేక వేటి వైపు చూచెదవు?
2. సలహాకొరకు ఎవరి మాట వినుదుము? ( మనము ప్రసిద్ధిచెందిన లోకసంబంధమైన నాయకుల మాటలను మరియు మన స్వంత ఆలోచనల మాటలను వినుదుము. వాటి బదులుగా ఆయన వాక్యము ద్వారా దేవుని మాటలను వినలేను. మనము దేవుని నుండి దూరముగా జీవించుటకు అనేకమైన చెడుస్వరములు ప్రయత్నించును.)
3. దేవుని దూతగా జీవించుటకు గమనించదగినది ఏమిటి? ( 2 రాజులు 1 : 4. దేవుని దూతగా జీవించుట అనునది కష్టమైయున్నది. ఎందుకనగా నీవు దోషిని అని తీర్పు చేయు వర్తమానము కఠినమైనది. ప్రజలు ఇటువంటివి వినుటకు ఇష్టపడరు.
4. మన జీవితములలో ఏక మనస్సు కలిగియున్న యెడల దేవుడు ఏవిధముగా క్రియచేయును? ( 2 రాజులు 1 : 3 - 4. చరిత్ర ద్వారా ఆయన పనిని, అనేకమైన కథల రూపములతో ఆయన మాటలను మనకు ఇచ్చుచున్నాడు. ఎవరైతే ఆయన వాక్యమును అనుసరించు ప్రవక్తలను మనకు ఇచ్చుచున్నాడు మరియు మన పాపమును గమనించుటకు ఆయన ఆత్మను మనకు ఇచ్చుచున్నాడు.)
5. దేవుని కుమారునిగా లేక కుమార్తెగా ప్రజలు మనలను గుర్తించుచున్నారా? లేక ద్విమనస్సు కలిగిన వ్యక్తి వలె మనలను చూచుచున్నారా ? ( 2 రాజులు 1 : 6 - 8 )
6. దేవుని కొరకు ధైర్యముగా నిలుచుటకు తీసికొనవలసిన కొన్ని మార్గములు ఏమిటి? (ఏలీయా వలె, మనము ప్రపంచములో విగ్రహములకు మరియు ఇతర దేవుళ్లకు వ్యతిరేకముగా నిలుచుట, చెడుకు ప్రభావితం చేసే వ్యక్తుల నుండి దూరముగా ఉండుట మరియు మనము దేవుని పరిచారికులమై ఉండవలెను.)
7. దేవుని విశ్వసించుటకు నీవు కలిగియున్న పరిస్థితులు ఏమిటి?
8. దేవుని మాటలను ఎలా తెలిసికొనుదుము? ( 2 రాజులు 1 : 15 ప్రార్థన మరియు ఆయన వాక్యము ద్వారా దేవుని మాటలను తెలిసికొనుదుము.)
9. మార్పులేని దేవుని వాక్యమును ఎలా తెలియజేయుదుము? (మనము ఎడమ వైపునకు లేక కుడి వైపునకు వెళ్లకుండా దేవుని వాక్యమును నిశ్చయముగా అనుసరింపవలెను.)
10. ఆయన మార్పులేని వాక్కు విషయమై ఏమి గ్రహించితిమి? ( 2 రాజులు 1 : 17. ఆయన చెప్పినవి సంభవించును, ఆయన మాట నమ్మకమైయున్నదని గ్రహించుచున్నాము. ఆయన నమ్మకమైన వాక్కులు మనకు ధైర్యమును ఇచ్చును. ఎందుకనగా మన కొరకు ఆయన వాగ్ధానములు నమ్మకమైనవి.)
11. ద్విమనస్సు అనగానేమి? ( మత్తయి 23 : 27 - 28, యాకోబు 3 : 9 - 12. ద్విమనస్సు అనగా రెండు తలంపులు కలిగి జీవించుట, లేక చెప్పేది ఒకటి చేసేది మరోకటి.)
12. అహజ్యా వలె, ఇతర దేవతల వైపు త్రిప్పటకు మనలను ప్రేరేపించుచున్నవి ఏమిటి?

13. ద్విమనస్సు కలిగిన వారు ఎవరు? ( 1 యోహాను 2 : 15 - 17, యాకోబు 4 : 4. ఎవడైనను లోకముతో స్నేహము కలిగియున్నయెడల వాడు దేవునికి శత్రువు వానిలో దేవుని ప్రేమ ఉండదు.) ఒక వైపు దేవుడు మరొక వైపు లోకము కలిగి ఉన్నవారు.

14. ద్విమనస్సు కలిగి యుండుటకు ప్రేరేపించు వాటితో ఒక క్రైస్తవునిగా నీవు ఎలా ఎదుర్కొనెదవు? (యెహోషువ 24 : 24, 1 రాజులు 18 : 21)

15. ఆదినుండి దేవుని నిశ్చయ మనస్సు యొక్క లక్ష్యము ఏమిటి? ( ఆయన తన ప్రజలతో సంబంధము కలిగి యుండుటకు ఆశ కలిగియున్నాడు. ఆ సంబంధమును ఏర్పరచుటకు యేసు క్రీస్తు సిలువ రక్తముతో మన పాపములను శుద్ధీకరించి దేవుని ఉగ్రత నుండి విడిపించెను.)

## 65.నీతి గల సంపాదన

## అపొస్తలుల 8 : 9 - 25

**అపొస్తలుల 8 : 9 - 25**

9. సీమోనను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీ చేయుచు, తానెవడో యొక గొప్పవాడని చెప్పుకొనుచు, సమరయ జనులను విభ్రాంతి పరచుచుండెను.

10. కొద్దివాడు మొదలుకొని గొప్పవాని, మట్టుకు అందరు దేవుని మహాశక్తి యనబడిన వాడు ఇతడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి.

11. అతడు బహుకాలము గారడీలు చేయుచు వారిని విభ్రాంతా పరచినందున వారతని లక్ష్యపెట్టిరి.

12. అయితే ఫిలిప్ప దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి.

13. అప్పడు సీమోను కూడ నమ్మి బాప్తీస్మము పొంది ఫిలిప్పను ఎడబాయకుండి, సూచిక క్రియలను గొప్ప అద్భుతములను జరుగుట చూచి విభ్రాంతి నొందెను.

14. సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యెహోనును వారి యొద్దకు పంపిరి.

15. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్ధన చేసిరి.

16. అంతకు ముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు. వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రం పొందియుండిరి.

17. అప్పడు పేతురును యోహోనును వారి మీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.

18. అపొస్తులుల చేతులుంచుటవలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని సీమోను చూచి

19. వారి యెదుట ద్రవ్యము పెట్టి - నేనెవని మీద చేతులుంచుదునో వాడు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను.

20. అందుకు పేతురు - నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించు కొందునని తలంచుకొనినందున నీ వెండి నీతో కూడ నశించును గాక.

21. నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులులేవు.

22. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సునొంది ప్రభువును వేడుకొనుము; ఒక వేళ నీ హృదయాలోచన క్షమింపబడవచ్చును.

23. నీవు ఘోర దుష్టత్వములోను దుర్నీతి బంధకములోను ఉన్నట్టు నాకు కనబడుచున్నదని చెప్పెను.

24. అందుకు సీమోను - మీరు చెప్పిన వాటిలో ఏదియు నా మీదికి రాకుండ మీరే నా కొరకు ప్రభువును వేడుకొనుడని చెప్పెను.

25. అంతటవారు సాక్ష్యమిచ్చుచు ప్రభువు వాక్యము బోధించి యెరూషలేమునకు తిరిగి వెళ్లుచు, సమరయుల అనేక గ్రామములలో సువార్త ప్రకటించుచు వచ్చిరి.

# 65. నీతి గల సంపాదన

## అపొ 8 : 9 - 25

**పరిచయం**: (INTRODUCTION) :- సిమోను ఇంద్రజాలము మరియు మంత్ర విద్య సమరయ జనులను ఆశ్చర్యము కలిగించెను, దీనితో సిమోను శక్తి, ధనము మరియు గొప్పతనమును కలిగియుండెను. అదే విధముగా పరిశుద్ధాత్మతో స్వస్థతలు చేయుటకు ప్రయత్నించినప్పుడు పేతురు యొద్ద నుండి కఠినమైన జవాబును పొందెను. ప్రతివ్యక్తి క్రైస్తవ విశ్వాసములో వ్యక్తిగతమైన సంపాదన కొరకు ప్రజలను ఏలుటకు ప్రయత్నము చేయుదుదు. గాని శాశ్వతమైన సంపాదన యేసు ద్వారా మాత్రమే కలుగును. దేవునిలో అతిశయించుటకు మన అవసరతలు మరియు బలహీనతలు తప్ప ఏమియును లేవు. మంత్ర విద్య కలిగిన సిమోను అనేక రకములైన శక్తులను వశపరచుకొనుటకు ఆసక్తి కలిగియున్నాడు. ఆ శక్తి కొరకు మరియు సంపాదన కొరకు అతడు కలిగియున్న తపనను మనము గమనించుచున్నాము.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

సంపూర్ణమైన వరములు మన ప్రయత్నము వలన రాదు గాని తండ్రి యొద్ద నుండి వచ్చునని గ్రహించుట.

దేవుని రాజ్యము కొరకు సత్య సంపదను గ్రహించుట.

**క్రియలు:-**

దేవుని క్రియలలో శక్తి ఉన్నది. ఇది దేవుని మహిమార్థమై వాడబడును. మన మహిమ కొరకు కాదని విశ్వసించుట.

దేవుని నామము హెచ్చింపవలెనని, మనము తగ్గించుకొనవలెనని గ్రహించుట.

**చర్యలు:-**

ఆయన నామము మహిమార్థమై యేసును ప్రచురింపవలెను.

అహంభావము లేక స్వప్రయోజనమును లేకుండా జీవింపవలెను.

**కంఠత వాక్యములు:-**

**యోహాను 3 : 30:-** ఆయన హెచ్చవలసియున్నది, నేను తగ్గవలసియున్నది.

**2 కొరింథీ 10 : 17 - 18 :-** అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను. ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడు గాని తన్ను తానే మెచ్చుకొనువాడు యోగ్యుడు కాడు.

**మరికొన్ని వాక్యభాగములు:-**

మత్తయి 6 : 19 - 29, 23 : 12, యోహాను 3 : 30, 2 కొరింథీ 10 : 17 - 18, 11 : 18 - 30, యాకోబు 4 : 6,10.

**కథలోని ప్రశ్నలు:-**

1. ఫిలిప్ప ఎవరు? (అపో 8 : 9 - 13. ఫిలిప్ప తన పేరు కంటె యేసుని నామమును మరియు దేవుని రాజ్యము గురించి ప్రకటించెను. ఫిలిప్ప ప్రజలను బాప్తిస్మము మరియు విశ్వాసములో నడిపించుచు దేవుని మహిమార్థమై సూచక క్రియలు అద్భుతములు చేసెను.)
2. సీమోను ఫిలిప్పతో ఎలా పోల్చుకొనెను? ( అపో 8 : 9 - 10. సీమోను అనేక దినముల నుండి మంత్ర విద్య మరియు గారడీ చేయుచు నేను గొప్పవాడనని చెప్పకొనుచు ప్రజలను భయపెట్టెను. కావున ప్రజలు ఇతడు దేవుని మహాశక్తి గలవాడని లక్ష్యపెట్టిరి.)
3. ఫిలిప్ప మరియు సీమోనుల మధ్య ఉన్న వ్యత్యాసము ఏమిటి? (అపో 8 : 9 - 13. సీమోను తాను ఏదిచేయకలుగుతాడో అది మాత్రమే చేయుచున్నాడు. ఫిలిప్ప తన స్వంత బలముతో ఏదియును చేయుటలేదు గాని అతడు దేవుని రాజ్యము కొరకు మరియు దేవుని నామమునకు మహిమార్థమై పని చేయుచున్నాడు.)
4. సమరయ వారు దేవుని వాక్యమును అంగీకరించిన తరువాత ఆసక్తిగల విషయము ఏమిటి? (అపో 8 : 14 - 17. అంతకు ముందు సమరయ వారు బాప్తిస్మము పొందిరి గాని పరిశుద్ధాత్మను పొందియుండలేదు. వారు దేవుని వాక్యమును అంగీకరించారని అపొస్తులులు వినిన తరువాత పేతురు, యోహాను వారి యొద్దకు వచ్చి వారి తలలు మీద చేతులుంచి ప్రార్థింపగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.
5. దేవుని పని యున్నది. కావున ఆయన పని కొరకు ప్రజలను ఎలా ఉపయోగించుకొనుము? ( అపొ 8 : 15 - 17 దేవుడు ప్రజలను ఏలాగైనను ఉపయోగించుకొనును. అపొస్తలుల పరిశుద్ధాత్మను వారి అనుమతితో ఉంచుకొనలేదు. అయినప్పటికి దేవుడు వారిని ఉపయోగించుకొనుటకు ఎన్నుకొనెను. ఫిలిప్పల గొప్ప సూచక క్రియలు, అద్భుతములు చేయలేడు గాని దేవుడు అతని ద్వారా గొప్ప క్రియలు, అద్భుతములు చేసెను.)
6. సీమోను యొక్క ఆశ ఏమైయున్నది? ( అపొ 8 : 18 - 19 సీమోను వరములను కొనగలనని అనుకొనెను, దేవుడు ఏలుచున్న దానిని అతడు ఎలవలెనని ఆశకలిగెను. అందుకు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను.)
7. దేవుని వరములను కొరకు ధనమును ఇచ్చుటలో సీమోను స్వభావము ఏమైయున్నది? (అపొ 8 : 8 - 20. దేవుని వరములకు ద్రవ్యము కలిగి యుండెనని సీమోను పరోక్షముగా చెప్పచున్నాడు. పరిమితమైన ఉగ్రతను పొందుకొనెను.)
8. సీమోను అడిగిన తరువాత పేతురు ఎలా నిరాకరించెను?(అపొ 8 : 18 - 20. మనము పరిశుద్ధాత్మను ద్రవ్యముతో పొందినట్లయితే ఇది దేవుని వరము కాదు. పరిచర్య అనునది మానవుని పని కంటె దేవుని యందు హృదయ పూర్వకమైయున్నది. పాప హృదయము దేవుని పనిని చెరుపును.)
9. సీమోను సమస్యకు మార్గము ఏమైయున్నది? (అపొ 8 : 22 - 23. పశ్చాత్తాపము కలిగి దేవునికి ప్రార్థింపవలెను మరియు చెడు తలంపుల కొరకు క్షమాపణ అడుగవలెను. పాపము యొక్క దాస్యము నుండి యేసు క్రీస్తు విడిపించును.)
10. సీమోను ఇంకనూ తన నిరీక్షణ కలిగి యుండెనా ? (అపొ 8 : 24. తన కొరకు ప్రార్ధన చేయుమని పేతురును వేడుకొనెను. ఇది తన నిరీక్షణ కలిగియున్న వినయమును చూపుచున్నది.)
11. పేతురు, యోహానులు ఏమి చేయుదురు? ( అపొ 8 : 25. వారు దేవుని నామమును ప్రచురించుచు ఆయనకు సాక్షులైయున్నారు.)

**<u>చర్చించు ప్రశ్నలు:-</u>**

1. మన స్వంత పనిని ఎలా చేయుదుము? (అపొ 8 : 9. మనము సిమోను వలె, ఇతరులను మన వైపు దృష్టించుటకు మనకు మనమే గొప్పలు చెప్పకొనుచు, అనేకమైన వాటి కొరకు ఆశకలిగియుందుము.)
2. నీ ఆసక్తి దేనిపైయున్నదో నీకు నీవే గమనించుచున్నావా?
3. ఫిలిప్ప వలె, ఆసక్తి కలిగి యుండుటకు, ఆయన నామమును గొప్పచేయుటకు మనలను పిలిచినది ఎవరు? (అపొ 8 : 9, 12 - 13. ప్రజలు దృష్టి మనవైపు ఉండుటవలన మనకు మనమే గొప్పలు చెప్పకొను బదులు ప్రజలను యేసుక్రీస్తు వైపునకు నడిపించుటకు యేసు మనలను పిలిచెను.)
4. ఎవరైతే పరిచర్య చేయువారు వారికి వారే గొప్పలు చెప్పకొను విషయమై ఎందుకు జాగ్రత్త కలిగి యుండవలెను? ( ఎందుకనగా వారు దేవుని వాక్యమును, క్రీస్తును ప్రకటించువారు గాని వారి స్వంత ప్రసిద్ధిని తెలియజేయకూడదు.)
5. దేవుని పనిచేయుటకు ఆయన మనలను ఎలా ఉపయోగించుచుకొనును? (అపొ 8 : 15 - 17. ఫిలిప్ప, పేతురు మరియు యోహానుల వలె, మనము ప్రజలకు జీవముగల దేవుని వాక్యము ప్రకటించుటకు అధికారము కలిగిన వారమైయున్నాము. ఆయన మాట మన జీవితములను మార్చుటకు శక్తివంతమైనది మరియు ఫలవంతమైనది. ఆ వాక్కు ద్వారా మనలను ఉపయోగించును.)
6. దేవుని పరిచర్యలో అభినందించుట మరియు గొప్పలు చెప్పకొనుట పాపమా? ( అపొ 8 : 18 - 19. ఏరూపములోనైనను దేవుని పరిచర్యలో మనము గొప్పలు చెప్పకొనుట కాదు గాని దేవుడు ప్రజలకు చేయుచున్న గొప్ప క్రియలను ప్రకటించుటకు ఉపయోగించుకొనును. నీవు కలిగి యున్న తలంపులను లేక వరములను దేవుడు అనుగ్రహింపవలెను.)
7. మన హృదయములలో కలిగియున్న చెడు తలంపులతో ఎలా ఎదుర్కొన వచ్చును? (అపొ 8 : 21. సియోను వలె, మన హృదయములలో చెడుతనము దాగియున్నది. దీనితో దేవునిని ఎలుటకు ప్రయత్నించెదము. అలాగున ఉండక దేవునితో మనము కలిగియున్న సంబంధము విషయమై మనకు మనమే అతిశయించుచు, దేవునికి స్తుతులు చెల్లింపవలెను. కూడా పాపమునకు బానిసలము.
8. ఏ విషయములలో దేవునికి ప్రార్ధన చేయవలను మరియు మారుమనస్సు పొందవలెను? (అపొ 8 : 22 )
9. మన జీవితములలో దేవుని విలువలను అవమానపరచుటకు ఏ మార్గములైయున్నవి?
10. ధనము యొక్క తుది ఫలితము ఏమిటి? (అపొ 8 : 20 అంతమున జనము నశించును, ధనము నమ్మిన వాడు ధనముతోనే నశించును.)
11. నీ జీవితములో ధనమును నమ్ముట లేక ప్రేమించుట ద్వారా అనుభవించిన సంఘటనలు ఏమిటి?
12. సీమోను మారుమనస్సు పొందుటకు పేతురు ఎందుకు అవకాశము ఇచ్చెను?( అపొ 8 : 21 - 23. అతడు పాపము యొక్క బానిసత్వములో ఉండెను కావున దేవుని యెడల అతని హృదయము సరియైనదిగా లేదు. పేతురు అట్టి విషయమును గ్రహించి సిమోనుకు అవకాశము ఇచ్చెను. మనము క్షమాపణ అడుగుట కొరకు దేవుడు మనకు అవకాశము ఇచ్చును.)

12. సిమోను మారుమనస్సు పొందుటకు పేతురు ఎందుకు అవకాశము ఇచ్చెను?( అపొ 8 : 21 - 23. అతడు పాపము యొక్క బానిసత్వములో ఉండెను కావున దేవుని యెడల అతని హృదయము సరియైనదిగా లేదు. పేతురు అట్టి విషయమును గ్రహించి సీమోనుకు అవకాశము ఇచ్చెను. మనము క్షమాపణ అడుగుట కొరకు దేవుడు మనకు అవకాశము ఇచ్చును.)

13. నీ హృదయము దేనియందు బానిసత్వము కలిగి యుండెను?

14. దేవుని చేత వాడబడుటకు లేక క్షమింపబడుట కొరకు మనము కలిగియున్న నిరీక్షణ ఏమిటి? (అపొ 8 : 24. దేవుని చేత వాడుబడు లేక క్షమింపబడు యొక్క నిరీక్షణ యేసు ద్వారా మాత్రమే కలిగియున్నాము. ఆయనే ఫిలిప్ప ద్వారా అద్భుతములు చేసెను మరియు ప్రజలను విశ్వాసమునకు నడిపించెను. ఆయనే మనము కలిగియున్న పరిశుద్ధాత్మను పేతురు, యోహానుల ద్వారా పంపెను.)

## 66.ధారాళము.

## పేతురు, యోహాను మరియు కుంటివాడు

## అపొస్తలుల కార్యములు 3 : 1 - 19

**అపొస్తలుల కార్యములు 3 : 1 - 19**

1. పగలు మూడు గంటలకు ప్రార్థనకాలమున పేతురును యోహానును దేవాలయమునకు ఎక్కి వెళ్లుచుండగా.
2. పుట్టినది మొదలుకొని కుంటివాడైన యొక మనుష్యుడు మోసికొని పోబడుచుండెను. వాడు దేవాలయములోనికి వెళ్ళువారిని భిక్షమడుగుటకు కొందరు ప్రతిదినము వానిని శృంగారమును దేవాలయపు ద్వారమునొద్ద ఉంచుచు వచ్చిరి.
3. పేతురును యోహానును దేవాలయములో ప్రవేశింపబోవుచున్నప్పుడు వాడు చూచి భిక్షమడుగగా
4. పేతురును యోహానును వానిని తేరి చూచి - మా తట్టు చూడమనిరి.
5. వాడు వారి యొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారి యందు లక్ష్యముంచెను.
6. అంతట పేతురు - వెండి బంగారములు నా యొద్ద లేవు గాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను. నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి
7. వాని కుడి చెయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములను చీలమండలును బలము పొందెను.
8. వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడ దేవాలయములోనికి వెళ్లెను.
9. వాడు నడుచుచు దేవుని స్తుతించుట ప్రజలందరు చూచి
10. శృంగారము దేవాలయపు ద్వారము నొద్ద భిక్షము కొరకు కూర్చుండిన వాడు వీడే అని గుర్తెరిగి వానికి జరిగిన దానిని చూచి విస్మయముతో నిండి పరవశులైరి.
11. వాడు పేతురును యోహానును పట్టుకొని యుండగా, ప్రజలందరు విస్మయమొంది సొలొమోనుదను మంటపములో ఉన్నవారి యొద్దకు గుంపుగా పరుగెత్తివచ్చిరి.
12. పేతురు దీనిని చూచి ప్రజలతో ఇట్లనెను - ఇశ్రాయేలీయులారా, మీరు వీని విషయమై యెందుకు ఆశ్చర్యపడుచున్నారు? మా సొంత శక్తి చేతనైనను భక్తి చేతనైనను నడవను వీనికి బలమిచ్చినట్టుగా మీరెందుకు మా తట్టు తేరి చూచుచున్నారు?
13. అబ్రహాము ఇస్సాకు యాకోబు అను వారి దేవుడు, అనగా మన పితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమ పరచియున్నాడు, మీరాయనను అప్పగించితిరి, పిలాతు ఆయనను విడుదల చేయుటకు నిశ్చయించినప్పుడు మీరు అతని యెదుట ఆయనను నిరాకరించితిరి.
14. మీరు పరిశుద్ధుడగు నీతిమంతుడునైన వానిని నిరాకరించి, నరహంతకుడైన మనుష్యుని మీకు అనుగ్రహింపుమని అడిగితిరి.
15. మీరు జీవాధిపతిని చంపితిరి గాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను; అందుకు మేము సాక్షులము.

16. ఆయన నామమందలి విశ్వాసమువూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగియున్న వీనిని బలపరచెను; ఆయన వలన కలిగిన విశ్వాసమే మీ అందరి యెదుట వీనికి ఈ పూర్ణస్వస్థత కలుగజేసెను.

17. సహోదరులారా, మీరును మీ అధికారులును తెలియక చేసితిరని నాకు తెలియును.

18. అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను.

19. ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును.

## 66. ధారాళము

## అపొస్తలుల 3 : 1 - 19

**పరిచయం**: (INTRODUCTION) :- దేవుడు ధారాళముగా అనుగ్రహించుచున్న వాటిని జాగ్రత్తగా కాపాడుకొనవలెను. దేవుడు కొరకు సృష్టించిన సృష్టిని మనము సృష్టించలేము, గాలిని పీల్చుచున్నాము, సూర్యుని కాంతిని పొందుచున్నాము, మన గుండె కొట్టుకొనుచున్నది, ఇవన్నియు దేవుని బహుమానములు, మనము ఈ లోకమును విడిచినప్పడు దేవుని మాట తప్ప ఇవన్నియు నశించును. మరియు మనము కలిగియున్నవి యేసు అనుగ్రహించెనని గ్రహింపవలెను.

ప్రశ్న ఏమిటి అంటే :- మనము ఏమి పొందవలెను? ఏమి ధృడముగా కలిగియుండవలెను? పరలోకమందున్న తండ్రి మనకు అనేకమైన ఆశీర్వాదములు ఇచ్చెను, కావున మనము దేవునికి ఏమి సమర్పించుచున్నాము ఎందుకనగా దేవుని ప్రేమ మన యెడల ధారాళమైయున్నది. పేతురు, యోహానులు ప్రార్థించుటకు దేవాలయములోనికి వెళ్ళుచున్నప్పడు ఆర్థికముగా సహాయము చేయలేని వారు కుంటిబిక్షగాడిని కలసికొని ధనము కంటె విలువైనది అతనికి ఇచ్చెను. వారి ద్వారా దాతృత్వము నివశించెను. ఆ బహుమానము నుండి అనేకమంది బహుమానములు పొందుకొనెను.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

ఇవ్వటము ద్వారా మనము పొందుకొనెదము. సహాయము చేసిన తరువాత క్రమములో పొందెదము అని గ్రహించుట.

దేవుని మహిమ కొరకు మరియు మనకు మనమే సహాయము చేయు మార్గములను గ్రహించుట.

**క్రియలు:-**

మన జీవితములలో దేవుడు కృప అపరిమితమైయున్నదని ఉత్సాహించుట.

దేవుడు ప్రతి అవసరతలను ఇచ్చుచున్నాడు. అదేవిధముగా ప్రజలు ఇవ్వటము నెరవేర్చినప్పడు, దేవుని మహిమలో ఆనందించుట.

**చర్యలు:-**

మనము చేయుచున్న సహాయమును ధారాళముగా ఇవ్వవలెను.

ప్రతిరోజు సమస్తమును ఇచ్చుచున్న దేవుని నామమును ప్రజలకు ప్రకటించుట, మనము సహాయము చేయు ప్రతివిషయములలో యేసును కనుపరచవలెను.

**కంఠత వాక్యములు:-**

**లూకా 6 : 38** :- " ఇయ్యుడి, అప్పడు మీకియ్యబడును; అణచి, కుదించి దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీరు మరల కొలవబడునని చెప్పెను".

**మరికొన్ని వాక్యభాగములు:-**

కీర్తన 50 : 9 - 12, మార్కు 12 : 41 - 44, లూకా 6 : 38, కొరింథీ 4 : 7, 2 కొరింథీ 9 : 5 - 15, యాకోబు 1 : 27.

**కథలోని ప్రశ్నలు :**

1. పేతురు, యోహోరులు దేవాలయములోనికి ఎందుకు వెళ్లుచుండెను? ( అపా 3 : 1 వారు దేవునిని పూర్ణహృదయముతో ఆరాదించుటకు వెళ్లుచుండెను.)
2. కుంటి వాడు ఎందుకు దేవాలయమునకు వెళ్ళుచుండెను? ( అపా 3 : 2 అతడు నడువలేడు, పనిచేయలేడు అయినప్పటికి ప్రజల యొద్దనుండి ధనమును పొందుటకొరకు వెళ్ళుచుండెను.)
3. బిక్షగాడి ప్రక్కనుండి వెళ్ళు వారు ఎలా చూచెను? ( అపా 3 : 2 వారు ఒక బిక్షగాడిగా ఇతరుల మీద ఆధారపడు వానిగా చూచెను.)
4. పేతురు, యోహానులు అతనిని ఎలా చూచెను? ( అపా 3 : 4 - 7 వారు అతనిని దేవుని చేత సృష్టింపబడిన వ్యక్తిగా చూచెను. అతడు స్వస్థత పొందుటకు విశ్వాసము కలిగి యుండెనని గ్రహించెను.)
5. పేతురు, యోహానులు అతడు ఏమి పొందియుండెను?( అపా 3 : 6. జీవితములను మలుపు త్రిప్పు స్వస్థపరచు వరము ద్వారా అతడు స్వస్థతను పొందెను మరియు యేసు నామములో కలిగియున్న శక్తిని అతడు పొందెను.
6. అతడు స్వస్థత పొందిన తరువాత ఏమి చేసెను? ( అపా 3 : 7 - 8. అతడు నడుచుచు, గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడ మందిరములోనికి వెళ్లెను. అతడు కలిగియున్న దానిని బట్టి దేవుని స్తుతించుచున్నాడు. దీని ద్వారా దేవుని నామమునకు మహిమ కలిగెను. పేతురు యోహానులు యేసు క్రీస్తు గురించి ప్రజలందరికి ప్రకటించుటకు అవకాశము కలిగెను. మరియు అతని స్వస్థత ప్రతిఒక్కరి యెదుట సాక్ష్యమును కలిగియుండెను.)
7. యేసు క్రీస్తు అతనిని ఎందుకు స్వస్థపరచెను? ( అపా 3 : 7. మానవుడు స్వస్థత కలిగినప్పడు దేవునిని స్తుతించును. ఈ స్వస్థత ప్రజలకు ఆశ్చర్యము కలిగించెను మరియు దేవుని శక్తి గురించిన సాక్ష్యము విస్తారముగా వినబడెను.
8. ఈ పాఠములో ప్రత్యేకముగా కనిపించు వ్యత్యాసము ఏమిటి? ( పేతురు, యోహానుల యొద్ద ధనములేదు గాని వెలలేనిది ఇచ్చెను. బిక్షగాడు ధనమును అడిగెను గాని యేసును పొందుకొనెను. అతడు నడువలేడు గంతులు వేయలేడు గాని సాధారణముగా నడుచుచు ప్రజల యెదుట నిలబడెను.)
9. పేతురు వర్తమానము యొక్క ఉద్దేశము ఏమిటి? ( అపా 3 : 12 - 19. పేతురు వర్తమానము యేసును విశ్వశింపవలెనని, మీ పాపముల కొరకు పాశ్చాత్తాపము కలిగియుండ వలెనని చెప్పెను.
10. పేతురు ధారాళముతో కలిగియున్న దానిని ఇచ్చెను. కావున మనకు కలిగియున్న వర్తమానము ఏమిటి? ( అపా 3 : 12 - 19. తండ్రి తన అద్వితీయ కుమారుని మనకు అనుగ్రహించెను. కావున మనము పాపక్షమాపణ పొందియున్నాము. యేసు తన జీవితమును అర్పించి మరణము నుండి తిరిగి లెచెను. మనము పశ్చాత్తాపము కలిగి దేవుని వైపునకు తిరిగిన యెడల మన పాపములను శుద్దీకరించును.

**<u>చర్చించు ప్రశ్నలు :</u>**

1. పేతురు, యోహానుల వలె క్రీస్తు కొరకు మన జీవితములను ఎలా అర్పింపవలెను ? (అపొ 3 : 1. మనకు ప్రతిరోజు కలుగు సమస్యలతో ప్రార్థన, వాక్యము మరియు ఆరాధన ద్వారా యేసును తెలిసికొనుచు మన హృదయములను అర్పింపవలెను.)
2. మనము కుంటి వాడిని ఎలా ఇష్టపడుదమా ? ( అపొ 3 : 2 మనము కుంటి వాడిని ఇష్టపడము ఎందుకనగా మనము ప్రజలపై ఆధారము కలిగియుండుదుము, మనము సహాయము చేయుట కంటె మన కొరకు ఎక్కువగా ఉంటాయి కావున కుంటి వాడిని ఎలా ప్రేమించుదుము.)
3. పేతురు, యోహానుల వలె మనము ఎట్లు ఉండెదము? ( అపొ 3 : 3 - 7, మన ప్రక్కన ఉన్న వాని ఆత్మీయ అవసరతలను మరియు శారీరకమైన అవసరతలను తెలిసికొనుటకు ఆసక్తి కలిగియుండవలెను. దేవుడు సృష్టించిన ప్రజలు వలె మనము చూడవలెను.)
4. మనము ఇతరులకు సహాయము చేయుటకు దేవుడు మనకు ఇచ్చినది ఏమిటి? ( అపొ 3 : 8. మనము కలిగియున్న దానితోనే సహాయము చేయవలెను, మన జీవితములలో కలిగిన సాక్ష్యము మరియు వాక్యము ద్వారా ప్రజలకు యేసు గురించి ప్రకటించవలెను.
5. ధారాళము మనకు ఏమి ఇచ్చును ? ( అపొ 3 : 6 - 8. మన అవసరతలు దేవుడు అనుగ్రహించునని విశ్వాసమును కలిగించును. సమస్తమును దేవునికి అప్పగించుచు ప్రజల యెడల ప్రేమను కలిగించును.)
6. మనము పరిశుద్ధాత్మలో ఎలా జీవింపవలెను? దేవుని వాక్యమును ధ్యానించుట ప్రార్థనలో సమయము గడుపవలెను. ఆయన చిత్తమును తెలిసికొనుచు సహవాసము కలిగియుండవలెను.)
7. దేవుడు మనకు అనుగ్రహించిన వాటి కొరకు ఎలా మహిమ చెల్లింపవలెను? (అపొ 3 : 8. మనము కలిగియున్నవన్నియు దేవుడు ఇచ్చెనని గ్రహించి ఆయనను స్తుతించుచు ప్రజలకు దేవుని గొప్పతనమును ప్రకటింపవలెను.)
8. ప్రజలు మనకు కృతజ్ఞతలు, ఘనత చెల్లించుటకు ప్రయత్నించినప్పుడు ఎలా ప్రత్యుత్తరము ఇవ్వవలెను? (అపొ 3 : 12 - 19. ఇది దేవుడు చేసిన కార్యము, ఆయన ప్రణాళిక ప్రకారము చేసెను కావున మహిమ, ఘనత చెల్లును గాక అని చెప్పవలెను.
9. సహాయము చేయుట కొరకు నీవు దేవుని ఔదార్యము గల మనస్సును కలిగి యున్నావా? ( అపొ 3 : 13 - 16)
10. దేవుని ధారాళము నీకు ఎలా ఆశ్చర్యము కలిగించెను?

## <u>67.ఆశానిగ్రహము.</u>

## <u>మోసెపు మరియు పాతీఫరను భార్య</u>

## <u>ఆదికాండము 39 : 1 - 23</u>

**<u>ఆదికాండము 39 : 1 - 23.</u>**

1. యోసేపును ఐగుప్తునకు తీసికొని వచ్చినప్పడు ఫరో యొక్క ఉద్యోగస్థుడును రాజసంరక్షక సేనాధిపతియుడైన పోతీఫరనునొక ఐగుప్తీయుడు, అక్కడికి అతని తీసికొని వచ్చిన ఇష్మాయేలీయులవద్దనతని కొనెను.
2. యెహోవా యోసేపునకు తోడైయుండెను కనుక అతడు వర్ధిల్లుచు తన యజమానుడగు ఆ ఐగుప్తీయుని యింటనుండెను.
3. యెహోవా అతనికి తోడై యుండెననియు, అతడు చేసినదంతయు అతని చేతిలో యెహోవా సఫలము చేసెననియు అతని యజమానుడు చూచినప్పడు
4. యోసేపు మీద అతనికి కటాక్షము కలిగెను గనుక అతని యొద్ద పరిచర్య చేయువాడాయెను. మరియు అతడు తన యింటి మీద విచారణ కర్తగా అతని నియమించి తనకు కలిగిన దంతయు అతని చేతికప్పగించెను.
5. అతడు తన యింటి మీదను తనకు కలిగినదంతటి మీదను అతని విచారణ కర్తగా నియమించిన కాలము మొదలుకొని యెహోవా యోసేపు నిమిత్తము ఆ ఐగుప్తీయుని యింటిని ఆశీర్వదించెను. యెహోవా ఆశీర్వాదము ఇంటిలోనేమి పొలములోనేమి అతనికి కలిగిన సమస్తము మీదను ఉండెను.
6. అతడు తనకు కలిగిన దంతయు యోసేపు చేతి కప్పగించి, తాను ఆహారము తినుట తప్ప తనకేమి ఉన్నదో ఏమి లేదో విచారించిన వాడు కాడు. యేసేపు రూపవంతుడును సుందరుడై యుండెను.
7. అటు తరువాత అతని యజమానుని భార్య యేసేపు మీద కన్ను వేసి - తనతో శయనించమని చెప్పెను.
8. అయితే అతడు ఒప్పక - నా యజమానుడు తనకు కలిగిన దంతయు నా చేతికప్పగించెను గదా, నా వశమున తన యింటిలో ఏమి ఉన్నదో అతడెరుగడు ఈ యింటిలో నాకంటె పై వాడు ఎవడును లేడు.
9. నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నాకప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందుననని తన యజమానుని భార్యతో అనెను.
10. దిన దినము ఆమె యోసేపుతో మాటలాడుచుండెను గాని అతడు ఆమెతో శయనించుటకైనను ఆమెతో నుండుటకైనను ఆమెమాట విన్నవాడు కాడు.
11. అట్లుండగా ఒకనాడు అతడు తన పనిమీద ఇంటిలోపలికి వెళ్లినప్పడు ఇంటి మనుష్యులలో ఎవరును అక్కడ లేరు.
12. అప్పడామె అతని వస్త్రము పట్టుకొని తనతో శయనింపుమని చెప్పగా అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెను.
13. అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచి తప్పించుకొనిపోవుట ఆమె చూచినప్పడు

14. తన యింటి మనుష్యులను పిలిచి చూడిడి - అతడు మనలను ఎగతాళి చేయుటకు ఒక హెబ్రీయుని మన యొద్దకు తెచ్చి యున్నాడు. నాతో శయనింపవలెనని వీడు నా యొద్దకు రాగా నేను పెద్ద కేక వేసితిని.

15. నేను బిగ్గరగా కేక వేయుట వాడు విని నా దగ్గర తన వస్త్రమును విడిచి పెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెనని వారితో చెప్పి

16. అతని యజమానుడు ఇంటికి వచ్చువరకు అతని వస్త్రము తన దగ్గర ఉంచుకొనెను.

17. అప్పడామె తన భర్తతో ఈ మాటల చోప్పన చెప్పెను - నీవు మన యొద్దకు తెచ్చిన ఆ హెబ్రీదాసుడు నన్ను ఎగతాళి చేయుటకు నా యొద్దకు వచ్చెను.

18. నేను బిగ్గరగా కేక వేసినప్పడు వాడు తన వస్త్రము నా దగ్గర విడిచి పెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెననెను.

19. కాబట్టి అతని యజమానుడు - ఇట్లు నీ దాసుడు నన్ను చేసెనని తన భార్య తనతో చెప్పిన మాటలు విన్నప్పడు కోపముతో మండిపడి

20. అతనిని పట్టుకొని రాజు ఖైదీలు బంధింపబడు చెరసాలలో వేయించెను. అక్కడతను చెరసాలలో ఉండెను.

21. అయితే యెహోవా యోసేపునకు తోడైయుండి, అతని యందు కనికరపడి అతని మీద ఆ చెరసాల యొక్క అధిపతికి కటాక్షము కలుగునట్లు చేసెను.

22. చెరసాల అధిపతి ఆ చెరసాలలోనున్న ఖైదీలనందరిని యోసేపు చేతికప్పగించెను. వారక్కడ ఏమి చేసిరో అదంతయు అతడే చేయించువాడు.

23. యెహోవా అతనికి తోడైయుండెను గనుక ఆ చెరసాల అధిపతి అతని చేతికి అప్పగింపబడిన దేని గూర్చియు విచారణ చేయకయుండెను. అతడు చేయనది యావత్తు యెహోవా సఫలమగునట్లు చేసెను.

## 67. ఆశా నిగ్రహము

## ఆదికాండము 39 : 1 - 23

**పరిచయం**: (INTRODUCTION) :- ఆశానిగ్రహము అనునది ఆత్మఫలములలో ఒకటైయున్నది. ఇది మన జీవితములలో కలిగియున్న స్వభావము ఇది దేవునికి మహిమ మరియు సాక్ష్యము ఇచ్చును. దీనిని మన జీవితములలో అభివృద్ధి చేయుటకు మన స్వంతముగా అభివృద్ధి చేయలేము గాని పరిశుద్ధాత్మ దేవుడు మన జీవితములలో అభివృద్ధిచేయును. మన స్వభావమునకు విరుద్ధమైన ఆశలను పరిశుద్ధాత్మడు తెలియజేయుటకు ఆశానిగ్రహమును స్వభావమును అనుగ్రహించెను. జీవితములలో తనలో తాను అణుచుకొనుట అనగా దేవుని ఆత్మను కలిగియుండుట. దేవుని ఆత్మ ద్వారా మనము గర్వమును, శరీరాశ మరియు లోభము యొక్క పాపములను మరణమునకు అప్పగించుచున్నాము.

మనము యోసేపు జీవితములలో గమనించినట్లయితే యోసేపు పోతిఫరను భార్య యొక్క గృహములో అధికారిగా ఉండెను, పోతిఫరు భార్య యోసేపుతో లైంగిక సంబంధము కలిగి యుండుటకు ప్రయత్నించెను గాని యోసేపు నిరాకరించెను. ఎందుకనగా పాపము దేవునికి విరుద్ధమైనది, అతడు అధికారిగా ఉండెను గనుక ఎవరికి తెలియకుండా పాపము చేయవచ్చును గాని అతని కోరికలను దేవునికి అప్పగించెను. యోసేపు అన్నలు అతనిని బానిసత్వమునకు అమ్మెను కావున వారి అన్నలతో ఇలా చెప్పెను. " మీరు నాకు కీడు చేయు ఉద్ధేశింతిరి గాని అది మేలుకీ దేవుడు ఉద్దేశించెను". (ఆది 50 : 20)

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

ప్రతి రోజు మరణించవలసినవి ఏమనగా గర్వము, శరీరాశ మరియు నేత్రాశ కలిగిన పాప స్వభావమును అర్థము చేసికొనుట.

దేవుని నామమునకు మహిమ కలుగుటకు మన ఆశలను పరిశుద్ధాత్మ దేవుని ద్వారా అణుచుట అవసరమని గ్రహించుట.

**క్రియలు:-**

పాపమును ద్వేషించుట

దేవుని విశ్వసించుట

**చర్యలు:-**

మనము నిరంతరము పాపములోనికి ఈడ్చుకొని పోవు సాతాను నుండి, శరీరాశ మరియు లోకమునకు వ్యతిరేకముగా ఉండి సురక్షితముగా జీవింపవలెను.

మనము పాపము నుండి పారిపోవలెను.

**కంఠత వాక్యములు:-**

**సామెతలు 2 : 28:-** "ప్రాకారము లేక పాడైన పురము ఎంతో, తన మనస్సును అణుచుకొనలేని వాడును అంతే".

**మరికొన్ని వాఖ్యభాగములు:-**

సామెతలు 7 : 2 - 7, 25 : 28, 1 కొరింథీ 9 :24 - 27, గలతీ 5 : 16 - 25 2 తిమోతి 1 : 7, 2 పేతురు 1 : 5 - 7,

**కథలోని ప్రశ్నలు :**

1. యోసేపు యొక్క స్థితి ఏమిటి ? ఎక్కడ నుండి వచ్చెను? ( ఆది 39 : 1. యోసేపు ఐగుప్తునకి తీసికొనివచ్చెను. ఫరో సేనాధిపతియునైన పోతీఫరు బానిసత్వముగా పని చేయుటకు యోసేపును కొనెను.)
2. దేవుడు యోసేపునకు తోడైయుండుట వలన ఫలితము ఏమిటి ? ( ఆది 39 : 2 - 6. దేవుడు యోసేపునకు తోడైయుండుట వలన అతడు అభివృద్ధి కలిగియుండెను. తను చేయు ప్రతిపనిలో విజయము కలిగెను. పోతీఫరు ఇల్లు, పొలము కూడ ఆశీర్వాదింపబడెను.)
3. పోతీఫరు యోసేపునకు సమస్తమును ఎందుకు అప్పగించెను, అతని గురించి ఏమి గ్రహించెను? ( ఆది 39 : 4 - 6. పోతీఫరు యోసేపు యొక్క సామర్థ్యమును, నిజాయితీని మరియు అతని ప్రవర్తనను గ్రహించెను. అతడు యోసేపును నమ్మెను మరియు అతని ద్వారా దేవుని రూపమును పొందెను.)
4. దేవుడు ఎందుకు యోసేపుతో తోడైయున్నాడు మరియు ఎందుకు పోతీఫరును ఆశీర్వాదించెను? ( ఆది 39 : 4 - 6. ఎందుకనగా ఇది ఆయన చిత్తమైయున్నది. యోసేపు ఐగుప్తునకు నాయకుడుగా ఉండుటకు దేవుడు మార్గమును సిద్ధపరచుచున్నాడు. దేవుడు యోసేపును సిద్ధపరుచుటకు పోతీఫరును ఉపయోగించుకొనెను, దేవుని మహిమ కొరకు అతనిని ఆశీర్వదించెను.
5. యోసేపు దేవుని ఆధీనములో ఉండుట గురించి ఈ పాఠము ద్వారా ఏమి గ్రహింపవచ్చును? ( ఆది39 : 1 - 6. అతడు తన అన్నల ద్వారా అమ్మబడెను. అతడు నూతనమైన భాష నేర్చుకొని, సేనాధిపతి ఇంటిలో హృదయ పూర్వకముగా పని చేయుచు తన పనిలో తప్ప లేకుండా కొనసాగెను. దీని ద్వారా అతని నిజాయితీని మరియు దేవుడు యోసేపునకు తోడైయున్నాడని గ్రహింపవచ్చును.)
6. యోసేపు యెడల పోతీఫరు భార్య యొక్క క్రియలు ఏమిటి? ( ఆది 39 : 7, 10. ప్రతి రోజు యోసేపును " నాతో శయనించుమని" అడుగుచుండెను, ఆమె ప్రతిరోజు యోసేపు యెడల శారీరాశ కలిగియుండెను గాని ఆశానిగ్రహమును కలిగి యుండలేదు.)
7. " ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని" యోసేపు చెప్పటలో అర్థము ఏమిటి? ( ఆది 39 : 8 - 10. దేవునికి ఏ పాపమైనను విరుద్ధమే, జారత్వము లేక వ్యభిచారము చేయుట పాపమే. కావున యోసేపు నేను పాపము చేయునని చెప్పెను. తన యజమానుడైన పోతీఫరుకి గౌరవమును చూపుచున్నాడు. అతడు కోరి వచ్చిన సుఖమును ద్వేషించి దేవుని విశ్వాసములో కొనసాగెను.)
8. యోసేపు దేవుని ఆధీనములో ఉన్నాడని ఎలా గ్రహింపవచ్చును? ( ఆది 39 : 7 - 10. యోసేపు తన అధికారియైన భార్య నాతో శయనించుమని అడిగినప్పటికి అతడు నిరాకరించెను. ఇది అధికారులకు అధిపతియైన దేవునిని అనుసరించుచున్నాడని తెలియజేయుచున్నది. తన కోరికలను అణుచుకొని పాపము నుండి పారిపోయెను.)

9. యోసేపు నిందారోపణ మరియు జైలు శిక్ష దృశ్యము ఏమిటి? ( ఆది 39 : 13 - 20. లోకము దృష్టిలో యోసేపునకు దేవుడు విరోధముగా ఉన్నట్లుగా, యోసేపు ఆ పరిస్థితులలో నిరీక్షణ లేని వానిగా అగుపడుచున్నది. గాని దేవుని దృష్టిలో ఐగుప్తునకు నాయకునిగా ఉండుటకు అన్ని పరీక్షలలో యోసేపు విజయమును పొందెను. తగిన సమయములో అధికారమును పొందుటకు చెరసాలలో ఉంచబడెను.)

10. యోసేపు ఐగుప్తును నడిపించుటకు ఎటువంటి స్థితులలో సిద్ధపడెను? ( యోసేపు ప్రతి స్థితులలో దేవునికి సంపూర్ణముగా సమర్పించెను. ద్రోహము చేత శత్రువులను అప్పగింపబడి బానిసత్వము, విజయములు, ఆశానిగ్రహము మరియు జైలుశిక్ష ఇవన్నియు యోసేపును దేవుని కుమారునిగా రూపుదిద్దుటకు ఉపయోగపడెను.)

11. యోసేపు చెరసాలలో ఉన్నప్పడు దేవుడు ఎలా తోడైయుండెను? ( ఆది 39 : 21 - 23. దేవుడు అతని యందు దయ కలిగి చెరసాల అధిపతి యొక్క దృష్టిలో దయను పొందునట్లుగా చేసెను. మరల యోసేపు అన్నింటిని వశము చేసికొనెను.

12. యోసేపు చేయు ప్రతి పనిలో దేవుడు విజయమును ఇచ్చుట, తోడైయుండుట చెరసాల అధికారి చూచిన తరువాత అతని ప్రత్యుత్తరము ఏమిటి? ( ఆది 39 : 23. చెరసాల అధికారి యోసేపు వలన ఆశీర్వాదములు పొందుట చూచినప్పడు, అతడు యోసేపును జాగ్రత్తగా చూచుకొనుటకు ఆసక్తి కలిగియుండెను.

**చర్చించు ప్రశ్నలు :**

1. నిరంతరము మనతో ఉండు వారు ఎవరు? ( నిత్యుడగు తండ్రి మనతో ఎల్లప్పడును ఉండును. సుఖములోను, దు:ఖములోను ధైర్యమును ఇచ్చుచు మనతో ఉండును.)
2. నీ జీవితములలో దేవుని గొప్ప కార్యములను చూచిన సందర్భములు ఏమైయున్నవి? మరియు ఎలా అనుభూతిని పొందితివి?
3. మన జీవితములలో దేవుని విశ్వసించుట వలన ప్రయోజనము ఏమిటి? ( ఆది 39 : 5 - 23. దేవుని యందు మనము విశ్వాసము కలిగి యున్నప్పడు, ఆయన మనలను ఆశీర్వదించును. ఈ ఆశీర్వాదము ఆర్థికమైన ఆశీర్వాదమని కాదు గాని సంతోషము, ప్రేమ, సమాధానము మరియు ఓర్పు ఇవన్నియు దేవుని ఆశీర్వాదములె.)
4. దేవుడు మనలను ఎందుకు ఆశీర్వాదించును? ( ఆది 39 : 4 - 6 ఎందుకనగా ఇతరులను ఆశీర్వాదించుటకు, దేవుని సువార్త తెలియజేయుటకు, ఆయన నామమునకు మహిమ కలుగుటకు మనలను ఆశీర్వదించును.)
5. దేవుడు మనలను ఏలుచున్నాడని ఎలా చూపగలము? (ఆది 39 : 1 - 10. మనము చెడు క్రియలకు పురికొల్పు వాటిని అణుచుకొనవలెను. మరియు ప్రతి పరిస్థితులలో నీతిక్రియలు, నిజాయితీ ద్వారా మనము చూపగలము.)
6. మనలను చెడుక్రియలకు పురికొల్పు వాటితో ఎలా జయించగలము?
7. మనము పాపము చేయుచున్నప్పడు ఎవరికి విరుద్ధముగా పాపము చేయుచున్నాము? (ఆది 39 : 9. దేవునికి విరోధముగా పాపము చేయుచున్నాము. ఇతరులకు మరియు మనకు విరోధముగా పాపము చేయుచున్నాము, దేవుని పరిశుద్ధతలో నుండి మనము దూరముగా జీవించెదము.
8. నీ జీవితములో నీకు నీవే ఆశలను అణుచుకొనిన సందర్భములు ఏమైయున్నవి? నీ లక్ష్యము ఏమిటి?
9. మనము పాప ఆశలను ఎలా నిరాకరింపగలము మరియు అణుచుకొనగలము? ( ఈ ఆశానిగ్రహము అనునది సాతానుతో లేక మన ప్రక్కన ఉన్నవారితో మనలోనే యుద్ధము చేయును. మన జ్ఞానేంద్రియములను మన స్వాధీనపరచుకొనవలెను.
10. ఆశానిగ్రహము నాయకులకు ఎందుకు ప్రాముఖ్యమైయున్నది? (క్రైస్తవ నాయకత్వములో పాపము చేయుట అనునది దేవుని నామమునకు అవమానము కలిగించును. సాతాను దృష్టి నాయకులనై యుండును, మన స్వంత ఆశలు, ఆలోచనలు దేవుని చిత్తమునకు విరుద్ధము.)
11. పాపము చేయుటకు ప్రేరేపించు సమయములు ఏమైయున్నవి? నీకు నీవే ఎలా రక్షించుకొందువు? (ఆది 39 : 11 - 12. మనము ఒంటరిగా ఉండు సమయములలో పాపము చేయుటకు ప్రేరణ ఎక్కువగా ఉండును. దేవుని ఆత్మ ద్వారా రక్షించుకొందుము.)
12. మనము పాపము చేయుచున్నప్పడు, ఏమి చేయవలెను? (ఆది 39 : 11 - 12, మనము పాప స్థితిలో నుండి శీఘ్రముగా పారిపోవలెను. మరియు శరీరేచ్ఛలను విడిచిపెట్టవలెను.)
13. మన జీవితములలో దేవుని ప్రసన్నతను లేక ఆశీర్వాదములను ఎలా చూడగలము?

## 68.వినయము.

## మిర్యాము, అహరోను మరియు మోషే

## సంఖ్యా కాండము 12 : 1 - 15

**సంఖ్యా కాండము 12:1 - 15.**

1. మోషే కూషుదేశపు స్త్రీని పెండ్లి చేసుకొని యుండెను గనుక అతడు పెండ్లి చేసికొనిన ఆ స్త్రీని బట్టి మిర్యాము అహరోనులు అతనికి విరోధముగా మాటలాడిరి.
2. వారు - మోషేచేత మాత్రమే యెహోవా పలికించెనా? ఆయన మా చేతను పలికింపలేదా? అని చెప్పకొనగా
3. యెహోవా ఆ మాటవినెను. మోషే భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు.
4. యెహోవా మీరు ముగ్గురు ప్రత్యక్షపు గుడారమునకు రండని హఠాత్తుగా మోషే అహరోను మిర్యాములకు ఆజ్ఞనిచ్చెను. ఆ ముగ్గురు రాగా
5. యెహోవా మేఘస్తంభములో దిగి ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము నొద్ద నిలిచి అహరోను మిర్యాములను పిలిచెను.
6. వారిద్దరు రాగా ఆయన నా మాటలు వినుడి! మీలో ప్రవక్త యుండిన యెడల యెహోవానగు నేను దర్శనమిచ్చి అతడు నన్ను తెలిసికొనునట్లు కలలో అతనితో మాటలాడుదును. నా సేవకుడైన మోషే అట్టి వాడుకాదు.
7. అతడు నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు.
8. నేను గూఢభావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును; అతడు యెహోవా స్వరూపమును నిదానించి చూచును కాబట్టి నా సేవకుడైన మోషేకు విరోధముగా మాటలాడుటకు మీరేల భయపడలేదనెను.
9. యెహోవా కోపము వారి మీద రగులుకొనగా ఆయన వెళ్లిపోయెను.
10. మేఘమును ఆ ప్రత్యక్షపు గుడారము మీద నుండి ఎత్తబడెను; అప్పుడు మిర్యాము హిమము వంటి తెల్లని కుష్ఠగలదాయెను; అహరోను మిర్యాము వైపు చూచినప్పుడు ఆమె కుష్ఠగలదిగా కనబడెను.
11. అహరోను - అయ్యో నా ప్రభువా, మేము అవివేకులము; పాపులమైన మేము చేసిన యీ పాపమును మా మీద మోపవద్దు.
12. తన తల్లి గర్భములో నుండి పుట్టినప్పటికే సగము మాంసము క్షీణించిన శిశు శవము వలె. ఆమెను ఉండనియ్యకుమని మోషేతో చెప్పగా
13. మోషే యెలుగెత్తి - దేవా, దయ చేసి యీమెను బాగుచేయమని యెహోవాకు మెర పెట్టెను.
14. అప్పుడు యెహోవా మోషేతో ఆమె తండ్రి ఆమె ముఖము మీద ఉమ్మి వేసిన యెడల ఆమె యేడు దినములు సిగ్గుపడును గదా; ఆమె పాళెము వెలుపల ఏడు దినములు ప్రత్యేకముగా ఉండవలెను. తరువాత ఆమెను చేర్చుకొనవలెను.
15. కాబట్టి మిర్యాము యేడు దినములు పాళెము వెలుపలనే గడిపెను. మిర్యాము మరల చేర్చబడువరకు జనులు ముందుకు సాగరైరి.

## 68. వినయము

## సంఖ్యాకాండము 12 : 1 - 15

**పరిచయం**: (INTRODUCTION) :- మన స్వభావము ఏమనగా ఘనతలు, ప్రశంశలను ఆశపడెదము మరియు నేను సమస్తమును ఎరిగియున్నాను అని చెప్పకొనెదము. కావున మనకు మనము హెచ్చించుకొనుటకు ఇతరులను క్రమములో నిరాకరించెదము. ఈ గర్వము భయంకరమైనది ఎందుకనగా మనకు ఇతరులతో అవసరములేదని తెలియజేయుచు మనలను దేవుని నుండి వేరుపరచును. యేసు క్రీస్తు పరిచర్య స్వభావమును గమనించినట్లయితే, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను మరియు సిలువ మరణము పొందుటకు విధేయత చూపెను. కావున మనక్రియలు యేసుక్రీస్తు క్రియలు వలె ఉండవలెను.

అహరోను, మిర్యాము మోషేకు అన్న, చెల్లెలు వీరు ఐగుప్తు నుండి ప్రజలను విడిపించుటకు మోషే పిలిచినప్పటి నుండి మోషేకు ఇరుప్రక్కల నాయకులుగా ఉన్నారు. మిర్యాము, అహరోనులు మోషే భార్య గురించి సణుగుకొనిరి. వారు గర్వము నుండి వచ్చు ఫిర్యాదు ఆత్మను కలిగియున్నారు. దేవుడు గర్వహృదయమును ద్వేషించునని పరిశుద్ధగ్రంథము ద్వారా చెప్పచున్నాడు.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

ఆయన లేకుండా మనము లేము మరియు దేవుడు మాత్రమే సర్వాధికారము గలవాడని ఒప్పకొనుట.

మన జీవితములలో దేవుని నుండి వేరు చేయు భయంకరమైన గర్వమును గ్రహించుట.

**క్రియలు:-**

మన జీవితములలో దేవుని నామమును హెచ్చింపవలెను మరియు మనము తగ్గించుకొనవలెనని హృదయ పూర్వకముగా నమ్ముట.

మనకు మనమే తక్కువగా లేక ఎక్కువగా ఆలోచింపకుండ ఉండుటయే విధేయత కలిగి యుండుట.

**చర్యలు:-**

మన ద్వారా దేవుని నామమునకు మహిమ కలుగవలెను మరియు జీవితాంతము దేవుని యందు వినయముతో నడువవలెను.

**కంఠత వాక్యములు:-**

**మీకా 6 : 8:-** " మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది, న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సుకలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతే గదా యెహోవా నిన్ను అడుగుచున్నాడు".

యాకోబు 4 : 6 బి " దీనులకు కృప అనుగ్రహించుట"

**మరికొన్ని వాఖ్యభాగములు:-**

మీకా 6 : 8, మత్తయి 18 : 1 - 4, 15 - 17, 23 : 11 - 12, లూకా 22 : 26, ఎఫెసీ 4 : 2, ఫిలిప్పీ 2 : 3 - 11, కొలొస్స 3 : 23 - 24, యాకోబు 4 : 6 - 7, 1 పేతురు 5 : 5.

**కథలోని ప్రశ్నలు :**

1. మిర్యాము మరియు అహరోనుల ప్రశ్నల ద్వారా తెలియజేయుచున్నది ఏమిటి? ( సంఖ్యా 12 : 2 - 3. వారు వారి గురించే ఆలోచించుచున్నారు. కావున వారి గర్వము, అసూయ బయలు పడెను. ఇది మోషేకును మిర్యాము, అహరోనుల మధ్య వినయము కలిగియున్న వ్యత్యాసమును తెలియజేయుచున్నది.)
2. ఈ పాఠములో మోషే ఏ విధముగా వినయమును కలిగియుండెను? ( సంఖ్యా 12 : 3, 13. మోషే భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు అని పేరుపొందెను. మిర్యాము తన గురించి ఎక్కువగా ఆలోచన కలిగియున్నదని ఆమె గురించి ప్రార్థించెను.)
3. వారు సణుగుకొనిన తరువాత దేవుని ప్రత్యుత్తరము ఏమిటి? ( సంఖ్యా 12 : 2 - 5. దేవుడు వారి సణుగుడును విని, దేవుడు మేఘస్తంభములో దిగి వారితో మాటలాడెను.)
4. దేవుడు కోరినది మిర్యాము, అహరోనులు గ్రహింపవలసినది ఏమిటి? ( సంఖ్యా 12 : 6 - 8. దేవుడు ఎవరిని ఎన్నుకొనునో ఆయనే తెలియజేయును. ఆయన వర్తమానము ఎప్పుడు లేక ఎవరు మాటలాడునో మనము నిర్ణయించకూడదు. దేవుని వర్తమానము అందించు వానితో వ్యతిరేకముగా మాటలాడిన యెడల దేవునికి విరోధముగా మాటలాడిన వారమైయున్నాము. కావున దేవుని యందు భయము భక్తితో జీవింపవలెను.
5. మిర్యాములు, అహరోనులు వారి గర్వమునకు దేవుని యెదట నిలువబడినప్పడు ఏమి జరిగెను? ( సంఖ్యా 12 : 8 - 12. వారు అవివేకమైన పాపమును అప్పగించుట తప్ప ఎటువంటి ప్రత్యుత్తరము ఇవ్వలేకపోయిరి. మరియు వారి మీద కరుణ కలిగియుండుటకు మోషేను బ్రతిమిలాడిరి.)
6. దేవుని యెదుట నిలుచుటకు ఎందుకు గర్వము అడ్డుగా ఉండును? ( సంఖ్యా 12 : 6 - 8, గర్వము దేవుని నుండి మనలను దూరపరచును.)
7. మిర్యాము, అహరోనుల యెడల దేవుడు ఎందుకు కోపము గలవాడై యున్నాడు?(సంఖ్యా 12 : 9. దేవుడు ఎన్నుకొనిన మోషేను వారు అలక్ష్యము చేసిరి. కావున దేవుడు కోపము గలవాడై యున్నాడు. ఒక వేళ వారి ఆలోచనలు కొనసాగితే ప్రజలందరి యెదుట మోషేను నాశనము చేయును, దేవుడు కూడ మధ్యవర్తి లేక నాయకుడు లేని ప్రజలను విడిచిపెట్టవలసివచ్చెను.)
8. ఎందుకు దేవుడు మిర్యాముకు కుష్టిరోగము కలుగునట్లు చేసెను? ( సంఖ్యా 12 : 10. ఇది దేవుడు ఆమె యెడల చూపిన క్రమశిక్షణయైయున్నది. దేవుడు వినయము కలిగిన వారిని ఉపయోగించుకొనును అని తెలిసికొనుటకు మంచి గుణపాఠమైయున్నది.)
9. మిర్యాము కుష్టు రోగమునకు అహరోను ప్రత్యుత్తరము ఏమిటి? ( సంఖ్యా 12 : 11. అహరోను తన అవివేకమైన పాపమును గ్రహించి పశ్చాత్తాపమునొందను, కరుణకొరకు మొఱ్ఱపెట్టెను.)
10. ఈ పాఠములో యేసుక్రీస్తునకు మోషేకు మధ్య దగ్గర సంబంధము ఏమిటి? ( సంఖ్యా 12 : 3, 8, 13. యేసు దేవుడు అయినప్పటికి మరణమును పొందుటకు విధేయత చూపెను. మన గురించి తండ్రికి ప్రార్థించెను మరియు దేవునితో సంబంధము కలిగియుండుటకు సాధ్యపరచెను.)

**చర్చించు ప్రశ్నలు:**

1. నాయకులకు / పరిచర్య చేయువారికి ఎందుకు గర్వము భయంకరమైనది? ( సంఖ్యా 12 : 2. నాయకులైన వారిని ప్రజలు గౌరవమును చూపుదురు, వారు చేయుచున్న పనిని చూచి ధన్యవాదములు తెలుపుదురు. కావున నాయకులు లేక పరిచర్య చేయువారు ఇవన్నియు మన అందరి కొరకు అని ఆలోచింపవలెను. గర్వము ఐక్యతను కూడా నాశనము చేయును.)
2. నీవు ఎరిగియున్న విధేయత కలిగిన వ్యక్తి ఎవరు? ఎందుకు అతని గురించి తెలిసికొనియున్నావు? ( సంఖ్యా12 : 3)
3. మనము నిజమైన ప్రశంసలు ఎలా పొందెదము? (మనము చేయుచున్న పరిచర్య దేవుని కొరకు అని ప్రజలు గుర్తించినప్పడు ప్రశంసలు పొందుదుము. నీవు పొందిన ప్రశంసలు, ఘనతలు దేవునివని గుర్తింపవలెను.)
4. మన పాపములను ఎవరి యెదుట దాయలేము? ( సంఖ్య 12 : 2. మన జీవితములలో ప్రతి సమయములోను దేవుడు మనతోనే ఉండును. మనము ఆలోచింపక మునుపే మనఆలోచనలు, మాటలు, క్రియలు ఎరిగియున్నాడు.)
5. ప్రజలు నీ జీవితమును చూచినప్పడు ఎలా చెప్పదురు? (సంఖ్యా 12 : 3)
6. ఆయన సేవకుల యెడల దేవుని క్రియలు ఏమైయున్నవి? ( సంఖ్యా 12 : 2 - 8. ఆయన పరిచర్య చేయువారిని చూచుచున్నాడు మరియు కాపాడుచున్నాడు. వారు ఆయన వాక్యమునకు నమ్మకముగా ఉండిన రీతిగానే దేవుడు వారికి నమ్మకస్థుడైయున్నాడు.)
7. దేవుని పరిచర్య చేయు వారి యెడల మనము ఎటువంటి గౌరవమును కలిగియుండెదము? ( సంఖ్యా 12 : 8, వారిని అగౌరవము చేయరాదు మరియు అపనిందలు మోపరాదు. వారు దేవుని ప్రతినిధులు మరియు రాయబారులై యన్నారు.)
8. నీవు దేవుని యెదుట నిలబడినట్లయితే నీ క్రియలు దేవునికి ప్రీతికరముగా ఉండునా? (సంఖ్యా 12 : 10).
9. ఒకని జీవితములలో కలిగియున్న పాపమును దేవుడు ఎలా సంభాషించును?(సంఖ్యా 12 : 10. నిశ్చయముగా పాపమునకు శిక్ష పొందవలెను. ఎందుకనగా దేవుడు పరిశుద్ధుడు మరియు తీర్పుతీర్చువాడై యున్నాడు. గాని దేవునితో సంబంధము కలిగియుండుటకు మారుమనస్సు పొందవలెనని ఆయన ఆశయైయున్నది.)
10. దేవుడు మనలను శిక్షించినప్పడు మనము ఏమి చేయవలెను? ( సంఖ్యా 12 : 11 - 12. మనము నిశ్చయముగా దేవుని కరుణ కొరకు ప్రార్థింపవలెను మరియు పశ్చాత్తాపమునొందవలెను.)
11. మన జీవితములలో దేవుడు ఎందుకు శిక్షను అనుమతించును? ( సంఖ్యా 12 : 14, ఆయన మీద ఆధారపడుటకు మరియు విధేయత కలిగియుండుటకు శ్రమలను అనుమతించును.)
12. మోషే వలె, యేసుక్రీస్తు నీ కొరకు ఏమి చేయుచున్నాడు? (సంఖ్యా 12 : 3, 8, 13. నీవు తండ్రి గురించి తెలిసికొనుటకు మార్గములను తెరుచును, నీకు బదులుగా తండ్రి యొద్ద ఏడ్చుచున్నాడు. నీకొరకు రక్తము చిందించి, మరణమును జయించెను.)

## 69. పట్టుదల

## పౌలు మీద రాళ్ళు

## అపొస్తలుల కార్యములు 14: 8 - 22.

**అపొస్తలుల కార్యములు 14: 8 - 22.**

7. లుస్త్రలో బలహీన పాదములు గల యొకడుండెను. అతడు పుట్టినది మొదలుకొని కుంటివాడై యెన్నడును నడువలేక కూర్చుండియుండువాడు.

8. అతడు పౌలు మాటలాడుట వినెను. పౌలు అతనివైపు తేరి చూచి, స్వస్థత పొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి

10. నీ పాదములు మోపి సరిగా నిలువుమని బిగ్గరగా చెప్పినప్పడు అతడు గంతులు వేసి నడువసాగెను.

11. జనసమూహములు పౌలు చేసినదాని చూచి, లుకయొనియ భాషలో

12. దేవతలు మనుష్యరూపము దాల్చి మన యొద్దకు దిగి వచ్చి యున్నారని కేకలు వేసి, బర్నబాకద్యుపతి అనియు, పౌలు ముఖ్య ప్రసంగి యైనందున అతనికి హెర్మే అనియు పేరు పెట్టిరి.

13. పట్టణమునకు ఎదురుగా ఉన్న ద్యుపతి యొక్క పూజారి యెడ్లను పూల దండలను ద్వారముల యొద్దకు తీసికొని వచ్చి సమూహముతో కలిసి, బలి అర్పింపవలెనని యుండెను.

14. అపొస్తలులైన బర్నబాయు పౌలును ఈ సంగతి విని తమ వస్త్రములుచించుకొని సమూహములోనికి చొరబడి.

15. అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేము కూడ మీ స్వభావము వంటి స్వభావము గల నరులమే. మీరు ఈ వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి, ఆకాశమును , భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవుని వైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము.

16. ఆయన గత కాలంలో సమస్త జనులను తమ మార్గముల యందు నడువనిచ్చెను.

17. అయినను ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన రుతువులను దయచేయుచు, ఆహారము ననుగ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలు చేయుట చేత తన్ను గూర్చి సాక్ష్యము లేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి.

18. వారీలాగు చెప్పి తమకు బలి అర్పింపకుండ సమూహములను ఆపుట బహుప్రయాసమాయెను.

19. అంతియొకయనుండియు ఈ కొనియనుండియు యూదులు వచ్చి, జన సమూహములను తమ పక్షముగా చేసికొని, పౌలు మీద రాళ్లు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టణము వెలుపలికి అతనిని ఈడ్చిరి.

20. అయితే శిష్యులు అతని చుట్టు నిలిచియుండగా అతడు లేచి పట్టణములో ప్రవేశించి, మరునాడు బర్నబాతో కూడ దెర్బేకు బయలు దేరిపోయెను.

21. వారు ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తరువాత లుస్త్రకును ఈకొనియకును అంతియొకయకును తిరిగి వచ్చి

22. శిష్యుల మనస్సులను ధృడపరచి - విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి.

## 69.పట్టుదల

## అపొస్తలుల 14 : 8 - 22

**పరిచయం**: (INTRODUCTION) :- కష్టసమయములలో మనము చనిపోవలెనని ఆశకలిగియుందుము. ప్రత్యేకముగా దేవుని సువార్తను అడ్డగించు సమయములలో ప్రకటించినట్లయితే మనకు విరోధముగా లోకము ఉన్నట్లుగా అనిపించును. ఏదిఏమైనప్పటికి“ మన కొరకు ఉంచబడిన పరుగు పందెములో పట్టుదలతో పరిగెత్తుటకు దేవుడు మనలను పిలుచుచున్నాడు. మన దృష్టి యేసుని వైపు ఉంచి మన కొరకు ముందు ఉంచబడిన ఆనందము కొరకు సిలువ శ్రమను భరింపవలెను”. హింసను, అపహాస్యమును, నిరుత్సాహమును సహించుచు ఆయన పిలిచిన పిలుపునకు లోబడి విశ్వాసముతో యేసునిలో స్థిరముగా ఉండవలెను.

పౌలు, బర్నబా పరిచర్యలో గొప్పశ్రమలు మరియు గొప్ప విజయమును చూచియున్నారు. లుస్త్రలో కొంత సమయములోనే గొప్ప కార్యము మరియు గొప్ప శ్రమ సంభవించెను. దేవుని పిలుపులో పౌలు మరణమైనను భయపడక పరిచర్య చేసెను. ఎందుకనగా తన సిలువను ఎత్తుకొని దేవునిని వెంబడించుచున్నాడు.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

యేసుక్రీస్తు సిలువ శ్రమను భరించెను, సాతానుని ఓడించి విజయమును పొందెను. మన జీవితములలో శ్రమను ఆహ్వానించుట.

ఆయన శక్తి బలహీనతలో సంపూర్ణమైయున్నది. క్రీస్తు కృప మనకు సమృద్ధియైయున్నదని జ్ఞాపకము చేసికొనుట.

పట్టుదల యేసుని పై ఆధాదపడి యున్నదని తెలిసికొనుట.

**క్రియలు:-**

నిన్ను పిలిచిన వాడు నమ్మకమైన వాడని ఆయనే నడిపించునని నమ్ముట.

నన్ను బలపరచు వానియందే నేను సమస్తము చేయగలనని విశ్వసించుట.

**చర్యలు:-**

మనము నిత్యము పరిచర్య చేయవలెను.

ఈ లోకములో ఉన్న వారి కంటె నీలో ఉన్నవాడు గొప్పవాడైయున్నాడు కావున నమ్మకముతో సాగిపోవలెను.

**కంఠత వాక్యములు:-**

**హెబ్రీ 12 : 1:-** “ ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కుల చెట్టు పాపమును విడిచి పెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచు, మనయెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము”.

**మరికొన్ని వాక్యభాగములు:-**

లూకా 9 : 62, రోమా 5 : 3 - 5 , 2 కొరింథీ 11 : 22 - 33, గలతీ 2 : 20, 2 తిమోతి 2 : 3, 4 : 3,7, హెబ్రీ 12 : 1 - 3, యోకోబు 1 : 2 - 4.

**కథలోని ప్రశ్నలు :**

1. పట్టుదల అను అంశమును కుంటి వాడికి ఎలా సంబంధము? ( అపో 14 : 8 అనారోగ్యముగా జీవించుట చాలా కష్టమైనది. అతడు పుట్టిన మొదలుకొని ఎన్నడను నడువలేక కూర్చుండియుండువాడు కావున అతడు స్వస్థత పొందవలెనని ఆసక్తి మరియు పట్టుదల కలిగియున్నాడు.)
2. అతడు తక్షణమే స్వస్థత ఎలా పొందెను( అపో 14 : 9 - 10. అతడు విశ్వాసము కలిగియుండెనని పౌలు గ్రహించి, అతని వైపు తేరిచూచి నీవు లేచి నిలువుమని బిగ్గరగా ప్రజలలో చెప్పినప్పడు, అతడు గంతులువేసి నడువసాగెను.)
3. ఎందుకు పౌలు, బర్నాబాలను ద్యుపతి మరియు హెర్మేలతో సమానముగా చేసితిరి? ( అపో 14 : 11. ద్యుపతి మరియు హెర్మేలు వారికి దేవతలు అయ్యియున్నారు. దేవుడు మాత్రమే స్వస్థపరచునని వారు ఎరిగియున్నారు కావున వారితో సమానముగా చూచితిరి.
4. సమూహము యొక్క ప్రత్యుత్తరము ఏమిటి? ( అపో 14 : 11 - 13. దేవతలు మన యొద్దకు దిగి వచ్చియున్నారని, వారిని ఆరాధించి, బలులతో దేవతలను ఆనందింపచేయాలని తలంచియున్నారు.)
5. జీవముగల దేవునికిని లోక దేవుళ్లకను మధ్య భేదమును ప్రజలు ఎలా గ్రహించుదురు? ( అపో 14 : 13 - 17. ద్యుపతి మరియు హెర్మేలు బలులు కోరును. పౌలు జీవముగల దేవునిని గురించి "యోగ్యమైన విషయములు" చెప్పెను. యేసు క్రీస్తు బలులు కోరలేదు గాని బలియగుటకు ఈ లోకమునకు వచ్చెను.
6. పౌలు, బర్నబాలు వస్త్రములు చింపుకొని ప్రజలలోనికి ఎందుకు వెళ్లెను? ( అపో 14 : 14 - 15. కుంటివాడి స్వస్థతను ప్రజలు తప్పగా అర్ధముచేసికొనెను అని పౌలు, బర్నబా గ్రహించి వస్త్రములు చింపుకొని ప్రజలలోనికి వెళ్లెను.)
7. పౌలు, బర్నబాలు ప్రజలకు ఏ విధముగా వివరించెను? ( అపో 14 : 15 మేము దేవుని సువార్తను ప్రకటించువారము గాని స్వస్థతలు చేయువారముకాము. ఎందువకనగా మారుమనస్సు వర్తమానము, స్వస్థతలు మరియు గొప్ప క్రియలు జీవముగల దేవుని వశములో ఉన్నవి, అని స్పష్టముగా వివరించెను.)
8. పౌలును ఆరాధించాలి అని కోరినవారే ఎందుకు రాళ్లతో కొట్టిరి? ( అపో 14 : 19, ప్రజలు పౌలు ఆరాధించుటకు వారి స్వస్థత ఆలోచనలు కలిగియున్నారు. యూదులు జనసమూహములను తమ పక్షముగా మలచుకొని రాళ్లతో కొట్టించిరి. కావున పౌలు, బర్నబా మాటలు ప్రజలు వినలేదు.)
9. ఈ పాఠములో పౌలు, బర్నబాలు పట్టుదలను ఎలా చూపిరి? ( అపో 14 : 20. ఆరాధించాలని కోరిన వారే రాళ్లతో కొట్టిరి, అనేకమైన భాషలు కలిగిన ప్రజలలో తప్పగా అర్ధము చేసికొనువారు ఉన్నారు. అయినప్పటికిని దేవుని సువార్తను ప్రకటించెను.)
10. పౌలు, బర్నబాలు శ్రమలు పొందుచున్నప్పడు పరిచర్యను విడిచినట్లయితే ఏమి సంభవించును? ( అపో 14 : 21 - 22. దెర్బెలో అనేకమైన శిష్యులు ఉండేవారు కారు. లుస్త్ర, ఈకొనియా, అంతియొకయ సంఘములలో ప్రోత్సాహము ఉండేదికాదు.)
11. పౌలు, బర్నబాలు దేవుని రాజ్యము గురించి ఏమి చెప్పచున్నారు? ( అపో 14 : 22 దేవుని రాజ్యమును పొందువారికి, ప్రకటించువారికి అనేకమైన ఆటంకము లేక శ్రమలు వచ్చును.)

**చర్చించు ప్రశ్నలు:**

1. జీవితము ఏవిధముగా కష్టమైనది మరియు మనము పట్టుదలను ఎలా పొందుదుము? ( అపొ 14 : 8 - 9. ప్రతి ఒక్కరూ సమస్యలు కలిగి యున్నారు. ఎట్లనగా భౌతికముగాను, మానసికముగాను, ఉద్రేకముగాను మరియు అత్మీయముగాను పోరాడుచున్నారు. ఈ సమస్యలతో పోరాడుటకు దేవుడు పట్టుదలను మరియు విజయమును ఇచ్చును.)
2. ఎందుకు దేవునిని నమ్మవలెను? (అపొ 14 : 9 -10. మన జీవితములో సమస్యలలో పట్టుదల మరియు కృపకొరకు దేవునిని నమ్మవలెను.)
3. నీవు దేవునిని ఎలా విశ్వసింతివి?
4. పౌలు, కుంటివాడు చూపిన విశ్వాసము వలె, మనము విశ్వాసము కలిగియున్నామని ఎట్లు తెలియును? ( అపొ 14 : 9. ఎవరైతే విశ్వాసము కలిగియుందురో వారి విశ్వాసము ప్రక్కన ఉన్న వారికి ప్రకాశించును.( అపొ 14 : 9 ) దేవుడు చేయగలడని విశ్వాసము కలిగియున్న వారు దేవుని క్రియలు కొరకు పిలువబడుదురు వారు ఎటువంటి సందేహము లేకుండా నమ్ముచు సవాలు చేయుదురు.)
5. ఎవరైతే దేవునిలో నడుచు వారి యెడల లోకము కలిగియున్న ప్రత్యుత్తరము ఏమిటి? (అపొ 14 : 11. వారు తప్పగా అర్ధము చేసికొందురు. ఒక వర్తమానము తెలియజేయుటకు ప్రయత్నించుచున్నప్పటికి ఇది వేరొక త్రోవలో సంపూర్ణముగా అర్ధమగును.)
6. లుస్త్ర ప్రజలు దేవుని కంటె ప్రజలను ఆరాధించుదురు, వారి వలె మనము కూడా ఉండుదుమా? (అపొ 14 : 13, 18. మనము కూడా క్రీడాకారులను, నటులను, రాజకీయవ్యక్తులను మరియు బోధకులను గొప్పగా గౌరవించుదుము.)
7. ప్రజలు మన యెడల గౌరవమును లేక గొప్పగా చూచినప్పడు మనము ఎలా ఉండెదము? (అపొ 14 : 14 - 15 వస్త్రములు చింపుకొనుట మరియు ఏడ్చుట బదులు గర్వపడుచు ఆనందపడెదము.)
8. మన ప్రక్కన ఉన్నవారితో శ్రమలు కలిగియున్నప్పడు మనము ఎలా ఉండెదము? మనము కలిగియున్న పిలుపులో పట్టుదల కలిగియుందుమా లేక సులభముగా లోకమువైపునకు ఆకర్షించెదమా?
9. ప్రజలు మన మీద తిరుగబడినప్పడు వారు ఎలా ఉందురు? ఏమి చేయుదురు? ( అపొ 14 : 19. ప్రజలు వారి స్వంత చర్చలు జరిపి బెదిరించుదురు. ప్రజలు రాళ్ళకు బదులుగా కఠినమైన మాటలతో హృదయమును గాయపరచుదురు.(2 తిమోతి 2 : 3)
10. నిశ్శబ్దముగా ఉండిన యెడల ఏమి సంభవించును మరియు పట్టుదల ఎలా కలిగి యుందుము? (అపొ 14 : 20 - 21. మనము నిస్సహాయముగా ఉండినప్పడు. నోటిమాటలతో పైబడుదురు. ఉద్రేకముతో కొట్టుదురు, దీని ద్వారా ఆత్మీయకముగా మరణము కొరకు ఉన్నామని తెలుపును. పట్టుదల దేవుడు అనుగ్రహించెను)

11. మన జీవితములలో ఎందుకు దేవుడు శ్రమలను అనుమతించును? ( అపొ 14 : 22, శ్రమల ద్వారా మనము సువర్ణముగా మారుదుము, మన విశ్వాసము పరీక్షింపబడును. మనము శరీరముగా మాత్రమే చనిపోదుము. 2 కొరింథీ 11 : 22 - 23 లో పౌలు చెప్పెను. " నీ బలహీనత విషయమైన సంగతులను గూర్చియే అతిశయపడుదును, దేవుని శక్తి అతని మీద ఉండును. యాకోబు 1 : 2 - 3 లో నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైనా శోధనలలో పడునప్పడు, అది మహానందమని యెంచుకొనుడి.)

12. శ్రమలు ఎలా దేవుని రాజ్యములోనికి ప్రవేశింపజేయును?(అపొ 14 : 22 పరలోకరాజ్యముకొరకు శ్రమలు సంభవించుచున్నప్పడు, స్థిరముగా నిలచి ప్రార్థన జీవితమును కలిగియుందుము. దీని ద్వారా సువర్ణముగా మారి ఆయనకు ప్రీతికరమైన పాత్రగా ఉండెదము.

## 70.విశ్వాసము
## దావీదు మరియు గోల్యాతు
## 1 సమూయేలు 17 : 4 - 9, 32 - 51.

**1 సమూయేలు 17 : 4 - 9, 32 - 51.**

4. గాతువాడైన గొల్యాతు అను శూరుడొకడు ఫిలిష్తీయుల దండులో నుండి బయలుదేరుచుండెను. అతడు ఆరుమూళ్లజేనెడు ఎత్తు మనిషి.

5. అతని తల మీద రాగి శిరస్త్రాణముండెను, అతడు యుద్ధకవచము ధరించియుండెను, ఆకవచము అయిదు వేల తులముల రాగి యెత్తుగలది.

6. మరియు అతిని కాళ్లకు రాగి కవచమును అతని భుజముల మధ్యను రాగి భల్లెమొకటి యుండెను.

7. అతని యీటె కఱ్ఱ నేతగాని దోనె అంత పెద్దది; మరియు అతని యీటె కొన ఆరువందల తులముల యినుము ఎత్తుగలది. ఒకడు డాలును మోయుచు అతని ముందర పోవుచుండెను.

8. అతడు నిలిచి ఇశ్రాయేలీయుల దండు వారిని పిలిచి - యుద్ధపంక్తులు తీర్చుటకై మీరెందుకు బయలుదేరి వచ్చితిరి? నేను ఫిలిష్తీయుడను కానా? మీరు సౌలు దాసులుకారా? మీ పక్షముగా ఒకనిని ఏర్పరచుకొని అతని నా యొద్దకు పంపుడి;

9. అతడు నాతో పోట్లాడి నన్ను చంపగలిగిన యెడల మేము మీకు దాసుల మగుదుము; నేనతని జయించి చంపిన యెడల మీరు మాకు దాసులై మాకు దాస్యము చేయుదురు.

32. ఈ ఫిలిష్తీయుని బట్టి యెవరిమనస్సును క్రుంగ నిమిత్తములేదు. మీదాసుడనైన నేను వానితో పోట్లాడుదునని దావీదు సౌలుతో అనగా

33. సౌలు - ఈ ఫిలిష్తీయుని ఎదుర్కొని వానితో పోట్లాడుటకు నీకు బలము చాలదు; నీవు బాలుడవు, వాడు బాల్యమునుండి యుద్ధాభ్యాసము చేసినవాడని దావీదుతో అనెను.

34. అందుకు దావీదు సౌలుతో ఇట్లనెను - మీదాసుడనైన నేను నా తండ్రి యొక్క గొఱ్ఱెలను కాయుచుండ సింహమును ఎలుగుబంటియును వచ్చి మందలో నుండి ఒక గొఱ్ఱను విడిపించితిని; అది నీ మీదకి రాగా దాని గడ్డము పట్టుకొని దానిని కొట్టి చంపితిని.

36. మీ దాసుడనైన నేను ఆసింహమును ఎలుగు బంటిని చంపితినే, జీవము గల దేవుని సైన్యములను తిరస్కరించిన యీ సున్నతి లేని ఫిలిష్తీయుడు వాటిలో ఒక దాని వలె అగుననియు.

37. సింహము యొక్క బలమునుండియు, ఎలుగుబంటి యొక్క బలము నుండియు నన్ను రక్షించిన యెహోవా ఈ ఫిలిష్తీయుని చేతిలోనుండి కూడను నన్ను విడిపించుననియు చెప్పెను. అందుకు సౌలు - పొమ్ము; యెహోవా నీకు తోడుగా నుండును గాక అని దావీదుతో అనెను.

38. పిమ్మట సౌలు తన యుద్ధవస్త్రములను దావీదునకు ధరింపజేసి, రాగి శిరస్త్రాణ మొకటి అతనికి కట్టి, యుద్ధకవచము తొడిగించెను.

39. ఈ సామాగ్రి దావీదునకు వాడుకలేదు కనుక తాను తొడిగిన వాటిపైన కత్తి కట్టుకొని వెళ్లకలిగినది లేనిది చూచుకొనిన తరువాత దావీదు ఇవి నాకు వాడుక లేదు, వాటితో నేను వెళ్లలేనని సౌలుతో చెప్పి వాటిని తీసివేసి

40. తన కర్ర చేత పట్టుకొని యేటిలోయలో నుండి అయిదు నున్నని రాళ్లను ఏరుకొని తన యొద్దనున్న చిక్కములో నుంచుకొని వడిసెల చేత పట్టుకొని ఆ ఫిలిష్తీయుని చేరువకు పోయెను.

41. డాలు మోయువాడు తనకు ముందుగా నడువగా ఆ ఫిలిష్తీయుడు బయలు దేరి దావీదు దగ్గరకు వచ్చి

42. చుట్టు పారచూచి దావీదును కనుగొని, అతడు బాలుడై యెఱ్ఱనివాడును రూపసియునై యుండుట చూచి అతని తృణీకరించెను.

43. ఫిలిష్తీయుడు కఱ్ఱ తీసికొని నీవు నా మీదకి వచ్చుచున్నావే, నేను కుక్కనా? అని దావీదుతో చెప్పి తన దేవతల పేరట దావీదును శపించెను.

44. నా దగ్గరకు రమ్ము, నీ మాంసమును ఆకాశ పక్షులకును భూమృగములకును ఇచ్చి వేతునని ఆ ఫిలిష్తీయుడు దావీదుతో అనగా

45. దావీదు - నీవు కత్తియు ఈటెయు, బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీ మీదకి వచ్చుచున్నాను.

46. ఈ దినమున యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును; నేను నిన్ను చంపి నీతల తెగవేతును; ఇశ్రాయేలీయులలో దేవుడున్నాడని లోక నివాసులందరును తెలిసికొనినట్లు ఈ దినమున పిలిష్తీయుల యొక్క కళేబరములను ఆకాశపక్షులకును భూమృగములకును ఇత్తును.

47. అప్పడు యెహోవా కత్తి చేతను ఈటె చేతను రక్షించువాడు కాడని యీ దండువారందరు తెలిసికొందురు; యుద్ధము యెహోవాదే; ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునని చెప్పెను.

48. ఆ ఫిలిష్తీయుడు లేచి దావీదును కలియుటకై అతనికి ఎదురుపోగా దావీదు వానిని ఎదుర్కొనుటకు సైన్యము తట్టు త్వరగా పరుగెత్తి పోయి

49. తన సంచిలో చెయ్యివేసి అందులో నుండి రాయి యొకటి తీసి వడిసెలతో విసరి ఆ ఫిలిష్తీయుని నుదుట కొట్టెను. ఆ రాయి వాని నుదురు చొచ్చినందున వాడు నేలను బోర్లపడెను.

50. దావీదు ఫిలిష్తీయుని కంటె బలాఢ్యుడై ఖడ్గము లేకయే వడిసెలతోను రాతితోను ఆ ఫిలిష్తీయుని కొట్టిచంపెను.

51. వాడు బోర్లపడగా దావీదు పరుగెత్తిపోయి ఫిలిష్తీయుని మీద నిలుచుండి వాని కత్తి వర దూసి దానితో వాని చంపి వాని తలను తెగవేసెను. ఫిలిష్తీయులు తమ శూరుడు చచ్చుట చూచి పారిపోయిరి.

**70.విశ్వాసము**

**1 సమూయేలు 17 : 4 - 9, 32 - 51**

**పరిచయం**: (INTRODUCTION) :- గొఱ్ఱెల కాపరియైన దావీదు గొల్యాతుతో యుద్ధము చేయుటకు ఎందుకు వెళ్ళెను? అతనికి ఎవరు శిక్షణ ఇచ్చియున్నారు? అతడు దేవుని యందు విశ్వాసము కలిగియుండేను ధృడ విశ్వాసము దేవుని నుండి అతని స్వంత అనుభవము వలన కలుగును, విశ్వాసము దేవుని ద్వారా సాధ్యము. హృదయపూర్వకముగా దేవునిని అనుసరించిన వారు కలరు. ఎవరనగా నోవాహును అతని కుటుంబమును జలప్రళయము నుండి రక్షించెను, అబ్రహామును తెలియని దేశమునకు పిలిచిన దేవుడు గొప్ప జనముగా చేసెను, దేవుడు ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తునుండి విడిపించుటకు మోషేను వాడుకొనెను. విశ్వాసముతో పరిచారికుడుగా పరిచర్య చేయుటకు దేవుడు పిలుచుచున్నాడు. దావీదు గొల్యాతుతో యుద్ధము చేయుటకు "యుద్ధము యెహోవాదె"అని చెప్పి విశ్వాసముతో ముందడుగు వేసెను. మనము కూడా సాతాను మరియు పాపముతో యుద్ధము చేయుచున్నాము గాని ఆ యుద్ధము యెహోవాదే. గొల్యాతు ఒక్క రాయకు ఎలా పడిపోయెనో అదేవిధముగా సాతాను కూడా యేసు సిలువ మరణము ద్వారా ఓడిపోయెను.

**మనలక్ష్యములు తెలిసికొనుట:-**

సర్వశక్తుడైన దేవుని నిత్యము నమ్మవలెను. ఆయనే విశ్వాసమునకు కర్తయైయున్నాడని అర్ధము చేసికొనుట.

మనము ఎవరిపైనను విశ్వాసము కలిగి యున్నయెడల, నశించుదుము అని గ్రహించుట.

**క్రియలు:-**

మనము ఎదుర్కొను ప్రతీయుద్ధములో దేవునిని నమ్ముట.

నీ ద్వారా పని ప్రారంభించిన దేవుడు పూర్తిచేయుటకు నమ్మకమనవాడని విశ్వసించుట.

**చర్యలు:-**

దేవుడు మనకు ఇచ్చుచున్న పనులతో సాగిపోవలెను ఎందుకనగా ఆయన పూర్తిచేయుటకు నమ్మకస్థుడైయున్నాడు.

**కంఠత వాక్యములు:-**

**హెబ్రీ 11 : 1:-** " విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక& నిజస్వరూపమును, అదృశ్యమైనది యున్నవనుటకు రుజువునైయున్నది".

**హెబ్రీ 11 : 6:-** " విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదుకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెనుగదా".

**మరికొన్ని వాక్యభాగములు:-**

యెహోషువ 1 : 9, కీర్తన 18, హబక్కూకు 2 : 4, లూకా 7 : 1 - 10, 17 : 6, రోమీయందు 4 : 1 - 9, 10, 1 కొరింథీ 16 : 13, 1 తిమోతి 4 : 12, హెబ్రీ 11.

**కథలోని ప్రశ్నలు:**

1. శత్రువులను భయపెట్టుటకు గొల్యాతు ఏమి కలిగియుండెను? (1సమూయేలు 17 : 4 - 7, అతడు శూరుడు, ఆరుమూళ్ల జేనడు గల ఎత్తు మనిషి తన తల మీద రాగి శిరస్త్రాణమును, యుద్దకవచమును, అతని కాళ్లకు రాగి కవచమును, అతని భుజముల మధ్య రాగిబల్లెమొకటి ధరించెను. ఒకడు డాలును మోయుచు అతని ముందర పోవుచుండెను.)
2. గొల్యాతు సవాలు వెనుక ఉన్న రహస్యము ఏమిటి?(1 సమూయేలు 17 : 8 - 9. గొల్యాతు సవాలు వెనుక ఇశ్రాయేలీయుల ప్రజలు భయమును, ప్రశ్నలను మరియు అనుమానమును కలుగుటకు సవాలు చేయుచున్నాడు. ఇశ్రాయేలీయుల విశ్వాసమును కృంగదీయుటకు ఉద్దేశించి సవాలు చేయుచున్నాడు. మానసిక యుద్దము అనునది అర్ధవిజయము.)
3. గొల్యాత సవాలునకు దావీదు ప్రత్యుత్తరము ఏమైయున్నది? ( 1 సమూయేలు 17 : 32. దేవునిలో దావీదు కలిగియున్న విశ్వాసమును చూపెను. దేవుని ప్రజలను హేళన చేయుచున్న "ఫిలిష్తీయుని" హతమార్చెను.)
4. సౌలు ఎటువంటి స్థితిని ఆశించుచున్నాడు? ( 1 సమూయేలు 17 : 33. సౌలు మానవుని యొక్క గౌరవమును, గొప్ప స్థితిని ఆశించుచున్నాడు. గాని ఇది అతని అవివేకము మరియు అసాధ్యమైయున్నదని అతను గ్రహించలేదు.)
5. దావీదు ఎలా విశ్వాసము కలిగియుండెను?( 1 సమూయేలు 17 : 34 - 37. తన గొర్రెల మందలలో సింహము పైబడినప్పుడు దేవుడు రక్షించెను. అదేవిధముగా దేవుడు రక్షించునని దావీదు విశ్వాసము కలిగియుండెను.)
6. సింహమును మరియు ఎలుగుబంటిని చంపిన విధమును దావీదు ఫిలిష్తీయులకు ఎందుకు చెప్పెను? ( 1 సమూయేలు 17 : 36 గొల్యాతు కూడా జీవముగల దేవుని సైన్యము చేత ఓడిపోవునని చెప్పెను.)
7. "యెహోవా నీకు తోడుగానుండును గాక " అని చెప్పిన సౌలు వర్తమానము మరియు దావీదు ఆయుధములను ఎందుకు నిరాకరించెను? ( 1 సమూయేలు 17 : 37 - 39. ఒక వైపు మానవుని రక్షణ మరొకవైపు దేవుని రక్షణ ఉన్నది.)
8. యుద్ధములో దావీదు మరియు గొల్యాతు మధ్య వ్యత్యాసము ఏమిటి? ( 1 సమూయేలు 17 : 39 - 47. దావీదు ఆయుధములు కలిగియుండలేదు, గొల్యాతు ఆయుధములు కలిగియుండెను. దావీదు రాళ్ళు, కర్ర కలిగియుండెను, గొల్యాతు కత్తి, డాలు, బల్లెము కలిగియుండెను. గొల్యాతు తన దేవతల పేరులతో శపించెను, దావీదు దేవుని నామములో యుద్ధమును జయించెను.)
9. యుద్ధము యెక్క ఉద్దేశ్యము ఏమైయున్నది? ( 1 సమూయేలు 17 : 46 - 47. దేవుడు కత్తులతో లేక డాలుతో రక్షించడని, ఇశ్రాయేలీయుల యెడల దేవుడు ఉన్నాడని ప్రపంచమంతయు తెలసికొనవలెనని యుద్ధము యొక్క ముఖ్య ఉద్దేశము.)
10. దావీదు ఏమి చేయునో ఎందుకు గొల్యాతుకు చెప్పెను? ( 1 సమూయేలు 17 : 45 - 47. గొల్యాతు సర్వశక్తుడైన దేవునితో యుద్ధము చేయుచున్నాడని, ఇశ్రాయేలీయులలో దేవుడు ఉన్నాడని లోకనివాసులందరును తెలిసికొందురని, ఈ యుద్ధము రక్షకుడైన దేవుని ద్వార విజయము కలుగునని ఉద్దేశించి చెప్పెను.)

11. దావీదు ఎట్లు విశ్వాసము కలిగియుండెను? ( 1 సమూయేలు 17 : 39 - 40, 46 - 47, దావీదు తమ చుట్టూ ఉన్నవాటిపై ఆధారము కలిగి యుండలేదు గాని దేవుడు ఉపయోగించుకొనుటకు విశ్వాసము కలిగియుండెను, ఫలితము కొరకు నమ్మకముతో ఉండెను.)
12. దావీదు దేవుని నామము మహిమార్థమై ఎట్లు యుద్ధము చేసెను? ఎలా జీవించెను? (1 సమూయేలు 17 : 46 - 47, " యుద్ధము యెహోవాదే" అని దావీదు చెప్పెను. గొల్యాతుని చంపించుట ద్వారా కలిగిన ఘనత, ప్రశంశలు దేవుని నామమునకు చెల్లించెను మరియు దేవునిని విశ్వసించెను.)
13. ఫిలిష్తీయుల విశ్వాసము ఎవరి మీదనున్నది? (1 సమూయేలు 17 : 51, వారి విశ్వాసము మరణించిన గొల్యాతు పై యున్నది.)

**చర్చించు ప్రశ్నలు:**

1. మనము ఎదుర్కొను సమస్యలను జయించెదము? ( 1 సమూయేలు 17 : 4 - 7. గొల్యాతువలె, సమస్యలను పొందుదుము గాని మన స్వంత బలముతో ఎదురించుట అసాధ్యము.)
2. మనలను రక్షించు దేవుని సామర్థ్యము గురించి మనలో ప్రశ్నలు, భయము, అనుమానము కలుగుటకు కారణము ఏమిటి? ( 1 సమూయేలు 17 : 8 - 9, ఇశ్రాయేలీయులు వలె, మన మనస్సులో స్థిరహృదయమును కోల్పోదుము. ఎట్లనగా మన వైపు చూచినప్పుడు పడిపోదుము గాని దేవుని వైపు చూచినప్పుడు మనము సంపూర్ణముగా విశ్వాసము కలిగియుందుము.)
3. మనము సమస్యలు కలిగియున్నప్పుడు ఎలా విశ్వాసము కలిగియుందుము? ( 1 సమూయేలు 17 : 32. మనము దేవుని యందు విశ్వాసము కలిగియుండవలెను గాని మనపై కాదు.)
4. మనము విశ్వాసములో నుండి తొలగినప్పుడు మన ప్రక్కన ఉన్నవారు ఎట్లు చూచెదరు? (1 సమూయేలు 17 : 33, వారు మన యెడల సందేహము మరియు అనిశ్చయముతో హేళన చేయుదురు. దీని వలన నామమునకు అవమానమును, నీకు నిరుత్సాహము కలుగకూడదు. మనము నిశ్చయముగా మానవుని మాటలు కంటె దేవుని మాటలు వినవలెను.)
5. దేవునిలో ధృడమైన విశ్వాసము ఎట్లు కలిగియుందుము? ( 1 సమూయేలు 17 : 34 - 37, మనము దేవునిలో విశ్వాసము కలిగియున్న సందర్భములను తలంచుకొనుచు యేసుని వైపు చూడవలెను.)
6. మన యెడల దేవుడు ఎప్పుడు విశ్వాసము కలిగిచయుండును?
7. మన విశ్వాసము ఎవరిపై యుండును? ( 1 సమూయేలు 17 : 38 - 39. మన సహాయము చేయు వారియందు, మన సామర్థ్యము యందు, ధనము లేక జ్ఞానము యందు విశ్వాసము కలిగియుందుము.)
8. విశ్వాసులకు అవిశ్వాసులకు మధ్య బేధము ఏమిటి? ( 1 సమూయేలు 17 : 39 - 47 విశ్వాసులు దేవుని వాక్యము చదువుదురు, వినుదురు, ప్రార్థన చేయుదురు మరియు దేవునికి విధేయత కలిగియుందురు. విశ్వాసముతో ఆత్మఫలములు కలిగిన జీవితమైయున్నది. అవిశ్వాసులు కృంగిపోదురు ఎట్లనగా భవిష్యత్తులో నిశ్చయములేని ప్రశ్నలు మరియు అనుమానము కలిగిన జీవితమైయున్నది.)
9. ఏ రకమైన విశ్వాసము మనము కలిగియున్నాము? ( మనము దేవుని యందు స్థిరమైన విశ్వాసము కలిగియుండవలెను. దేవుని కంటె తెలిసికొనుటకు మన శక్తిని సామర్థ్యమును నమ్ముచున్నాము.)
10. దేవుడు సర్వశక్తుడు అని మన జీవితములలో ఎలా రుజువుచేయగలము? ( 1 సమూయేలు 17 : 45 - 47. మనము విశ్వాసముతో జీవించుచున్నప్పుడు దేవుడు మనతో ఉండును, దీనిని ప్రజలు గ్రహించుదురు. దేవుని వాక్యమును అధికారముతో మాటలాడినప్పుడు ప్రజలు సత్య సువార్తను వినుదురు.)
11. ఆయన నామమును ప్రకటించుటకు ఒక పనిముట్టుగా దేవుడు ఎవరిని వాడుకొనును? (1 సమూయేలు 17 : 42, దేవుడు సర్వమును వాడుకొనుటకు శక్తిమంతుడు. దేవుని యందు మన విశ్వాసము ధృడపడినప్పుడు గొప్ప క్రియలు చేయుటకు ఆయన దృష్టిలో శారీరకమైన శక్తి లేక వయస్సుతో సంబంధములేదు.)
12. నీవు ఎవరి నామము మహిమ కొరకు జీవించుచున్నావు?
13. దేవుడు మన ముందు ఉంచిన దానియొద్దకు సమీపించుటకు ఎట్లు వెళ్ళవలెను? ( 1 సమూయేలు 17 : 48. మనము సిద్ధముగా ఉండి శీఘ్రముగా పరుగెత్తవలెను.)

# రాయబారి విద్యశాస్త్రము

# గుణాభివృద్ధి